# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

## OFFICIAL REPORT

*Nineteenth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly.*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Monday, the 8th March, 1969.*

The House met at Half-Past Eight of the Clock.

( Mr. Speaker in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS.

### CULTURAL MISSION TO MALAYSIA

837—

* 1020 (6533-Z) Q.—Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli) :—Will the hon. Minister for Education be pleased to state :

Whether the Report of Sri Yerruju Madhavachari, M. A., Principal, Dharma Apparao College, Nuzvid, Krishna District who was deputed by our State Government to tour Malaysia on Andhra Cultural Mission in the year, 1967-68 was received and if so whether a copy of it will be placed on the table of the House ?

The Minister for Education (Sri P.V. Narasimha Rao):—A copy of the report is placed on the table of the House.

PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

(Vide Answer to L. A. Q. No. 337 (Starred * 1020)

Copy of report dated 25-3-68 Sri Y. Madhavacharyulu, Principal, Dharma Appa Rao College, Nuzvid submitted to Govt.

*Sub* :—CULTURAL TOUR in Malaysia on deputation by the Govt. of Andhra Pradesh - Memorandum of the Andhra Association of Malayasia — Submission - Regarding.

I have gone to Malaysia on 1st October, 1967 on deputation by the Govt. of India and the Govt. of Andhra Pradesh and returned to our country on 1st November, 1967.

I toured the entire country for 31 days by car and addressed more than forty well attended gatherings and conferences. Hundreds and thousands of Andhras, Non-Andhra Indians, Malayasians, Chinese and others assembled in these meetings to see and hear this Indian Andhra brother.

The tour has been a successful one in every respect. The Andhras in Malaysia who are scattered throughout the peninsula had a great opportunity of coming to the places where the meetings were arranged, hearing to the message of Andhra History & Culture and feeling the oneness of Andhra fraternity, wherever they are. They were much attracted by the sweetness and softness of their mother tongue, Telugu, which they heard long ago.

The Andhra brothers in Malaysia accorded me a great and country-wide reception, arranged parties with overwhelming joy and ovation. I cannot forget the affectionate love which they showered on me during my stay in that country. The farewell given to me with mixed feelings, at the time of my departure from the Subhang Air Port of Kaulalempur, stands always in my memory as a distinct mark o their offection and sweet heart.

Hon'ble V. T. Sambanthan, an Indian who is now Minister for Information and Co-operation, Govt. of Malaysia and Sri Shukla, Indian High Commissioner in Malaysia gave me parties and expressed their regard, respect and love for our Mother-land Bharat and Andhras.

The Andhras in Malaysia are, no doubt, living in plenty and prosperity. But they are gradually loosing touch of Telugu language and literature, Andhra History and Culture. They are much worried about this and are trying their best to maintain closer relations with their Mother Tongue and culture. They asked me to present the following requests on their behalf to the Govt. of Andhra Pradesh so that some thing needful be done as soon as possible.

*Report of the Andhra Association of Malaysia.*

I. To reserve ten seats every year for Telugu students from Malaysia, in Veterinary and Medical Courses.

II. To arrange for more number of Telugu Broadcast programmes from All India Radio, Delhi, Hyderabad, Vijayawada and Madras.

III. To organise an "Andhra International".

IV. To arrange for sending Telugu books to the Library of Andhra Association of Malaysia.

V. To arrange for sending Telugu Films to Malaysia.

All these five requests of the Andhra brothers in Malaysia indicate their thirst for the development of Telugu language and culture there and our Govt. will be doing a great deal if they attend to these items and arrange for their fulfilment.

I am herewith enclosing the Memorandum of the Andhra Association of Malaysia which has been sent to me for presenting to the Govt.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా. వారు పంపించిన రిపోర్టు అంతా ఇదేనా? లేక, మీరు సమ్మరైజ్ చేసి మాకు ఇస్తున్నారా? వారు కొన్ని కోర్కెలు కోరినట్లు చెబుతున్నారు. ఆ కోర్కెలలో వేటిని ప్రభుత్వం అమలుజరపడానికి అంగీకరించింది?

శ్రీ పి. వి. నరసింహారావు :— నాకు తెలిసినంతవరకు—ఇది ఫుల్ రిపోర్టు అందులో ఆంధ్రసంఘంవారు ఐదు కోర్కెలు కోరినారు. ఈ 5 కోర్కెలు

గురించి దానికి సంబంధించిన వారితో సంప్రతింపులు జరుపుతున్నాము. దీనిలో మేము–విద్యాశాఖవారు చేయగలిగింది–నాలుగవ కోరిక–ఇది తొందరగానే చేస్తున్నాము. చేయాలని నిర్ణయం తీసుకోవటం జరిగింది. తక్కినవన్నీ ఆయా డిపార్టుమెంట్స్ వారికి, ఆయా ప్రభుత్వాలవారికి వ్రాయడం జరిగింది. వారు ఫిలిమ్స్ గురించి, ఆల్ ఇండియా రేడియోగురించి, సీట్స్ రిజర్వేషన్‌గురించి వ్రాశారు. సీట్స రిజర్వేషనుచేయాలన్నది—హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు వ్రాసి సంప్రతించటం జరుగుతున్నది. ఇవన్నీ తొందరగా పరిష్కారం అవుతాయని అనుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇవన్నీ చూస్తే చాలా ఆశాభంగంగా ఉన్నది. అంత దూరంవెళ్లి—చిన్న కాగితం-రిపోర్టు ఇవ్వటం జరిగింది. అక్కడి సాంస్కృతిక జీవనంగురించి ఏమీ ఇవ్వకపోవటంవల్ల మాయొక్క అసంతృప్తిని వెలిబుచ్చకతప్పదు. ఆర్గనైజింగ్ ఆంధ్ర ఇంటర్ నేషనల్‌గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఏమీ ఫరమ్ డెసిషన్ తీసుకోలేదు. జనరల్‌గా పత్రికలలో చాలమంది కోరుతున్నారు. మద్రాసువారు తమిళంగురించి చేసినట్లు మనం తెలుగు గురించి తెలుగు ఇంటర్నేషనల్ ఫంక్షన్ చేయాలని అంటున్నారు.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేర్) :— మలేషియాలోనేకాకుండా, మారిషస్‌లో కూడా ఆంధ్రులు చాలామంది ఉన్నారు. వారికి మన భాష నేర్చుకోటానికి—అక్కడ తగినంత మంది ఉపాధ్యాయులు లేరని వారిక్కడకు వచ్చినపుడు చెప్పినారు. మారిషస్, మలేషియా, తదితర ప్రాంతాలలోని ఆంధ్రులయొక్క కష్టసుఖాలు తెలుసుకొనటానికి ప్రభుత్వం తరపున రాయబారవర్గాన్ని పంపే ఆలోచన ఉన్నదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— మారిషస్ నుండి ఆంధ్రసోదరులు 3,4 గురు వచ్చారు. వారికి మనం సన్మానం చేయటం జరిగింది. వారితో నేను వ్యక్తిగతంగా చాలసేపు మాట్లాడాను. వారు తెలుగు నేర్చుకొనుటకు తెలుగుబోధన కొరకు ఏమి కోరినప్పటికి మేము శాయశక్తులా ప్రయత్నం చేసి, వారికోర్కెలు పూర్తిచేస్తామని నేను వారికి చెప్పాను. వారు అక్కడకు వెళ్లినతర్వాత తమ స్కీముగురించి–వారికి ఏమి కావాలన్నది నాకు వ్రాస్తామన్నారు. అదిజరుగుతుంది.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— మలేషియాలో ఆంధ్రులు ఎంత మంది ఉన్నారు. ప్రప్రథమంగా ఎప్పుడు వారు వలసపోయారో చెప్పగలరా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇది చాలా కాలం క్రితం కొన్ని శతాబ్దాల తరబడి వలసపోవటం జరిగింది. వారి సంఖ్య ఖచ్చితంగా చెప్పలేను. చాలా పెద్ద సంఖ్యలోనే తెలుగు మాట్లాడేవారు ఉన్నారని మాధవాచారిగారి రిపోర్టులో చెప్పటం జరిగింది.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :— మన ఆంధ్ర దేశ సంస్కృతి గ్రామ లెవెల్‌లో ప్రాథమిక విద్య అభ్యసించినవారికి తెలియటం కష్టంగా ఉన్నది. మన సంస్కృతికి సంబంధించి, వీధినాటకాలు, తోలుబొమ్మలాటలు పూర్వం ఉండేవి. అవి గ్రామలెవెల్‌లో అందరికి తెలిసిన భాషతో ఉండేవి. ఇపుడు వాటిని

మన సాంస్కృతిక రంగంలో తీసుకువచ్చి మన దేశంయొక్క పూర్వ ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేయటానికి ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— వారు ఏమి కోరుతున్నారో నాకు సరిగా బోధపడలేదు. మలేషియాలో, ఇతర దేశాలలో తెలుగు మాట్లాడే జనాభా ఉన్నప్పుడు—వారు తెలుగు మర్చిపోకుండా ఉండేందుకు, తెలుగు సంస్కృతి, తెలుగు భాష సంపర్కం వారికి ఉండేందుకు ఏమిచేయాలన్నది ఇపుడు ప్రశ్న.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్లు) :— ఒక్క మలేషియాలోనే కాకుండా బర్మా, సౌత్ ఆఫ్రికా, మారిషస్ దేశాలలో తెలుగువారు ఉన్నారు. ఇంతవరకు ఆల్ ఇండియా రేడియోలో విదేశాలకొరకు తెలుగులో బ్రాడ్‌కాస్టింగ్ చేసే పద్ధతి లేదు. దానిని గూడా ఇంట్రడ్యూస్ చేయటానికి గవర్నమెంట్ ప్రయత్నం చేస్తున్నారా ?

P. V. Narasimha Rao :— That matter has already been taken up with the Director-Gentral of All India Radio.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :— ఐదు అంశాలుగల మెమోరాండం మంత్రిగారికి అందజేశారు. మొదటి అంశంతప్ప తక్కిన నాలుగు అంశాలు సులభంగా చేయతగినవే. తెలుగుబుక్స్ అక్కడి లైబ్రరీకి పంపాలి. ఫిలిమ్స్ పంపాలి. తెలుగు ఇంటర్ నేషనల్ జరపాలి. ఈ సంవత్సరంన్నర కాలంలో —వీటిలో ఏమి చేశారు ?

శ్రీ పి. వి. నరసింహారావు :— పుస్తకాలు పంపటానికి ఏర్పాట్లు చేస్తున్నాము. ఫిలిమ్స్ మనం పంపటానికి వీలులేదు. ఫిలిమ్స్ ఓవర్ సీస్ డిస్ట్రిబ్యూషన్‌కు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు—దానికి కావలసిన మెషినరీ వేరే ఉంది. మనం వారికి వ్రాశాము. తెలుగు ఇంటర్ నేషనల్ గురించి ఖచ్చితమైన నిర్ణయం ఇంతవరకు తీసుకోలేదు. అది చేయాలని పత్రికలలో పలువురు అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. అది ఆలోచనలో ఉన్నది. దానికి ఇంకా నిర్ణయం జరగలేదు. బ్రాడ్‌కాస్టింగ్ గురించి కేంద్రప్రభుత్వంవారికి వ్రాయటం జరిగింది. That is a decision taken straight away Sir, So action has been taken as far as possible on all the points.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—ప్రపంచవ్యాపితంగా తెలుగు భాష ఏ పద్ధతులలో, ఏ స్థాయిలో నడుస్తున్నదో తెలుసుకోటానికి తెలుగుభాషకు సంబంధించినంతవరకు ప్రపంచమహాసభ అని పెట్టి అక్కడి తెలుగు ప్రజల ప్రతినిధులను పిలిచే ఆలోచన ప్రభుత్వదృష్టిలో ఉన్నదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఈ ప్రపంచమహాసభగురించి ఆలోచన జరుగుతున్నది. అది చేయాలనుకొన్నప్పుడు ఏ ఏ దేశాలలో తెలుగు మాట్లాడే వారున్నారో, ఆ తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రాతినిధ్యం ఇవ్వటం జరుగుతుంది. ఆ దేశాలనుండి వారి ప్రతినిధులను పిలిపించటం జరుగుతుంది.

శ్రీ మునుస్వామి (సత్యవేడు) :—ఆంధ్రులు ఎక్కడకుపోయినా త్వరలో రాణిస్తారు. ఈ నాడు భారతదేశంలో ఆంధ్రులు కొంత స్థితికి వచ్చిన తర్వాత —గో బేక్—అన్నారు. తెలంగాణాకు వచ్చినతర్వాత—ఇపుడు—గో బేక్—అంటున్నారు. మలేషియాలో కూడ ఆంధ్రులకు మనం అనేక సౌకర్యాలు కల్పుగజేసిన

తర్వాత వారికి స్టేటస్ వచ్చినతర్వాత వారికి కూడ ఆ గతి కల్పించేదానికంటే— వాళ్లలో వాళ్లు కలిసిపోయే పరిస్థితికి—ఎటువంటి వరుసలు లేకుండా—వారికి రక్షణ కల్పించటానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :— అరవదేశంనుండి గోబేక్ అనటానికి, మలేసియానుండి గోబేక్ అనటానికి, తెలంగాణానుండి గోబేక్ అనటానికి తేడా ఉంది. ఇది ఇంటర్నల్. అంతా తెలుగు వారమే. గోబేక్, గోఫార్వర్డ్– ఇవన్నీ జరుగుతూనే ఉంటాయి. దీనినిగురించి అంత సీరియస్‌గా తీసుకోవద్దని– తమిళనాడునుండి. ఇతర దేశాలనుండి గోబేక్ అనే పరిస్థితి వస్తే–దానికి తెలుగు మాట్లాడేవారికి ఏదైనా బాధ్యత ఉంటుంది. దానిని మనం చూసుకో వలసివస్తుంది. ఇప్పుడు అటువంటిదేమీ ఉండదని అనుకొంటాను.

శ్రీ వీరరాఘవరావు (పత్తిపాడు) :—మలేసియాలో ఉన్న ఆంధ్రులకు ప్రత్యేక రక్షణలు, ప్రత్యేక హక్కులు, ప్రత్యేక హామీలు మలేసియా గవర్నమెంటు ఇచ్చిందా? లేకపోయినట్లయితే మన ప్రభుత్వం నెగోషియేషన్స్ జరిపి ఆంధ్రులకు ఎపుడో అపుడు— ఈనాడు తెలంగాణాలో జరుగుతున్న అన్యాయాల దృష్ట్యా. అక్కడ కూడా జరిగేటటువంటి అవకాశాలు లేకుండా చేయటానికి మన ఆంధ్ర ప్రభుత్వం పూనుకొంటుందా?

శ్రీ పి. వి. నరసింహారావు : —వాళ్లయితే ఇప్పటికి రక్షణలు ఏమీ అడగ లేదు. వారు ఐదు పాయింట్స్ అడిగారు. వాటిమీద యాక్షన్ తీసుకొంటు న్నాము. వారు అడగనటువంటి రక్షణలు మనం ఊహించి ఇంకెక్కడో, ఏదో జరుగుతున్నది కాబట్టి మలేసియాలో జరుగుతుందేమోనని భయపడి దానిని గురించి ఆలోచించడం అన్నది అప్రస్తుతము.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :—అధ్యక్షా. ప్రపంచంలో చాలా దేశా లలో ఆంధ్రులు ఉన్నారని ప్రతీతి. ఏ దేశంలో ఎంతమంది ఉన్నది, వారి యొక్క స్థితిగతులు ఎట్లా ఉన్నవి అన్నది తెలుసుకొనటానికి సర్వే చేయించ టానికి ప్రభుత్వం పరిశీలిస్తుందా?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఈ తెలుగు ఇంటర్‌నేషనల్ – అన్నది మెటీరియలైజ్ అయినట్లయితే మనకు ఖచ్చితమైన సంఖ్యలు సేకరించటానికి అవకాశం ఏర్పడుతుంది అనుకొంటున్నాను. ప్రస్తుతం మాత్రం ఇదమిద్ధంగా ప్రతిదేశంలో ఎంతమంది ఉన్నదీ విడమర్చి చెప్పలేము.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి) :—రేడియో బ్రాడ్‌కాస్టింగ్ విషయం లో మనకు దగ్గరగా ఉన్న సిలోన్‌లో కూడ తెలుగు ప్రోగ్రామ్స్ అందటంలేదు అంటున్నారు. కాబట్టి విదేశాలలలో ఉన్న తెలుగు వారికొరకు తెలుగులో బ్రాడ్‌కాస్టింగ్ కొరకు మన ప్రభుత్వం గట్టిగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు రావటానికి ప్రయత్నం చేస్తారా? ఆంధ్ర ఇంటర్‌నేషనల్ – ఆర్గనైజ్ చేయటా నికి ఇతరులతో కమ్యూనికేషన్స్ మొదలుపెట్టారా? అది ఏర్పాటు చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :— రేడియో బ్రాడ్‌కాస్టింగ్ గురించి ఇది వరకే కేంద్ర ప్రభుత్వానికి వ్రాయటం జరిగింది. దానినిగురించి ఫాలోఅప్

చేస్తాము. అది తప్పకుండా జరగవలసిందే. ఇంటర్ నేషనల్ గురించి ప్రభుత్వం ఇంతవరకు ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవటం జరగలేదు. ఆలోచనలో ఉన్నది.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :—ప్రపంచంలో చాలా దేశాలలో చాలామంది ఆంధ్రులు ఉన్నారని అనుకొంటున్నాము. ఇటీవల మద్రాసులో అఖిల ప్రపంచ తమిళ సదస్సు జరిపినట్లు, మన ప్రభుత్వంకూడ ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజల ప్రతినిధులను పిలిపించి అఖిల ప్రపంచ తెలుగు సదస్సు జరపటానికి ఆలోచన చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఆలోచనలో ఉన్నది.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—మంత్రిగారు- ఆంధ్ర ఇంటర్ నేషనల్— ఆలోచనలో ఉంది అన్నారు. మద్రాసులో డి. ఎం. కె. 67 లో ప్రభుత్వం స్థాపించినపుడు 68 వ సం. లోనే తమిళ ఇంటర్ నేషనల్ జరిపారు. కాని మన ప్రభుత్వం ఇంకా ఆలోచనలో ఉంది అంటున్నారు. కనీసం ఎన్ని సంవత్సరాలు పడుతుంది? ఈ సంవత్సరమైనా, లేక వచ్చే సంవత్సరమైనా, యీ తెలుగు ఇంటర్ నేషనల్ జరిపి, ప్రపంచంలోని ఇతర దేశాలలో ఉన్న తెలుగు జనాభాకు కావలసిన పరిస్థితులు తెలుసుకొనడానికి ప్రభుత్వం ఏదైనా యోచన చేసే అభిప్రాయం ఉన్నదా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఆలోచనలో ఉన్నది. ప్రస్తుతం ఇంత కన్నా చెప్పగలిగిందిలేదు, వారెవరో చేశారు గనుక, మనం వెంటనే చేస్తే, వారిని చూసి మనం కాపీ చేసినట్లు అవుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తెలుగు ఇంటర్ నేషనల్ జరపటానికి అసలు ఇతర దేశాలలో ఆంధ్రులు ఎక్కడెక్కడ ఉన్నారో తెలుసుకొంటారా? ఇతర దేశాలలోగాని, ఇతర రాష్ట్రాలలోగాని ఆంధ్ర అసోసియేషన్స్ ఉంటే— వాటికి కొంత టోకెన్ గ్రాంట్సు ఇచ్చే ఆసక్తిని చూపిస్తామని ప్రభుత్వం ఇది వరకు ప్రకటించింది. ఇంతవరకు ఆ విధంగా ఏదైనా ఇచ్చారా? ఇస్తే ఏ దేశాలకు, ఏ రాష్ట్రాలకు ఇచ్చారు?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇతర రాష్ట్రాలకు సంబంధించింది- కొంత చూస్తున్నాము. భారతదేశంలో ఉన్న ఆంధ్రేతర రాష్ట్రాలలో ఉన్న ఆంధ్రులకు వారి సంస్కృతి విద్యా విషయికంగా కావలసిన అవసరాలు వారు అడిగినప్పుడు వీలైనంతవరకు తీర్చటానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. ఇతర దేశాలగురించి ఇపుడిపుడే ఆ ప్రోసెస్ ప్రారంభమయింది. వారు గుడ్ విల్ మిషన్‌గా ఇక్కడకు రావటం, మనవాళ్ళు వెళ్లటం జరుగుతున్నది. కొంతకాలానికి ఇది రెగ్యులరైజ్ అవుతుంది.

ఒక గౌరవ సభ్యుడు :—అధ్యక్షా, మలేషియాలో మన ఆంధ్రులు చాలా మంది ఉన్నారన్న సంగతి అందరికి తెలుసు. అక్కడ ఉన్న తెలుగు పిల్లలు తెలుగు చదువుకోటానికి అవకాశం లేకుండా ఉన్నది. అక్కడ ఉన్న తమిళ పిల్లలకు, ఇక్కడ మనదేశంలో ఉన్న తమిళనాడు ప్రభుత్వం వారి విద్యాభి వృద్ధికి తీవ్రమైన కృషిచేస్తున్నది, ఆ ప్రభుత్వం సహాయపడుతున్నది. ఆంధ్రుల పిల్లలకు— చదువులు సరిగా సాగటం లేదని అక్కడ వున్న మా బంధువులు చెబు

తున్నారు. కాబట్టి అక్కడ వున్న ఆంధ్రుల పిల్లలకు బాలబాలికలకు విద్యాభి వృద్ధికొరకు మన ప్రభుత్వం తగిన సహాయం చేస్తుందా?

శ్రీ పి. వి. నరసింహారావు :—చేస్తుంది. వారు కనుక, తెలుగు నేర్చు కొంటామని కోరినట్లయితే తప్పకుండా, దానినిగురించి ఆలోచిస్తుంది.

AGE-LIMIT FOR RETIREMENT OF VICE-CHANCELLORS

338—

* 874 (7382) Q.— Sri A. Madhavarao (Nellore) :— Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Education Commission has fixed 65 years as the age limit for retirement for the Vice-Chancellors of the Universities ; and

(b) if so, the steps taken by the Government to implement the same ?

Sri P. V. Narasimha Rao :— (a) Yes, Sir.

(b The matter will be considered at the time of undertaking further legislation on Universities.

శ్రీ ఎ. మాధవరావు :— ఇపుడు ౬౫ సం. ల వయసు దాటిపోయిన వైస్‌ఛాన్సలర్స్ ఎవరైనా ఉన్నారా? ప్రభుత్వ ఉద్యోగిగా వైస్‌ఛాన్సలర్‌ను మీరు వేస్తున్నారు అటువంటప్పుడు యీ రూలు వారికివర్తిస్తుందా? ౫౫ సం. లు దాటిన తర్వాతకూడ వారు వైస్‌ఛాన్సలర్స్‌గా ఉండవచ్చునా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇప్పటికి—౬౫ కు పైబడి వయసులో ఉన్న వారు వైస్‌ఛాన్సలర్‌గా ఉండకూడదు అనే నిషేధం అయితే లేదు. ఎడ్యుకేషన్ కమీషన్‌వారు ప్రప్రథమంగా ఒక సూచన చేశారు. ౬౫ సం. ల వయసుకన్నా మించి ఉన్నవారిని వేయకపోతే బాగుంటుంది అని సూచన చేశారు. దానికి చట్ట రీత్యా నిర్ణయం చేయటమా, పరతు విధించటమా, లేక—ఇకమీదట మనం నియా మకం చేసినపుడు యీ విషయాన్ని దృష్టిలో ఉంచుకోటమా? అన్నది యీ రెండు మార్గాలు. మన ప్రభుత్వంవారు దీనిని చట్టరీత్యా చేయుటానికి పూనుకొం టాము అని కేంద్రప్రభుత్వానికి వ్రాయటం జరిగింది. ఇపుడుమాత్రం ౬౫ కు పైబడినవారు ఉన్నారు. వారినిగురించి ఎక్సెప్షన్ కూడ కొఠారీ కమీషన్‌వారు చేయటం జరిగింది. ప్రస్తుతం ఉన్నవారిని వెంటనే తగ్గించటంకాదు ; ఇకమీదట మీరు నియామకం చేసినపుడు మాత్రం ఇది దృష్టిలో ఉంచుకోమని చెప్పారు.

LAND UNDER TUNGABHADRA PROJECT LOW LEVEL CANAL

339 —

* 334 (6674) Q.— Sri T. G. L. Thimmaiah (Put by Sri P. Subbaiah) :— Will the hon. Minister for Co-operation be pleased to state :

(a) the extent of wet and irrigated dry land of registered ayacut under Tungabhadra Project Low Level Canal ;

(b) the extent of land developed under wet ayacut and irrigated dry ayacut as at present ;

(c) what is the extent of irrigated dry allowed on temporary permits for Rabi season for 1964 onwards year-wise;

(d) whether any temporary permit would be issued in future as the area is not fully developed ;

(e) if not, what is the future programme under contemplation ;

(f) due to seepage of water adjoining wet and irrigated dry ayacuts whether there is any proposal to add some more lands in the registered wet ayacut; and

(g) if so, the extent of the same ?

The Minister for Co-operation (Sri K. Vijayabhaskara Reddy): (a) to (g) A statement is placed on the table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

[ (Vide Answer to L. A. Q. No. 339 (Starred *384) ]

(a) Under Tungabhadra Project, Low Level Canal in Andhra Pradesh area, the localised Wet, and Irrigable Dry ayacut is 37,165.48 acres and 1,08,174.64 acres respectively excluding 2909.69 acres of wet land under 30 tanks which are to be fed with Low Level Canal water.

(b) Extents developed under wet ayacut and Irrigable Dry ayacut upto the end of Fasli 1377 are as follows :—

| | | |
|---|---|---|
| Wet | .. .. | 35,864.33 acres. |
| Irrigated dry. | .. .. | 51,356.32 acres. |

(c) Extents out side the localised ayacut for which temporary permits were granted for irrigation in the Rabi season from Fasli 1374 (Crop year 1964-65) are as follows :

| *Fasli year.* | *Extents permitted* |
|---|---|
| F. 1374 (1964-65) | 5,648.50 acres |
| F. 1375 (1965-66) | 24,568.80 acres. |
| F. 1376 (1966-67) | 15,832.68 acres. |
| F. 1377 (1967-68) | Nil. |

(d) Grant of temporary permits for the irrigation of lands out side the ayacut has been stopped from Fasli 1377 (crop year 1967-68).

(e) The stoppage of the grant of temporary permits for irrigation of the lands outside the localised ayacut has resulted in the development of an appreciable additional extent of the localised Irrigable Dry ayacut in the rabi season of Fasli 1377. In view of this, the Government have decided to follow the same policy for the coming rabi season of F. 1378 also and watch the development of the Irrigable Dry ayacut.

(f) A proposal for inclusion of non-ayacut lands which are affected by seepage, is under examination of the Board of Revenue in consultation with Collector; Tungabhadra Project, Kurnool.

(g) In view of the answer to clause (f) it is too early to say anything unless decision is taken on the proposal.

శ్రీ పి. సుబ్బయ్య :— ఈ లో లెవెల్ కెనాల్ క్రింద ఇవ్వవలసిన భూములకు నీరు ఇవ్వకుండా ఉన్నారు. దానివల్ల అక్కడ ఉప్పు తేలి పనికిరాకుండా పోతున్నాయి. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. మంత్రిగారు యీ విషయంలో ఏమి చర్య తీసుకొన్నారు ? తప్పకుండా నేను సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను పంపించి చర్యలు తీసుకొంటాను అని చెప్పారు. ఆ చర్యలు తీసుకొన్నారా ? అది ఎంతవరకు అమలుజరిగింది ?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—అధ్యక్షా, యీ సమస్యను ప్రభుత్వం తీవ్రంగా చర్చిస్తున్నది. ఇవ్వవలసిన పొలాలకు నీరు ఇవ్వలేదనే మాట వాస్తవం కాదు. ఇవ్వవలసిన పొలాలకు సక్రమంగా నీరు ఇవ్వటానికి. ఆయకట్టు డెవలప్ చేయుటానికి ప్రయత్నం చేస్తున్నాము. పోయిన సంవత్సరం దాదాపు నల్ల భూములు 8 వేల ఎకరాలు అదనంగా సాగుఅయినవి. ఈ సంవత్సరం 10 వేల ఎకరాలపైన సాగవుతుందనుకొంటున్నాము. దానికితోడు, ఉప్పు సమస్యకు ఒక టెక్నికల్ కమిటీని వేసి, వారి సలహా తీసుకొని-యీ ఎండాకాలంలో వలనే-ఏదన్నా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అనుకొంటున్నది.

## INCLUSION OF LANDS OF MADHIRA TALUK UNDER LEFT CANAL OF NAGARJUNASAGAR PROJECT

840—

*502 (7315) Q.—Sri T. Purushothama Rao (Put by Sri Ch. Rajeswar Rao) ;—Will the hon. Minister for Co-operation be pleased to state :

(a) the extent of lands forming part of Annarugudem, Gopalapet (Madhira taluk) Garlavaddu, Yenkuru village in Khammam district which have been included in the ayacut of Left Canal of Nagarjunasagar Project ;

(b) the number of sluice under which the lands of the said villages have been included and the year upto which water is likely to be supplied ;

(c) the reasons for conducting survey and preparing estimates to Chintalacheruvu Project, Gopalapeta in the above area ;

(d) the amount of estimates for this Project ;

(e) whether the lands which will be converted into wet lands under Nagarjunasagar Project will not be submerged in case this project is constructed ; and

(f) whether the construction of this project is necessary even for the area which will be covered by Nagarjunasagar canal ?

Sri K. Vijayabhaskaro Reddy :—(a) Acres 1568.75 under Annarugudem village and Acres 859.97 under Gopalapeta village of Madhira taluk in Khammam District have been included in the ayacut of Left Canal of Nagarjunasagar Project. Garlavaddu and Yenkuru villages are not included in the localised ayacut, since they are uncommandable.

(b) A statement showing the sluicewise details localised under the Left Canal in Annarugudum and Gopalapeta villages of Madhira taluk, Khammam District is placed on the Table of the House. It may take more than 4 years for supplying water to this area, depending on the funds position in the IV Plan period.

(c) On a representatton of the President, State Chamber of Panchayat Raj, for the construction of an anicut across Kattaleru near Annarugudem village, the survey had been carried out by the Suprintending Engineer, N. I. P. He has however recommended to the Chief Engineer, Minor Irrigation for restoration of breached Chintalacheruvu Project, instead of the above anicut and prepared an estimate of probable cost of the scheme. No proposals have, however, been received by the Government.

(d) Rs. 14.48 lakhs.

(e) All the foreshore tank bed lands now included in the Nagarjunasagar Project ayacut will be submerged if the Chintalacheruvu Project meterialises.

(f) The scheme is under investigation stage only.

(Statement)

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

(Vide Answer to clause (b) of the L. A. Q. No. 340 (Starred *502)

Statement showing the sluice-wise details of localised area of Annarugudem and Gopalapet village of Madhira taluk.

Ayacut localised (Acres)

| S. No. | Particulars | Wet | Dry | Total |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| SIRIPURAM MAJOR BLOCK 21/4 | | | | |
| Name of Major or Minor | | | | |
| 1. | 1 L/4 R Gopalpet Minor I Gopalpet (v) | .. | 46.77 | 46.77 |
| 2. | 1 L/5 R do | .. | 9.30 } 67.19 | 9.30 } 67.19 |
| 3. | 1 L/6 R do | .. | 80.09 | 80.09 |
| 4. | 1 L/7 R do | .. | 8.00 | 8.00 |
| 5. | 1 L/8 R do | .. | 65.95 | 65.95 |
| 6 | 1 L/9 TE do | .. | 30.24 } 15.24 | 30.24 } 15.54 |
| 7. | 3 L of Siripuram Major do | .. | 28.94 | 28.94 |
| 8. | 4 L do do | .. | 98.84 | 98.84 |
| 9. | 5 S do do | .. | 82.90 | 82.90 |
| 10. | 6 L/1 R Gopalpet Minor II do | .. | 9.00 | 9.00 |
| 11. | 6 L/2 L do | .. | 68.41 | 68.41 |
| 12. | 6 L/3 L do | .. | 49.71 | 49.71 |
| 13. | 6 L/4 R do | 75.22 | .. | 75.22 |
| 14. | 6 L/TE do | 45.25 | .. | 45.25 |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 15. 7 L | Siripuram Major Gopalpet (v) | .. | 65.96 | 65.96 |
| 16. 8 L | do do | .. | 8.50 | 8.50 |
| 17. 9 L | do do | .. | 4.16 | 4.16 |
| | Total for Gopalpet (v) | 120.47 | 739.50 | 859.97 |
| | ITEM No. 2. | | | |
| 1. 9 L | Siripuram Major Annarugudem | .. | 95.64 | 95.64 |
| 2. 10 L | do do | .. | 66.88 | 66.88 |
| 3. 11 L | do | .. | 67.02 | 67.02 |
| 4. 12 L/1R | do do | .. | 74.17 | 74.17 |
| 5. 12 L/2 L | do do | .. | 36.65 | 36.65 |
| 6. 12 L/3 R | do do | .. | 24.01 | 24.01 |
| 7. 12 L/4 L | do | 79.26 | .. | 79.26 |
| 8. 12 L/5 TE | do | 94.81 | .. | 94.81 |
| 9. 13 R/1 L | do do | .. | 30.32 | 30.32 |
| 10. 13 R/2 L | do do | .. | 34.94 | 34.94 |
| 11. 13 R/3 L | do do | .. | 30.29 | 30.29 |
| 12. 13 R/4 L | do po | .. | 11.10 | 11.10 |
| 13. 13 R/4 L/TE | do do | .. | 3.21 | 3.21 |
| 14. 13 R/ L | do do | .. | 48.49 | 48.49 |
| 15. 13 R/6 L (Part) | do | .. | 1.00 | 1.00 |
| 16. 13 R/7 L | do do | .. | 24.40 | 24.40 |
| 17. 13 R/8 L | do do | .. | 8.20 | 8.20 |
| 18. 14 L/1 L | Siripuram Major Annarugudem | .. | 23.50 | 23.50 |
| 19. 14 L/2 R (Part) | do do | .. | 72.33 | 72.33 |
| 20. 14 L/4 L | do do | .. | 63.26 | 63.26 |
| 21. 14 L/4 L/1 | co do | 18.50 | .. | 18.50 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 22. 14 L/4 L/2 L | do | do | 21.69 | .. | 21·69 |
| 23. 14 L/4 L/3 L | do | do | 25.39 | .. | 25.39 |
| 24. 14 L/4 L/4 L TE | do | do | 99.98 | .. | 99.98 |
| 25. 14 L/5 R | do | do | .. | 16.95 | 16.95 |
| 26. 14 L/6 R | do | do | .. | 24.22 | 24.22 |
| 27. 14 L/7 L | do | do | 18.50 | .. | 18.50 |
| 28. 14 L/8 R | do | do | .. | 21.85 | 21.85 |
| 29. 14 L/9 L (Part) | do | do | 24.16 | .. | 24.16 |
| 30. 14 L/10 R ,, | do | do | 9.96 | .. | 9.96 |
| 31. 14 L/11 TE | do | do | 16.89 | .. | 16.89 |
| 32. 15 R/1 L | do | do | .. | 16.61 | 15.61 |
| 33. 15 R/2 R | do | do | .. | 19.58 | 19.58 |
| 34. 15 R/3 L | do | do | .. | 28.97 | 28.97 |
| 35. 15 R/4 R | do | do | .. | 82.10 | 82.10 |
| 36. 15 R/5 L | do | do | .. | 84.27 | 34.27 |
| 37. 15 R/7 L | do | do | .. | 3.84 | 3.84 |
| 38. 15 R/7 L | do | do | .. | 8.80 | 8.80 |
| 39. 16 L/1 R | do | do | | 18.90 | 18.90 |
| 40. 16 L/2 R | do | do | .. | 78.39 | 78.39 |
| 41. 16 L/4 L | do | do | .. | 17.06 | 17.07 |
| 42. 6 L/5 L | do | do | .. | 11.79 | 11.79 |
| 43. 16 L/6 L | do | do | .. | 6.17 | 6.17 |
| 44. 16 L/8 L TE | do | do | .. | 4.96 | 4.96 |
| 45. 17 R | do | do | .. | 49.73 | 49.73 |
| Total for Annarugudem | | | 409.14 | 1159.61 | 1568.75 |

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ఈ నాగార్జునసాగర్ ఎడమ కాలవ గురించి ఒరిజినల్‌గా వేసుకొన్న అంచనాలు ఎంత ? తర్వాత ఇప్పుడు మారిన అంచనాలు ఎంత ? ఒరిజినల్ ఎలైన్‌మెంట్‌కు, తర్వాత వచ్చిన ఎలైన్‌మెంట్‌కు ఏదైనా మార్పు వచ్చిందా ? చెబుతారా ?

Sri K. Vijaya bhaskara Reddy :— This is a separate question. This is about another minor irrigation project. I want notice.

WORKS AT N. S. PROJECT UNDER FAMINE RELIEF

341—

* 1134 Q.– Sri R. Mahananda (Darsi) :—Will the hon. Minister for Co-operation be pleased to state :

(a) in how many places the work of excavation of Right Channel of N. S. Project in Blocks 12 to 20 is taken up under Famine Relief measure ;

(b) whether water will be supplied in 1971 and 1972 to Darsi Taluk in Nellore district.

(c) if so, for how many acres and in which villages ?

Sri K. Vijayabhaskara Reddy : (a) Excavation of Nagarjunasagar Right Canal in Blocks 12–20 has been taken up for execution under the normal programme as a drought relief measure and no famine relief works have been taken up;

(b) Villages in Darsi Taluk of Nellore District come under blocks 11, 16 to 22 of Nagarjunasagar Right Canal. Water is being supplied to Vemparala and Mylavaram villages in Darsi Taluk in Block 11 from August 1968. It is proposed to supply water to other villages in blocks 16 to 21 and part of 22 by July 1972 depending on the availability of funds during the IV Plan period ;

(c) A statement showing the details is placed on the table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

[VIDE ANSWER TO CLAUSE (c) OF THE L.A.Q. No. 341 (STARRED * 1134)]

List of villages with ayacut particulars in each village.

DARSI TALUK

| S.No. | Name of the village. | Total Extent. | Block Total. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| BLOCK NO. 16. | | | |
| 1 | Kolluru | 1538·01 | |
| 2 | Mustalagangavaram | 1158.66 | |
| 3 | Avutamanda | 1142.83 | |
| 4 | Naidupalem | 665.95 | |
| 5 | Jagannadhapuram | 204.76 | |
| 6 | Chandavaram. | 53.19 | 4768.40 |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| BLOCK NO. 17. | | | |
| 1 | Kurichedu | 40.65 | |
| 2 | Veerayapalem. | 2244.70 | 2285.35 |
| BLOCK NO. 18. | | | |
| 1 | Bayyavaram | 459.94 | |
| 2 | Padamativeerayapalem. | 103.93 | 563.87 |
| BLOCK NO. 19. | | | |
| 1 | E[illegible]ara | 3314.82 | |
| 2 | Puvvada | 3385.49 | |
| 3 | Sankavaram | 173.60 | |
| 4 | Vempadu | 982.96 | |
| 5 | Mundlamuru | 121.33 | |
| 6 | Palavaram | 3621.93 | |
| 7 | Bhimavaram | 2526.76 | |
| 8 | Jammalamadaka | 1944.45 | |
| 9 | Marella | 3628.73 | |
| 10 | Modepalli | 173.53 | |
| 11 | Potavaram | 282.15 | |
| 12 | Devavaram | 937.49 | |
| 13 | Dekanakonda | 246.80 | |
| 14 | Vemula | 1904.35 | |
| 15 | Umamaheswarapuram | 2268.64 | |
| 16 | Vemulabanda | 1033.84 | |
| 17 | Chintalapudi | 644.47 | |
| 18 | Tammaluru | 1550.04 | |
| 19 | Purimetla | 2583.36 | |
| 20 | Peddirajupalem | 1854.12 | |
| 21 | Vemparla | 89.03 | |
| 22 | Sankarapuram | 38.19 | |
| 23 | Kommavaram. | 1374.98 | 35075.76 |
| BLOCK NO. 20. | | | |
| 1 | Devavaram | 69.21 | |
| 2 | Kallurupalli | 1214.50 | |
| 3 | Pedavallagallu | 561.00 | |
| 4 | Vemula | 1077.84 | |
| 5 | Vemulabanda | 378.48 | |
| 6 | Chintalapudi | 1202.03 | |
| 7 | Chinnavallagallu | 644.18 | |
| 8 | Pasupagallu | 517.88 | |
| 9 | Tammaleru. | 55.15 | 5720.17 |
| BLOCK NO. 21. | | | |
| 1 | East Veerayapalem | 647.20 | |
| 2 | Mohiddenpuram | 986.04 | |
| 3 | Dosakayalapadu | 696.64 | |
| 4 | Manepalli | 2971.31 | |
| 5 | Ponakanuru | 585.87 | |
| 6 | Vitalapuram | 572.54 | |
| 7 | Polavaram | 1680.64 | |
| 8 | Talluru | 912.79 | |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 9 | Avisanivaripalem | 615.22 | |
| 10 | Nalakapuram | 908.61 | |
| 11 | Modepalli | 620.29 | |
| 12 | Vempadu | 160·33 | |
| 13 | Mundlamuru | 2081.55 | |
| 14 | Pedavalagallu | 1764.81 | |
| 15 | Chinavalagallu | 835.88 | |
| 16 | Pasupugallu | 1316.86 | |
| 17 | Pulipadu | 886·31 | |
| 18 | Brindavaram | 93.06 | |
| 19 | Cheruvukommuvaripalem | 1065.15 | |
| 20 | Kellampalli | 88.35 | 19434.45 |
| BLOCK NO. 22. | | | |
| 1 | Darsi | 5149·01 | |
| 2 | Verayapalem | 1092.74 | |
| 3 | Brindavaram | 688.78 | |
| 4 | Pulipadu | 506.79 | |
| 5 | Samanthapudi | 2306.82 | |
| 6 | Kothapalli | 4457.32 | |
| 7 | Chavatapalem | 482.71 | |
| 8 | Lankojalapalli | 1051.25 | |
| 9 | Venkatapuram | 2140.91 | |
| 10 | Yerravalampalli | 415.79 | |
| 11 | Ramachandrapuram | 1628.86 | |
| 12 | Rajampalli | 1802.37 | |
| 13 | Annavaram | 859.22 | |
| 14 | Korlamadugu | 2177.34 | |
| 15 | Pedavuyyalawada | 909.65 | |
| 16 | Sankaranarayanapuram | 879.32 | |
| 17 | Chinavuyyalawada | 610.74 | |
| 18 | Suryapalem | 965.97 | |
| 19 | Krishnapuram | 346.32 | |
| 20 | Boddukurapadu | 4891.28 | |
| 21 | Potlakamuru | 2306.02 | |
| 22 | Dosakayalapadu | 1039.00 | |
| 23 | Lakkavaram | 1474.52 | |
| 24 | Sivarampuram | 1100·72 | |
| 25 | Manepalli | 69.69 | |
| 26 | Talluru | 2437.77 | |
| 27 | Mylavaram | 835 76 | |
| 28 | Naghambotlapalem | 2100·69 | |
| 29 | Bellamkondavaripalem | 1176.37 | |
| 30 | Vemulabanda | 477.97 | |
| 31 | Modepalli. | 1275·17 | 47,151,57 |
| BLOCK NO. 11. | | | |
| 1 | Vemparla | 1194.09 | |
| 2 | Mylavaram. | 492.81 | 1,686.40 |

The ayacut under Block 11 is receiving water from 8/68 on wards during this year.

The total ayacut benifited by N. S. Project waters in Darsi Taluk of Nellore District is about 1,16,681 acres.

శ్రీ ఆర్. మహానంద :— 21 వ బ్లాక్ వరకు 72లో చేస్తాము అన్నారు అయితే యిప్పుడు జరిగేటటువంటి పని progress చాలఆలస్యంగా జరుగుతున్నది తక్కువ డబ్బు కేటాయించినందువల్ల జరగడంలేదు. గుండ్లకమ్మ. తీగలేరు. దువ్వలేరు అనే major aqueducts యింతవరకు take-up చేయలేదు. అవి ఎప్పుడు take-up చేస్తారు ? అక్కడ ఉండే Engineering staff కొన్ని sub-divisions ను జగ్గయపేట ఆ ప్రాంతాలకు divert చేయాలనే proposal ఉన్నదన్నారు. అట్లా చేసినట్లయితే 72 నాటికి అది ఆటంకంకలుగుతుంది. ఈ సంవత్సరం ఎంత allotment నాగార్జునసాగర్ right canal కు యిస్తారో చెప్పగలరా ?

శ్రీ కె విజయభాస్కరరెడ్డి :— ఈ సంవత్సరం allotment కు యింకా కొద్ది రోజులు పోవాలి. అది యిప్పుడే ఏమి చెప్పలేను. తరువాతమహానంద గారు ప్రశ్నవేస్తే చెప్పగలుగుతాను. వారు అనుకొన్నవి అన్నీ వాస్తవాలు కాదు. మేము అనుకొన్న programme, ఏ విధంగా వేసుకొన్నామో ఆ విధంగా తప్పకుండా జరుగుతుంది. ఆలస్యం ఏమి ఉండవలసిన అవసరం లేదు. గుండ్లకమ్మ తక్కిన aqueducs కూడ తొందరలోనే పని మొదలు పెట్టడానికి ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇక్కడేమో తొందర అంటారు అక్కడ పని జరగడం లేదు. గుండ్లకమ్మ aqueduct కు tenders call for చేశారు. దానిని నవంబరుకు postpone చేశారు. నవంబరుది మరల postpone చేశారు. ఇప్పుడు వాస్తవంగా పనిజరగడంలేదు. పోయిన సంవత్సరం కోటిరూపాయలు కేటాయించాము అన్నారు. ఆ కోటి రూపాయలు ఎట్లా పోయింది ? ఇప్పుడు పని జరగకుండా ఉండడానికి కారణం ఏమిటి ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— తొందరగా జరగాలనే ఆతృతతో చెప్పే విషయాలే గాని అంతకంటె ఏమి లేదు. నాకు కూడ తొందరగా అనుకొన్న ప్రకారం, చెప్పిన మాట ప్రకారం జరపాలనే ఉద్దేశ్యం ఉన్నది. ఏమైనా technical గా కొన్ని లోపాలు వస్తే అక్కడో యిక్కడో ఆలస్యం అవుతుంద గాని మేము అనుకొన్న 72 వరకు 21 వ బ్లాక్‌కు తప్పకుండా నీరు యివ్వడం జరుగుతుంది. తక్కిన విషయాలు వారు తొందర పెట్టుకోవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—పని జరగడం లేదు. డబ్బు ఉంటే పని ఎందుకు జరగదు ?

( No Reply )

శ్రీ ఎ. మాధవరావు :—Famine relief కోసం allotment చేశారు. దాని ప్రకారం పనులు నియామకం చేసి ప్రణాళిక కూడ చేసిన తరువాత డబ్బు లేనందువల్ల యిప్పుడు కేటాయించడం లేదు. ఇది ఎప్పుడు కేటాయిస్తారు. దీనిని గురించి ఎప్పుడు ఆలోచిస్తారు ? దీనికి సంబంధించి కూడ అందులో నిలబడి పోయింది.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—Famine relief క్రింద కాదు అక్కడక్కడ కరువు వస్తున్నందువల్ల ఆ ప్రాంతీయులలో పని కల్పించాలనే ఉద్దేశ్యంతో మొదలు పెట్టాము గాని famine relief works క్రింద కాదు. నార్మల్ ప్రోగ్రామే. But we have taken up under drought conditions.

శ్రీ ఎ. మాధవరావు :—కేటాయించిన డబ్బు ఇవ్వక పోయినందువల్ల పనులు నిలబడి పోతున్నాయి. దానిని గురించి ఏమైనా ఆలోచించే పద్ధతి ఉన్నదా ?

Sri K. Vijaya Bhaskara Reddy : --The Member asked me about Nagarjunasagar.

### Mismanagement in Annavaram Devasthanam

342—

*1304 Q.—Sri C. V. K. Rao :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether Government received complaints regarding mismanagement of Annavaram Sri Veeravenkata Satyanarayanaswamy Devasthanam and if so, when were the complaints received and what action was taken ;

(b) whether it is a fact that Devasthanam funds amounting nearly Rs. 14 lakhs were mismanaged and if so, what investigation was done ; and

(c) whether the Minister announced in a public statement on October, 31st that the Government removed the present hereditary trustee from trusteeship, if so, who is now appointed as the trustee of the Devasthanam ?

[The Minister for Education deputised the Minister for Endowments and answered the questions.]

The Minister for Endowments (Sri P. V. Narasimha Rao) : --(a) The answer is in the affirmative. Complaints against the management of the Devasthanam were received in the year 1966. On the basis of the reports of the Commissioner, Endowments Department, necessary disciplinary action is being taken against the hereditary trustee of the Devasthanam for his various acts of mismanagement.

(b) The audit reports on the accounts of the Devasthanam for Fasli 1364 to Fasli 1375 revealed irregularities of both technical and non-technical nature involving an amount of Rs. 15.54 lakhs. Charges have been framed against the hereditary trustee in respect of the irregularities and the explanation submitted by him is under the scrutiny of Government.

(c) No, Sir.

శ్రీ సి. వి. కె. రావు :—ఇప్పుడు ఈ దేవస్థానం డబ్బు ప్రసాదంవలె తినడంలో రూ. 15 లక్షల పైగా ఉన్నాయని అన్నారు. కొన్ని technical, కొన్ని non-technical క్రింద విభాగించారు అన్నారు. Technical ఎంత మొత్తం, non-technical ఎంత మొత్తం వివరించి చెప్పగలరా ? Technical అంటే ఏమిటి ? non-technical అంటే ఏమిటి ? డబ్బు తినడం విషయంలోనా, డబ్బు విషయంలోనా ?

Sri P. V. Narasimha Rao :—I cannot of hard say how much is non-technical and how much is technical. But from the Endowments Department's point of view it does not involve any motive of misappropriation and things like that. The records are not complete. They are to be completed. That is called technical. Non-technical ఏమిటో నేను చెప్పే పరిస్థితిలో లేను. ఈ రెండింటిలో ఎంత irregularity ఉన్నది. అనే వివరాలు నా దగ్గర లేవు.

మిస్టర్ స్పీకర్ :— లెక్కలు లేకుండా డబ్బు కొట్టేశారు అది non-technical.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :— అన్నవరం దేవస్థానం గురించి ప్రతి సెషన్‌లో ప్రశ్నలు వస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు investigation జరుగుతున్నది, action తీసుకుంటున్నాము అని అనడమే గాని ఆ trustee ని యింతవరకు తీసివేయలేదు. అట్లాగే ఉన్నాడు అని చెపుతున్నారు. ఆయనను అట్లాగే పెట్టినట్లయితే ఇంకా కొంత యిట్లాగే కైంకర్యం జరిగే పరిస్థితులు ఉన్నాయి. ఆయనను తప్పించి క్రొత్తవాళ్ళను పెట్టి investigation చేస్తే బాగా ఉంటుందేమో ఆలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు : — ఆయన ఈ లోపల High Court కు వెళ్ళడం జరిగింది ఆ కర్మకాండ కూడ ఉన్నది గదా ! మనం అనుకొన్నంతనే అన్నీ జరిగేటట్లు ఉండవు. దానికి ఒక procedure ఉన్నది. ఆయనకు show cause notice యివ్వడం, explanation అంతా జరుగుతూ ఉన్నది.

Mr. Speaker : So far as this question is concerned, last time full information was placed on the Table of the House and the Government have absolutely no sympathy for those people at all. They are taking whatever action is necessary against those people He furnished much more information. The matter is pending in the High Court and they are taking further action.

శ్రీ ఎ. మాధవరావు :—రూ. 14 లక్షలు మింగేసినప్పుడు, Stay vacate చేసి trustee ని తీసివేసే అధికారం గవర్నమెంటుకు ఉన్నది. దానిని ఆలోచించారా, Stay vacation కోసం పెట్టారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— అదంతా అయిపోయింది. ఇప్పుడు ఆయన యిచ్చిన explanation పరిశీలనలో ఉన్నది. వెంటనే action తీసుకొనే స్థితిలోనే ఉన్నాము.

INVESTMENT BY T. T. D. IN CO-OPERATIVE BANKS

313—

*62 (6313) Q.—Sri P. O. Satyanarayana Raju (Yemmiganur):—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether there are proposals before the Government to authorise Tirumala Tirupathi Devasthanams to invest amounts in Co-operative Bank ; and

(b) if so, whether a copy of the details would be placed on the Table of the House ?

Sri P. V. Narasimha Rao :—(a) No, Sir.

(b) Does not arise.

## RELAXATION OF AGE LIMIT TO WOMEN FOR ADMISSION TO EDUCATIONAL INSTITUTIONS

44--

* 807 (6977) Q.— Sri A. Madhava Rao :— Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the Government propose to relax the rule relating to the restriction of age for admission into institutions of General Education and Technical Education like Teacher Training etc., in the case of women ;

(b) if so, whether any decision was taken by the Government in the matter ; and

(c) if so, the nature of the same ?

Sri P. V. Narasimha Rao :— (a) There is no proposal to do away with the age limits prescribed for various courses under the General Education and Technical Education Deparments. A statement indicating the rule position regarding the age restrictions for the various courses is placed on the table of the House.

(b) and (c) Do not arise.

### STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

[ Vide Answer to Part (a) of L. A. Q. No. 344 (Starred *807 ) ]

*General Education* :

*Secondary Grade Training* : - Candidates seeking admission to this course should be between 16 and 25 years of age. In deserving cases, the District Educational Officer is empowered to relax the upper age limit and Government the lower age limit. In the case of persons who are in service in recognised schools for not less than 3 years, the upper age limit is 35 years.

*Integrated course of general Education and Elementry Grade Traini g for Adult Women* :

Candidates seeking admis ion to this course should be between 11 and 35 years of age.

*B. Ed* : Candidates seeking admission to this course should be between 16 and 25 years of age. In the case of teachers who have put in a service of three years in a recognised school, the upper age limit is 35. The controlling authority, i. e., University may relax limit in very special circumstances.

*Technical Education* :

*Engineering Colleges* : The minimum age for admission to these colleges is 6 years. There is no maximum age limit for these courses.

*Polytechnics* . Candidates seeking admission to these institutions should be between 15 and 21 years. In the case of girls seeking admission to Girls' Polytechnics the upper age limit is 25 years. On the analogy of admisnions to Engineering Colleges, the question whether the upper age limit should be removed for admissions to Polytechnics also is before the State Board of Technical Education and Training. The Board has not yet met to consider this issue. Its recommendation is awaited.

శ్రీ ఎ. మాధవరావు :—తెలుగులో చెప్పేదానికి గాని లేక Nurses training యిటువంటివాటిలో ఆడవాళ్ళ సంఖ్య తక్కువగా ఉన్నందువల్ల మనవాళ్ళనే వేయవలసి వస్తున్నది. ఆడవాళ్ళను వేయవలసిన దానిలో అటువంటి సందర్భంలో ఎందుకు age relax చేయకూడదు. దానివల్ల వచ్చిన నష్టంఏమో మంత్రిగారు చెప్పగలరా ?

శ్రీ పి. వి. నరసింహారావు : —ఏ courses గురించి వారుచెపుతున్నారో వివరించి చెపితే I answer or get it.

శ్రీ ఎ. మాధవరావు :—మామూలుగా తెలుగు teachers గా గాని లేకపోతే training చదివేటప్పుడు వారికిపర్పరచే courses లో Social Science మిగతా Sciences, nurses courses అన్నీ అట్లాగే ఉన్నాయి.

Sri P. V. Narasimha Rao:—Nurses Course does not come under the Education Department. They come under the Health Department. So far as polytechnics are concerned relaxation of age has already been given. The upper age limit has been ra sed form 21 in the case of males, 25 in the case of women. That is already done. In regard to these diploma courses also, the Director of Technical Education is proposing that the upper age limit should be removed altogether but that he could not do· That will be placed before the Technical Education Board. That is, action is being taken on those lines.

Sri A. Madav Rao :—General Education·

శ్రీ పి. వి. నరసింహారావు :—General Education గురించిఏమిఇబ్బంది లేదు. We are getting the candidates within the prescribed age limits. So, I do not think, there is anything for any relaxation there.

శ్రీ ఎస్. వేమయ్య :—మంత్రిగారు Table మీద పెట్టిన దానిలో "on the analogy of the admissions of Engineering College the question whether the upper age limit should be removed for admission to the polytechnic and also to the Technical Education. అది ఎంతోకాలంగా Board ముందు ఉన్నట్లుగా తెలుస్తున్నది. అది నిర్ణయం తీసుకుంటారా ? ఏ stage లో ఉన్నది?

Sri P· V. Narasimha Rao :—We are going to place it before the Board at its meeting which is going to take place shortly.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రెకల్) :— స్త్రీలకు తెలంగాణా లో, ఎలిమెంటరీ స్కూల్సులో బోధించడానికిగాను అవసరమైన ట్రెయినింగు పాఠశాలలు ఎక్కువగా లేవు. వాటిని ఎక్కువగా ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ పి. వి. నరసింహారావు:— తెలంగాణా ప్రాంతంలో యీ ట్రెయినింగుకు సంబంధించిన కార్యక్రమాలను పునఃపరిశీలించి, విస్తృతపరచడానికి ఒక పథకం తయారవుతున్నది. దానిని త్వరగానే అమలుజరుపుతాము.

శ్రీ సి. వి. కె. రావు:— విద్యామంత్రిగారు ఒక విషయం చెప్పగలరా? స్త్రీలలో చదువు చెప్పడానికి సంబంధించి తక్కువ వయస్సువారు బాగా చెబుతారా; ఎక్కువ వయస్సువారు బాగా చెబుతారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— నేను స్త్రీల దగ్గర చదువుకొనలేదు. కాబట్టి....

మిస్టర్ స్పీకర్:— మధ్యవయస్సువారు బాగా చెబుతారని చెప్పండి.

శ్రీ పి. గున్నయ్య:— స్త్రీలకు వంటలు, ఫలహారాలు చేయడంలో మంచి ట్రెయినింగు యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? పురుషులం చాలా బాధపడుతున్నాం. వంటలకు సంబంధించి మంచి ట్రెయినింగు యివ్వడానికి తగు ఏర్పాటు చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— హోమ్ సైన్సులలో కుకింగ్ గురించి వుంది.

## Seminar on Public Libraries

345—

* 749 (6585) Q·— Dr. T. V. S· Chalapathi Rao (Vijayawada East) :- Will the hon. Minister for Education be pleased to state :

(a) is it not a fact that Andhra Pradesh Seminar on the organisation and administration of Public Libraries was held in Hyderabad in April 1962;

(b) is it not a fact that the findings of the Seminar were edited by S· R. Ranganathan ;

(c) if is not a fact that the said Seminar felt it desirable that each city should be under jurisdiction of a city Library Authority; and

(d) if so, what is the action taken by the Government on the said recommendation ?

Sri P. V. Narasimha Rao : - (a) The Andhra Pradesh Seminar on the organisation and administration of Public Libraries (1962) was conducted for six days from 22nd to 28th March 1962 at Hyderabad.

(b) Yes, Sir.

(c) Yes Sir.

The Seminar made such a recommandation.

(d) there is a separate Local Library Authority constituted for the twin cities of Hyderabad and Secunderabad only. Regarding the other cities it was considered desirable to retain them in the respective district institutions so as to ensure a uniform and balanced development of libraries in both the urban and rural areas of the distri t.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు:— అర్బన్ అండ్ రూరల్ ఏరియాస్‌లో బాలన్స్‌డు డెవలప్‌మెంటు కొరకు మిగతా సిటీస్ యథాతథంగా వుంచాలని మంత్రిగారు చెప్పారు. నేను చెప్పేదేమంటే— కొంత పోర్షను అయినా set apart చేయండి; లేకపోతే అంతా districts కే యిస్తామంటే— విజయవాడ మునిసిపాలిటీ 20 లక్షలకు పైన లైబ్రరీ సెస్సు యిస్తున్నది. 20 వేలు కూడా విజయవాడలో ఖర్చుకావడం లేదు. అందువల్ల కనీసం 50:50 అయినా చేసి విజయవాడ సిటీకి కూడా ఒక సపరేట్ లైబ్రరీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా?

Sri P. V. Narasimha Rao—: We'll consider that·

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—1962 వ సంవత్సరంలో జరిగిన సెమినార్ విషయం యిప్పటికి జ్ఞాపకం వచ్చింది, సంతోషం. వారు యిచ్చిన సలహాలు ఏమిటి? వేటిని ప్రభుత్వం అమలుజరిపింది, వేటిని త్రోసివేసింది?

శ్రీ పి. వి. నరసింహారావు:— వేరే ప్రశ్న వేస్తే ఆ వివరాలు చెబుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— వేరే ప్రశ్న వెయ్యనక్కరలేదు ఎన్నిసార్లు అడిగినప్పటికీ దీనికి జవాబు రావడంలేదు. ఆ పుస్తకాన్ని అచ్చువెయ్య డానికి కూడా ప్రభుత్వానికి ఓపికలేకపోయింది. బోలెడు డబ్బు ఖర్చుపెట్టి సెమినార్ కండక్టు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి, రాష్ట్రవ్యాప్తంగాను వచ్చారు — లైబ్రరీ సైన్సులో చాలా కంట్రిబ్యూషన్ జరిగిందని. మన గవర్నమెంటు మొత్తం ignore చేసి ఏమీ చెయ్యకపోవడం దురదృష్టకరం. దానిని గురించి యిప్పుడు ఏమి చేస్తున్నారో చెప్పండి.

శ్రీ పి. వి. నరసింహారావు:— వేరే ప్రశ్న వేయండి. దానిని గురించి వివరంగా చెబుతాను.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య:— ఈ ప్రశ్న దానికి సంబధించే వచ్చింది.

యీ 'ఆంధ్ర' పదం తీసివేద్దామా, ఆంధ్ర స్టేటును రద్దు చేద్దామా, లేక అసలు ఆంధ్రులు బ్రతకడానికే వీలులేదా? అవతల ప్రభుత్వాలు కేంద్రంలో మంత్రిని ఆంధ్రుల ఏజంటు అంటున్నారు. ఇదివరకు కూడ అన్నారు. అప్పుడు protest చేశారా? ఆంధ్రులకు ఏమైనా ప్రొటెక్షన్ ఉన్నదా? ప్రభుత్వం ఏమి చేస్తోందో తెలుసుకోవాలని మా కోరిక.

శ్రీ సి. వి. కె. రావు :—ఒక చిన్న clarification డా॥ కె. యల్. రావు గారు 'ఆంధ్ర ఏజంట్' అన్నారు, దుష్టపాత్రవహిస్తున్నారన్నారు. ఆయన చెప్పింది— రెండు ట్రిబ్యునల్స్—నదీజలాల విషయం—అదే విషయం చీఫ్ మినిష్టరుగారు చెప్పలేదా? ఈ పరిస్థితులలో 2 ట్రిబ్యునల్స్‌గాని, 1 ట్రిబ్యునల్ గాని, సెంట్రల్ గవర్నమెంటు నిర్ణయించాలి. ఈ సందర్భంలో యీ విధంగా aspertions వేయడం మంచిది కాదు. దీనిమీద చీఫ్ మినిష్టరుగారు clear గా statement యివ్వడం మంచిది—మైసూరు వారిని దిద్దుకోమని చెప్పడం మంచిదని భావిస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—ఒకవేళ మైసూరు నుంచి కేంద్రంలో ఉన్న మంత్రులను ఆ చీఫ్ మినిష్టరుగారు తమ ఏజంట్సుగా ఉపయోగించుకొంటున్నారేమో మన చీఫ్ మినిష్టరుగారు వ్రాసి తెలుసుకొంటే బాగుంటుందని నామనవి.

Sri K. Brahmananda Reddy —If the reports appearing in the Press about the insinuations made either by Maharashtra or by Mysore are correct, there is absolutely no doubt that not only we here in this State but every respectable citizen of This country will resent their remarks. No minister in the Central Government, whether of Cabinet rank or otherwise, could be considered to be an agent of any particular state. to which he may belong. They all work under the Constitution for the entire country. It is obvious that they want to make those statements to pressurize somebody into doing something which may not be legal. At the same time, Sir, when they make such remarks which we rasent and which everybody should resent if, in retaliation, we also make such remarks, will not be any better than those who are making them. Therefore, it does not add to the dignity of this Government or of this House to make any remarks against those Ministers who may come from those States, who, I believe, would work for the entire country.

## MOTION UNDER RULE 95

re ;—Failure of the Government in achieving emotional integration of the State.

Mr. Speaker .—We now resume discussion on the Motion under Rule 95 of the Assembly Rules. Sri Maley Venkatanarayana may continue his speech.

శ్రీ యమ్. వెంకటనారాయణ :—అధ్యక్షా, ముఖ్యంగా యిటీవల 'ఆంధ్ర' 'తెలంగాణా' అంటూ అనవసరంగా విభేదాలు లేనిపోనివన్నీ కొంత మంది సృష్టించి అనేక అపోహాలు, కల్లోలాలు లేవదీశారు. వాటినన్నింటిని

బాధ్యతగల నాయకులు ఖండించారు. నిరశించారు. వాటిని అరికట్టడానికి జనవరి 19వ తేదీన ముఖ్యమంత్రిగారు తమ నివాసములో — ఏవిధంగా యీ సమస్యను పరిష్కరిద్దామనే ఉద్దేశముతో సంప్రదించుటకు ఇక్కడున్న పార్టీల నాయకులను, పెద్దలనందరినీ సమావేశపరిచారు. ఒక చక్కని తీర్మానం రూపంలో వ్రాసి ప్రతిపక్షనాయకుల సంతకాలు, — . తెలంగాణా ఆంధ్ర ప్రాంతాల శాసనసభ్యులు — ముఖ్యంగా పెద్దలందరి సంతకాలు తీసుకొన్నారు. దాని భావం — తెలంగాణాకు సంబంధించిన మిగులు నిధులు ఏవిధంగా వ్యయపరచాలి, అభివృద్ధి ఏవిధంగా సాధించాలనే దానిమీద ఒక ఒడంబడిక జరిగింది. దాని కాపీలు సభ్యులందరికీ అందజేశారు కూడ.

(Mr Deputy Speaker in the Chair)

ఏ దేశం, ఏ రాష్ట్రం యొక్క అభివృద్ధి అయినా, ప్రభుత్వం ఆ దేశంలో, ఆ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ఖర్చు పెట్టే డబ్బు పైన ఆధారపడి ఉంటుంది. ఇపుడు ప్రభుత్వం ఇచ్చిన పుస్తకం ప్రకారం — 56-57 లో తెలంగాణాలో 18 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ఉంటే, 68-69 లో 1939 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయటం జరిగింది. రోడ్స్ 56-57 లో తెలంగాణాలో 3 647 మైళ్లు ఉంటే. 65-66 సంవత్సరంలో 9 వేల మైళ్ల వరకు దాని విస్తీరణ చేయుటం జరిగింది. హాస్పటల్స్ 56-57 లో 5,210 పడకలు ఉంటే, 65-66 లో 9 563 వరకు పెరిగింది. ఈ విధంగా ఆరోగ్యం, వైద్యం, విద్య, వ్యవసాయ రంగంలో జరిగిన అభివృద్ధి గురించి సుస్పష్టమైన వివరణలు ప్రభుత్వం ప్రకటించింది. దాని ప్రకారం ఇవాళ ఆంధ్రతోపాటు తెలంగాణా అభివృద్ధి చెందింది అని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. సర్వీసెస్ లో కొన్ని తెలంగాణా వారికి అన్యాయం జరిగిందని చెప్పటంలో ప్రభుత్వం అంగీకరించింది. జరిగిన అన్యాయాలు, తప్పులు సర్దుబాటు చేసుకొనటానికి అందరం కూడ అంగీకరించాము. సంతకాలు పెట్టాము. అయితే జనవరి 19న సంతకాలు పెట్టిన తర్వాత. ఒక ఒడంబడిక జరిగిన తర్వాత — రక్తపాతం, అరాజక కృత్యాలు జరిగిన తర్వాత — ఆ సంతకానికి నేను బద్ధుడనై ఉండనని చెప్పటం చాలా హాస్యాస్పదమైన విషయము. ఒక పెద్దమనుషుల ఒడంబడిక జరిగిన తర్వాత ఎక్కడనో తెలిసో, తెలియకో కొద్దిపాటి అల్లర్లు జరిగినట్లయితే, తర్వాత ఆ ఒడంబడికతో నాకు సంబంధం లేదని అంటే — అది బాధ్యత నుండి తప్పించుకోవటం అవుతుంది. కాబట్టి బాధ్యత కలిగిన నాయకులు దానిలో సంతకం పెట్టిన నాయకులు బాధ్యతతో వ్యవహరించాలి తప్ప — గంటకు ఒక రకంగా, రోజుకు ఒక రకంగా స్టేటుమెంట్సు చేయటం అది ప్రజలను తప్పుదారి పట్టించటం అవుతుంది తప్ప వేరొకటి కాదు. మనం ఇతరులకు ఉపదేశాలు నీతులు చెప్పేముందు ఆ ఉపదేశాలను, నీతులను మనం ఎంతవరకు ఆచరిస్తున్నామన్నది మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోమని మనం ఇతరులకు చెప్పినపుడు మనం ఆత్మపరిశీలన ఎంతవరకు చేస్తున్నాము అన్నది చూసినట్లయితే — అసలు వారికి ఆత్మ అనేది ఉన్నదా లేదా అనే సందేహం కలుగకమానదు. ఆత్మ అనేది ఉన్నట్లయితే 19 వ తేదీ సంతకం చేసి, 20 వ తేదీ

"నాకు సంబంధం లేదని" చెప్పటం, ఒకరోజున మొత్తం శాసనసభను రద్దు చేయాలని చెప్పటం, ఇంకోరోజున ప్రభుత్వం రాజీనామా చేయాలని చెప్పటం, ఇంకోరోజు బ్రహ్మానందరెడ్డిగారు రాజీనామా చేయాలని చెప్పటం - జరగదు. వారు రోజుకొక స్టేటుమెంటు ఇచ్చారు. ఒకవేళ బ్రహ్మానందరెడ్డిగారు రాజీనామను ఇస్తారని అనుకొందాము. మీరు ఏదైనా నిర్వాహకం చేయగలరా అని ప్రశ్నిస్తున్నాను. అది మీచేత అవుతుందా అని అడుగుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న :— బ్రహ్మానందరెడ్డిగారు రాజీనామా ఇచ్చిన తర్వాత మేము ఏదో చేస్తామని చెప్పటంలేదు. మీ పార్టీలోనే తెలంగాణా వారిని ఒకరిని మీరందరు కలిసి ఎన్నుకోమని చెప్పాము. మేము చెప్పినవి విని పూర్తిగా అర్థం చేసుకొని మాట్లాడాలిగాని — కేవలం మాట్లాడటానికి మాట్లాడుతున్నామంటే — కాదు.

శ్రీ ఎం. వెంకటనారాయణ :— అధ్యక్షా! వారు చెప్పింది సభ్యుల హక్కులకు భంగంగా ఉన్నదని ఇది ప్రివిలేజ్ అవుతుందని మనవి చేస్తున్నాను. వారు చెప్పేదే వేదమని, ఇతరులు చెప్పేది — వారు మాట్లాడటానికి మాట్లాడుతున్నారని అనటం సరైనదికాదు. ఆ విధంగా బాధ్యతకలిగినవారు కుర్రవాడిని, కొత్తగా శాసనసభ్యుడుగా వచ్చిన నన్ను ఏదో చేస్తామని అనుకోవటం భ్రమ, మీరు మాట్లాడిందే వేదం, ఇతరులు మాట్లాడితే — మాట్లాడటానికే మాట్లాడుతున్నారు అని అనుకోవటం — వారియొక్క అహంభావాన్ని తెలియజేస్తుంది. అట్లా చెప్పటం నాయకత్వం లక్షణం కాదు. వారికి ఆత్మ అనేది ఉంటే, ఆత్మ పరిశీలన చేసుకొంటే ఇతరులను అట్లా అనటం భావ్యంకాదు. నిన్న బస్సులో ఒకరు అనుకొంటున్నారు. విశ్వాసరాహిత్య తీర్మానానికి లచ్చన్నగారు ఎందుకు నిలబడలేదంటే -- లచ్చన్నగారికి బ్రహ్మానందరెడ్డిగారు ఏదో పదవి ఇస్తారట— అని ప్రజలు అనుకొంటున్నారు.

శ్రీ జి. లచ్చన్న :— బ్రహ్మానందరెడ్డిగారు ఇక్కడ ఉన్నారు. వారిని అడగండి. ఏమి భాగం ఇస్తారో, ఎవరెవరికి ఎన్ని భాగాలు పంచుతున్నారో, మిగిలి ఉన్న భాగం ఏమిటో అడగండి.

శ్రీ ఎం వెంకటనారాయణ :— జనవరి 19 ఒడంబడికపై సంతకం పెట్టిన తర్వాత రంగాగారో, చంద్రమౌళిగారో చీవాట్లు పెడితే కాదుకాదు అని చెప్పే తత్వం కాదు నాది. మేము ఏదైనా చెబితే దానికి మేము నిలబడతాము. మాకు ఆ బలం ఉంది వారు చెప్పిందే వేదం కాదు. వారు అయినదానికి కానిదానికి తగాదా పడటం మంచిదికాదు.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :— 19 వ తేదీ లచ్చన్నగారు సంతకం పెట్టిన తర్వాత 20వ తేదీ వారు ఏమి స్టేటుమెంటు ఇచ్చిందీ చెప్పండి. మాట్లాడేటపుడు సభ్యతగా మాట్లాడమని చెప్పండి. మాట్లాడేటపుడు సభ్యత ఉండవద్దా ?

శ్రీ ఎం. వెంకటనారాయణ :— సభ్యతగురించి మాకు ఏమీ చెప్పనక్కరలేదు. ఈ విధంగా చేయటం ఎంతమాత్రం న్యాయంకాదు.

శ్రీ బి. నరసింహారెడ్డి (తుంగతుర్తి) :—అధ్యక్షా! ఈ సబ్‌జక్ట్‌పై మాట్లాడటానికి నాకు తమరు దయచేసి కొంత టైమ్ ఎక్కువ ఇవ్వాలని కోరుతున్నాను. అధ్యక్షా, నేటిపరిస్థితి వాస్తవంలో చాల విషాదకరమైన పరిస్థితి అని చెప్పాల్సి ఉంటుంది. అమరవీరుడు పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానంచేసి ఆంధ్రరాష్ట్రాన్ని అవతరింపజేశారు. విశాలాంధ్రకు నాంది ప్రస్తావన చేసిన నేటి విప్లవకారుడు ఆంధ్రదేశంలో బహుశః అందరు ఒప్పుకోదగిన మహానాయకుడు, ప్రజానాయకుడు విశాలాంధ్ర ప్రజారాజ్యం అనే నినాదం మొదటిసారిగా భారతదేశంలో, ఆంధ్రదేశంలో ప్రయోగించిన నాయకుడు కామ్రేడ్ సుందరయ్య. విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే నినాదం లేవదీసి నిజాం నిరంకుశత్వాన్ని బ్రద్దలుకొట్టి, రజాకార వ్యతిరేక పోరాటం ఆరంభంచేసి విశాలాంధ్ర మహోద్యమాన్ని ప్రజారాజ్యం యొక్క రాచబాటలో పెట్టినటువంటి కామ్రేడ్ సుందరయ్య కలలుగన్న ఆంధ్రదేశం బ్రహ్మానందరెడ్డిగారియొక్క ఆధ్వర్యంలో అంతఃకలహాలకు నెట్టబడి, తెలుగుసోదరులు, తెలుగుసోదరుల కుత్తుకలను నరుక్కొనేటటువంటి విషాద వాతావరణంలోకి నెట్టబడింది. వాస్తవంలో కారకులు, నేరస్థులు ఒకరు ఉండగా భాతృహత్యాసదృశ్యమైన వాతావరణంలోకి మన తెలుగుప్రజలు నెట్టబడ్డారు. ఇలాంటి దారుణానికి, మన ఆంధ్రదేశ అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా పరిణమించిన ఈ దుఃస్థితికి కారణాలు ఏమిటి అని ప్రతి ఆంధ్రుడు చాల లోతుగాను, చాల దీర్ఘంగాను ఆలోచించి సరైనమార్గం చేపట్టవలసిన సమయం ఆసన్నమైనది. ఒకమాట చెపితే సరిపోతుందనుకుంటాను. ఏ కారణం ఎలా ఉన్నా - నేను అర్థం చేసుకున్నంతవరకు ఆంధ్రులు, తెలంగాణావారు ఒకరినొకరు కొట్టుకున్నారు లేకపోతే ఒకరికి వ్యతిరేకంగా ఒకరు నినాదాలు యిచ్చుకొన్నారు అనే ప్రస్తావన చరిత్రలో ఎన్నడూ రాలేదు. అలాంటి ప్రస్తావనకు దారితీసిన నేటి పరిస్థితి ఈ కాంగ్రెస్ పాలనకు తుదితీర్పు అని చెప్పకతప్పదు. ఎవరు ఏ దృష్టితో ఆలోచించనీయండిగాక, బెజవాడనుంచి హైదరాబాద్ వరకు లేక విశాఖపట్టణంనుంచి చిత్తూరు వరకు ఒకటే నినాదం ప్రయోగుతున్నది. ఈ కాంగ్రెసు ప్రభుత్వం లేక బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గం గద్దె దిగడమే దీనికి పరిష్కారమార్గం. ఈనాడు ఈ పరిస్థితి ఎందుకు వచ్చినదన్నప్పుడు క్లుప్తంగా మొట్టమొదట ఒక విషయం పేర్కొనాల్సిన అవసరం ఉన్నది. 20 ఏళ్ళ కాంగ్రెసు బూర్జువా భూస్వామ్య పాలన ఫలితంగా, ఆంధ్రదేశంలో 12 ఏండ్ల కాంగ్రెసు పాలన ఫలితంగా నిరుద్యోగం ప్రబలి ఆర్థిక సంక్షోభం విజృంభించి యావత్ ఆంధ్రదేశమే వెనకబడిపోగా అందులో తెలంగాణ, రాయలసీమ, శ్రీకాకుళం, వరుసవారీగా కరువుకు నిరంతరం బలి అవుతున్నటువంటి దారుణమైన పరిస్థితి నేడు కొనసాగి పోతున్నది. బాగా పెచ్చు పెరిగి పోతున్నటువంటి నిరుద్యోగానికి, తీవ్రంగా మండిపోతున్న ఆర్థిక సంక్షోభానికి వ్యతిరేకంగా వెల్లుబుకుతున్న ప్రజా ప్రవాహాన్ని చూసిన తరువాత పాలకులు యిది తమ యొక్క పునాదులకు ఎసరు పెడుతుందని అర్థం చేసుకొని దీనిని పక్కమార్గం పట్టించి మొత్తం దేశాన్ని అంతఃకలహాలకు యిచ్చేటటువంటి పన్నాగం

చేపట్టారు. దాని ఫలితమే యిది అని చెప్పాల్సి ఉంటుంది. ఈనాడు బొంబాయిలో శివసేన తాండవం మనం చూస్తున్నాము. అస్సాంలో లచిత్ సేన తాండవం చూస్తున్నాము. నేడు ఆంధ్రదేశంలో ఆంధ్రులు పోవాలని లేక తెలంగాణవారు పోవాలనే నినాదాలు మనం చూస్తున్నాము. చిత్రం ఏమిటంటే కారకులుగా దీనికి దారితీసే విధానాలు అవలంబించిన పాలకులు ఆ పార్టీ ప్రముఖులు ఏమితెలియనట్లు, ప్రతిపక్షాలవారుకూడ దీనికి బాధ్యులేనన్నట్లు ఉన్నారు. నేను ఒకమాటఅంటే తప్పు పట్టుకోరు అనుకుంటాను. కోళ్లుమింగిన పిల్లుల లాగా కూర్చున్నారు. ఈమాట అనవలసి వస్తున్నందుకు చాల విచారంగా ఉన్నది అనుకోండి. దానికి తగిన గౌరవపదం పొందరిలో చూడలేకపోయాను. ఈ పాలన తమపైకి ఎదురురాగా దీనిని ప్రక్క మార్గం పట్టించి అంతఃకలహంగాను ఆంధ్ర తెలంగాణ సమస్యగాను రూపొందించారు. ఇలా రూపొందించడానికి ఒక చరిత్ర గడచినమాట వాస్తవం. దీనికి వెనక కొన్ని కారణాలు పని చేసినమాట వాస్తవం. విశాలాంధ్ర ఏర్పడిననాడు Safe guards అనేవి వచ్చినమాట వాస్తవం. మొత్తం యావదాంధ్ర దేశం తెలుగుజాతి అంతా విశాలాంధ్ర యొక్క రాచబాటను సర్వతోముఖంగా అభివృద్ధి చెందగలదని విశ్వసించిన ప్రతి ఆంధ్రుడు తెలంగాణా పౌరుడుతో సహా ఈ సేఫ్‌గార్డ్సును సర్వస్వంగా ఎప్పుడు అనుకోలేదు. వాస్తవంలో ఈ సేఫ్‌గార్డ్సు నిజాం నిరంకుశత్వంవల్ల కొన్ని తరాలుగా వేరు పడిన తెలుగు మహా జనం తిరిగి అనేక అవాంతరాలతో అవాంఛనీయమైన పరిణామాలను అధిగమించి తిరిగి ఏకం అవుతున్న సమయాన తమలో ఏర్పడుతున్న అనుమానాలు తొలగించుకోడానికి, తమలో ఏర్పడుతున్న భయాందోళనలను తొలగించుకోడానికి ఒక ప్రాతిపదికగా ఒక సోపానంగా సేఫ్‌గార్డ్సును ఆంధ్రుడు తెలంగాణా వాడు యిద్దరు భావించారు. ముఖ్యంగా యిందులో పెద్ద భాగంగా వచ్చి కలిసినటువంటి తెలంగాణా ప్రజల యొక్క విశ్వాసాన్ని చూరగొనడానికి సేఫ్‌గార్డ్సును అమలు జరపడం అనే గురుతరమైన బాధ్యతగా, అడుగడుగున మెలకువగా గుర్తుంచుకొని నిర్వహించవలసిన బాధ్యతగా పాలకులు గుర్తుంచుకొనవలసి వుంటుంది. కాని స్వయంగా ఈ పాలనకు అధిపతిగా ఉన్న ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు సేఫ్‌గార్డ్సును అమలు జరపడంలో ప్రభుత్వం పొరపాటు చేసినది. అమలు జరపడంలో విఫలం అయినదని ఒప్పుకున్న పాలకులే చెప్పినది ఏమిటంటే—భావ సమైక్యతను సాధించడానికి ఒక ప్రాంత ప్రజలలో ఏర్పడిన అనుమానాలు తొలగించుట ముఖ్యమైన బాధ్యత, ఒక కోటి ప్రజలకు హామీగా యివ్వబడినటువంటి సేఫ్‌గార్డ్సును చాల బాధ్యతారహితంగా దీని యొక్క పరిణామాలు గుర్తుపెట్టుకోకుండా పరాన్నభుక్కులకు పరాన్నభుక్కుల పాలనకు దాసులై దీనిని చాల దారుణంగా ఉల్లంఘించారు. దాని పర్యవసానమే ప్రత్యేక తెలంగాణా వాదం అని యిది ఒక క్రొత్త ఆయుధమై పోయింది. ఇంత కాలంగా సేఫ్‌గార్డ్సు అమలు జరపకుండా ప్రతిపక్ష నాయకులు లచ్చన్న నుండి కమ్యూనిస్టు పార్టీ నాయకుల వరకు అనేక సార్లు హెచ్చరిస్తున్నప్పటికి, ఒక్క తెలంగాణా వాడు లే అనేకసార్లు తెలియజేస్తున్నప్పటికి వెనుకబడిన ప్రాంతాలలో

పెరుగుతున్న నిరుద్యోగ్యం అనేక సందర్భాలలో హెచ్చరిస్తున్నప్పటికి నిర్లక్ష్యం చేసి చీమకుట్టినట్లుగా కూడ కదలకుండా ఉండి ఈ నాడు ఒక్కసారిగా వెల్లుబికి వస్తున్న నిరుద్యోగం వెల్లుబికి వచ్చిన అసంతృప్తి ధోరణిని చూచిన తరువాత పాలకులు ఈనాడైనా దీనిని సవాలుగా ఎంచి అత్యవసర చర్య తీసుకున్నారా ? అంటే లేదు. తీరా కంఠం మీదకు వచ్చిన తరువాత బ్రహ్మానంద రెడ్డిగారు ఈ సంక్షోభం తలాయింతా పూయడానికిగాని కావచ్చు, ఏదైనా కావచ్చు. వారి యొక్క ఉద్దేశాన్ని శంకించవలసిన అవసరంలేదు అనుకోండి— ఇప్పుడైనా ఈ సేఫ్ గార్డ్సు అమలు జరపడం అనే పేరుతో అన్ని పక్షాల చేత ఒక ప్రకటన చేయించారు. వాస్తవంలో ఈ ప్రకటన సేఫ్ గార్డ్సు అమలు పరచాలి అని; భావ సమైక్యత సాధించాలనే ఉద్దేశ్యంతో చేసిన ప్రకటన. ఆ ప్రకటన చేసిన తరువాత ఈ చరిత్ర అంతా కోర్టు చుట్టూ తిరిగిన చరిత్రగానే కనబడుతున్నది. ఈ నాడు బ్రహ్మానంద రెడ్డిగారు ఏమి పనిచేస్తున్నారు అంటే సుప్రీం కోర్టుకు పోయి హైకోర్టుకు పోయి, జగన్మోహన రెడ్డి దగ్గరకు పోయారు. అవతల హిదాయతుల్లా దగ్గరకు పోయారు. ఆ పైన డివిజన్ బెంచ్ దగ్గరకు వెడుతున్నారు తప్ప వాస్తవంలో ఈ నాడు లేవదీసిన ఈ సమస్యలకు, మొత్తం డెవలప్ మెంటు సమస్యలకు తీసుకోవలసిన స్టెప్స్‌కు ముందుకు వేసినట్లు లేదు. నల్గొండ, వరంగల్లు జిల్లా యం, యల్. ఏస్. సమావేశములో ముఖ్యమంత్రిగారు పిలిచినప్పుడు నేను అడిగాను–19 జనవరి నుండి 19 ఫిబ్రవరి వరకు, నాడు 'అఖిలపక్షం ఒప్పందం' ప్రకటనతరువాత, మీరు ఆ ప్రకటనను అనుసరించి తీసుకున్న నిర్దుష్ట చర్యలు ఏమిటి ? అని. దానికి కోర్టు తీర్పులు వారు అడ్డమనిచెబుతున్నారు' కోర్టు తీర్పులు ఉద్యోగాలు విషయంలో అడ్డంవస్తే రావచ్చు ఇక్కడివారిని అక్కడకు పంపించడంలో అడ్డం వస్తే రావచ్చును. అయితే, యీ పద్ధతివలన యీ సమస్య పరిష్కారం అవుతుందని–కమ్యూనిస్టుగా, విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే విశ్వాసంతో రాజకీయ జీవితంలోకి ప్రవేశించిన ఒక విప్లవకారునిగా నేను ఎప్పుడూ నమ్మను. అవసరమైనప్రాజెక్టు, అవసరమైన స్కీమ్సు. అత్యవసరంగా తీసుకొని పెద్దఎత్తున అభివృద్ధిచర్యలుగా తీసుకున్నప్పుడే యీనాడు నాకు యిక్కడ ఏర్పడిన—యీ నాలుగు వేలే కావచ్చు. లేక పది వేలు కావచ్చు—యీ నిరుద్యోగులందరిని భర్తీ చేయగలిగినవిధంగా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పుడే యీ సమస్య పరిష్కారం అవుతుంది. ఇలాంటి కార్యక్రమానికి కనీసం మొట్టమొదటి అడుగుకూడా వేయకుండా, యిలాంటి అభివృద్ధి చర్యలకు ఎలాంటి ఉపక్రమణిక కూడా చెయ్యకుండా, కోర్టులచుట్టు తిరుగుతూ, కోర్టు తీర్పులను అడ్డం పెట్టుకుంటూ యీనాడు బ్రహ్మానంద రెడ్డిగారు బయటపడదలచుకొన్నారు. కాని, అదికూడా వారిని కాపాడజాలదని తెలుసు. అందువలన, యివ్వాళ యేర్పడిన పరిస్థితి ఏమిటి ? ఈనాడు ఏ ఒక్క మేజర్ ప్రాజెక్టూ లేని పరిస్థితి తెలంగాణాలో వున్నది. తరచుగా, అయిదేండ్లకొకసారి కరువుకు గురి అయ్యేపరిస్థితి ఆంధ్రదేశంలో రాయలసీమలో వుంది. అలాగే ఆరేండ్లకొకసారి పెద్దఎత్తున తుఫాను భీభత్సం, లేక మరొక వైపరీత్యం, కరువు పరిస్థితులకు గురి అయ్యే పరిసితి శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రాంతాలలోవున్నది. ఆంధ్ర దేశం

అంటే-బహుశా అత్యధిక ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలు కలిగినటువంటిదని స్పష్టంగా కనబడుతున్నది. ఇటువంటి పరిస్థితులు గత పన్నెండేళ్లుగా కొనసాగడంవలన ఇప్పుడు తెలంగాణా విషయం వచ్చినమాట వాస్తవం. రేపు ఇంతకంటే తీకరంగా, బలీయంగా రాయలసీమ విషయం రాదనే పరిస్థితి ఏమీలేదు ఇదంతా ఎందుకువస్తున్నదంటే—గత పన్నెండేళ్లుగా యీ వెనుకబడిన పరిస్థితిని తొలగించడంలో, ప్రాంతీయ అసమత్వాన్ని తొలగించడంలో కాంగ్రెసు ప్రభుత్వం ఒక్క అడుగుకూడా ముందుకు వేయలేకపోయింది. ప్రణాళికలకు సంబంధించి, కేంద్రం నుండి మనకు రావలసినదానిని సంపాదించడంలో మన ప్రభుత్వం ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యలేకపోయింది. తద్వారా ఒక అవమానకరమైన పరిస్థితిలో ఆంధ్ర 'ప్రదేశాన్ని' దేశం ముందునిలబెట్టింది యీ ప్రభుత్వం అని స్పష్టంగా చెప్పవచ్చు. బ్రహ్మానంద రెడ్డిగారు గత అసంబ్లీ సమావేశంలో ప్రణాళిక విషయం వచ్చినప్పుడు ఆరువందలకోట్లదాకా మనకు వస్తుందని చెబుతూవచ్చారు. కాని, నిన్న మొన్నటి మాటలు వింటూవుంటే, మూడు నాలుగు వందల కోట్లదాకా వుంటుంది అంటున్నారు. తరువాత, నాలుగవ ప్రణాళికలో సగం స్పిల్లోవర్ వర్క్సు అంటున్నారు, అంటే నాలుగు వందల కోట్లువస్తే మూడువందల కోట్లదాకా స్పిల్లోవర్ వర్క్సుకు పోతుంది అంటున్నారు. అందువలన, ఈ సమస్యను ఏ విధంగానూ ఎదుర్కోలేని ఒక విషమ పరిస్థితిలోకి యీ నాడు ఆంధ్ర దేశాన్ని తీసుకువచ్చేశారు. ఈ నాడు వస్తున్న 'పరిస్థితి నిరుద్యోగానికి వ్యతిరేకంగాను, వెనుకబడిన దుస్థితికి వ్యతిరేకంగాను, నిశ్చిత నీటి వసతులు లేక, మొత్తం వ్యవసాయిక సంక్షోభంలోపడిన దుస్థితికి వ్యతిరేకంగానూ వస్తున్న పరిస్థితి. ఈ పరిస్థితి తీరా తమ కంఠంమీదకువచ్చిన తరువాత, దానిని ప్రక్కమార్గం పట్టించారు. దీనిని ప్రక్కమార్గం పట్టించడం చాలా దుర్మార్గం, విపరీతం. ఒకవైపున సేఫ్‌గార్డ్సులాంటివి భావైక్యతను సాధించడానికి సాధనంగా పెట్టుకున్నా, కోర్టు తీర్పులని చెబుతూ దారుణంగా వాటిని ఉల్లంఘిస్తున్న యీ పరిపాలకులే, రెండవ వైపున సమయం వచ్చేటప్పటికి యీ పాలకులే, యీ కాంగ్రెసు పాలకులే తాముకాదు, దీనికి కారణం తాముకాదు అని తప్పుకోవచ్చు; అయితే యీ మంత్రులే, యీ కాంగ్రెసు అధ్యక్షులే, ఉపాధ్యక్షులే యీ నాడు ప్రాంతీయ దురభిమానాన్ని కొంపతగలబడుతుంటే అగ్నికి ఆజ్యంపోసినట్లుగా-ప్రాంతీయ దురభిమానాన్ని రెచ్చగొడుతున్నారు. ఒకవైపున 'ఆంధ్ర గోబాక్' 'తెలంగాణా గోబాక్' అని నినాదాలు లేవదీస్తుండగా, కాంగ్రెసు అధ్యక్షుడు ఏమని ప్రకటన యిచ్చాడు? 'జాగ్రత్త' ఆంధ్ర ప్రజలకు ఓపిక హద్దు మీరిపోతుంది. అని ఒక ప్రాంతం తరఫున హెచ్చరిక చేస్తున్నాడు. వెంటనే, తెలంగాణా వారికి వీరుడుగా, యుగపురుషుడుగా, చాంపియన్‌గా—యింతకాలం నేరస్థుడిగా వున్నటువంటి—ఒక మంత్రి, చాంపియన్‌గా యీ నాడు చలామణీకావడానికి — 'జాగ్రత్త. తెలంగాణా ప్రజలకు ఓపిక తగ్గింది' అని మాట్లాడినవారు ఎవరు? కాంగ్రెసు అధ్యక్షులు

ఆంధ్రుల తరఫున మాట్లాడుతున్నారు. ఒక మంత్రివర్యుడు, ఒక మంత్రి పుంగవుడు...........

జనసంబంధశాఖా మంత్రి (శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ) :—తెలంగాణా వారికి ఓపిక తగ్గిందని నేను ఎక్కడా అనలేదు. లచ్చన్నగారు ఏ విధంగా అయితే అప్పటికప్పుడు తమ పరిస్థితి క్లారిఫై చేయడానికి మీ పర్మిషన్ తీసుకున్నారో, అదేమోస్తారుగా నేనుకూడా క్లారిఫై చేస్తున్నాను. నేను ఎక్కడా తెలంగాణా వారికి ఓపిక తగ్గిందనేమాట అనలేదు.

శ్రీ సి. వి. కె రావు :—గుమ్మడికాయల దొంగ అంటే బుజాలు తడుము కోవడంలాగా వున్నది.

శ్రీ బి. నరసింహారెడ్డి :—తెలంగాణా నిధుల గురించి యింతకాలమూ ఎందుకు పట్టించుకోలేదంటే – మరొక మంత్రివర్యుడు 'సమాధానమిస్తాడూ అనుకోకుండా ఖర్చుయిపోయినవి 60,70 కోట్లు అని. ఆ మంత్రివర్యుడు ఏమీ ఎరగనట్లుగా సమాధానమిస్తున్నాడు. అనుకోకుండా ఖర్చుయిపోయినదట. 70,80 మైళ్ళ స్పీడున పోతున్న లారీ టక్కరయింది. టక్కరెందుకయిందని డ్రైవర్ని అడిగితే-ఒక సెకండు నిద్రపోయినందుకు టక్కరయిందని ఆ డ్రయివర్ చెప్పినట్లుగా— అయిదేళ్లుగా పరిపాలలో వుండి, బాధ్యతకలిగివుండి ఆ మంత్రివర్యుడు తానేమీ ఎరుగనట్లుగా మాట్లాడుతున్నాడు. ప్రజలనుంచి గోళ్లూడగొట్టి వసూలు చేసిన సొమ్ము దుర్వినియోగం ఎ.. కయినది? అంటే, ఆ డ్రైవర్ చెప్పినట్లుగా యీ మంత్రి వర్యుడు, యీ కాంగ్రెసు పరిపాలనలోవున్నయీ పనిముట్టు ప్రజలకువ్యతిరేకంగా. ప్రజలను ఎంత నిర్లక్ష్యంగా చూస్తున్నారో వీరి సమాధానం వలన మనకు అర్థం అవుతుంది, అలాగే తిరా సమయం వచ్చేటప్పటికి, మరొక మంత్రివర్యుడు బయలుదేరాడు. 'చూడండి, రాయలసీమ ప్రాంతం కన్వెన్షన్ అని ఆ మంత్రి బయలుదేరాడు. అయ్యా, యీ విధంగా రాయలసీమ ప్రాంతమని, తెలంగాణా ప్రాంతమని, ఆంధ్ర ప్రాంతమని రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేస్తూ, అందుకు బహాటంగా పనిచేస్తూ, భావైక్యతకు కృషిచేయవలసినది. దానిని బాహాటంగా ఉల్లంఘిస్తూ, రెండవవైపున తెలంగాణావాదులుగాను, ఆంధ్ర వాదులుగాను, రాయలసీమవాదులుగాను బయలుదేరి వారి తరఫున ప్రకటనలు చేస్తూ, మళ్లీ యిక్కడకువచ్చి సమైక్యత కొరకు కృషిచేయాలని మాట్లాడడం వీరికితగదు. వాస్తవంలో యీ పరిస్థితికి వీరికి తుదు తీర్పునిచ్చింది. ఒక మాట వాస్తవం. ఈ ప్రాంతీయ అసమానతత్వం తొలగాలంటే, భావైక్యత రావాలంటే నాడు సుందరయ్య లేవదీసిన 'విశాలాంధ్రలో ప్రజారాజ్యమే' దానికి చక్కనిబాట. ఈ బూర్జువా పరిపాలకులువెనుక వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తారు, వెనుకబడిన ప్రాంతాలను కూడా నిర్లక్ష్యం చేస్తారు. వీరి పరిపాలనలో ప్రజా ఐక్యం అణిగిపోయి, శిథిలమై నాశనం అవుతుంది. అట్లాగే అన్ని ప్రాంతాలూ కూడా వీరి పరిపాలనలో నాశనం అవుతాయనడంలో సందేహమేమీలేదు. దీనికి పరిష్కారం—నాలుగుకోట్ల ఆంధ్రప్రజలు విశాలాంధ్రలో ప్రజారాజ్యాన్ని సాధించడమే. ఈ బూర్జువా, భూస్వామ్య పరిపాలనా ప్రభుత్వం-ఆంధ్రులలో

అంతః కలహాలు లేవదీసిన యీ ప్రజా వ్యతిరేక, పరాన్నభుక్కుల ప్రభుత్వం గద్దె దిగడమే దీనికి తుది తీర్పు. విశాలాంధ్రలో ప్రజారాజ్యమే దీనికి పరిష్కారం—అని చెప్పడమే తప్ప మరొక మార్గంలేదని మనవిజేస్తున్నాను. తమరు పదిసార్లు బెల్ కొట్టారు, యింక కూర్చోక తప్పడం లేదు.

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్‌నగర్) :—అధ్యక్షా, నిన్నటినుంచి యింతవరకు పెద్దలు ఎవరయితే ఈ సభముందు వున్న ప్రతిపాదనపై ప్రసంగాలు చేశారో—సరే, వారి వారి పార్టీ దృక్పథంతో, భావప్రకటన ఎట్లా వున్నప్పటికి, మొత్తంపైన అందరూ కూడా ఆంధ్రప్రదేశ్‌యొక్క సమగ్రతకోసం, తెలుగు ప్రజలందరి మధ్య సద్భావం, సామరస్యం వీటిని నెలకొల్పడానికి, విశేషంగా వెనుకబడిన ప్రాంతాలయొక్క అభివృద్ధికోసం, అంతేగాకుండా యీనాడు ఒక తక్షణ సమస్యగా మన అందరిముందు కనబడుచున్నటువంటి తెలంగాణా సమస్యను పరిష్కరించడంకోసం అందరూ కూడా వారియొక్క ఆవేదనను చక్కగా, విపులంగా వ్యక్తీకరించారని నేను అభిప్రాయపడుతున్నాను. అందుకు వారందరికీ కూడా అభినందనలు తెలుపుతున్నాను. ప్రతి ఒక్కరంకూడా తెలుగు ప్రజలందరియొక్క ఏకీకరణకు సంబంధించిన సమస్య గురించి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి అందరంకూడా ఒకే అభిప్రాయంలో ఉన్నామనేది నా విశ్వాసం. దురదృష్టవశాత్తు గత రెండు మాసాలుగా జరిగిన సంఘటనలు, మన కళ్ళముందు జరిగిన సంఘటనలన్నీకూడా మనందరికీకూడా చాలా బాధను కలిగించాయి. తెలుగు జాతియొక్క ప్రతిష్ఠకే అవమానకరమైన విధంగా పరిగణించాయి అంతేకాదు, పరస్పరంగా సోదరులమధ్య అవిశ్వాసాన్ని కలుగజేయడానికి కారణమైనాయి. మానవతా దృక్పథం మృగ్యమైపోయి పైశాచిక కృత్యాలు విలయతాండవం చేసినందుకు మనందరంకూడా బాధపడుతున్నాము. బాధితులకు మన సంతాపాన్ని తెలుపడమే కాకుండా ఆ బాధితులకు సహాయ-సహకార కార్యక్రమాలు చేయవలసివుంటే అందరూకూడా తప్పకుండా చేయవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను. ఈ సమస్యలు మనముందు ఉన్నపుడు—యీ ఉద్యమాల స్వభావంపట్ల నాకు కొన్ని అభిప్రాయాలు వున్నాయి. ఈ దేశానికి స్వాతంత్ర్యం సంపాదించుకున్న తరువాత, ఇన్నేళ్ళుగా ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన జరిగిన తరువాత యీనాడు పైకి స్పష్టంగా కనబడుతున్న వికారాలు—ఇవన్నీకూడా ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల విశ్వాసాన్ని ప్రకటించేవిగా వున్నాయా అనేది ఒక ప్రధాన సమస్యగా ఎదురవుతోంది. అనేక ఉద్యమాలు జరిగాయి. యాంటి-హిందీ యాజిటేషను జరిగింది, ఉక్కుఫ్యాక్టరీపైన యాజిటేషను జరిగింది, కరువుకాటకాల సమస్యలపైన, భూమిశిస్తు రద్దుసమస్యపైన యాజిటేషనులు జరిగాయి. అట్లాగే తెలంగాణా సమస్యలపట్లకూడా ఒక యాజిటేషను ప్రారంభమైంది. అన్ని యాజిటేషనులలోకూడా బజారులలో కనపడే ప్రభుత్వ ఆస్థులుగాని, ప్రయివేటు ఆస్థులుగాని దగ్ధం చేయడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ప్రోత్సాహం కలగడం—దురదృష్టవశాత్తు మనం వీటిని ఉద్యమాలుగా పరిగణించడం అంటూ ఒకటి అలవాటుగా వచ్చిందేమో అని నేననుకుంటున్నాను. ఈ 20 సంవత్సరాల కాలంలోనూ ఒక్క ఆంధ్రరాష్ట్రం

లోనే కాదు దేశం మొత్తంమైనకూడా ఎక్కడ ఏ సంఘటన జరిగినా ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలోవున్నా ఒక సెన్సాఫ్ అర్జన్సీని తెలపాలనుకుంటే ఇటువంటి చర్యలు చేస్తేనే ఆ అర్జన్సీ ప్రభుత్వానికి తెలుస్తుందనే సైకాలజీకూడ ఒకప్రక్క వుండటం చాలా దురదృష్టకరమని నేను భావిస్తున్నాను విత్తు ఒకటి వేసి, చెట్టు మరొకటి మొలవాలని మనం ఆశించేదానివల్ల కలిగే ఫలితాలు ఎప్పుడూకూడ నిరుత్సాహకరంగా, నిరాశాజనకంగానూ వుంటాయి అందువల్ల, యీ దేశంలో బాధ్యత గలిగిన రాజకీయపక్షాలన్నీకూడా ప్రధానమైన యీ సమస్యలపట్ల వారి వారి పార్టీ స్వభావాలతో ఎక్కువ ప్రాధాన్యాన్ని ఉంచవలసిన అవసరం వున్నది. తెలంగాణాలోగాని, కోస్తాజిల్లా ప్రాంతాలలోగాని, రాయలసీమ ప్రాంతములో గాని యీ రెండు మాసాలూ యీ ఉద్యమంయొక్క స్వభావం, తీరుతెన్నులు చూచినప్పుడు స్పష్టంగా కనబడేది ఏమంటే—రాజకీయ పార్టీల ప్రమేయం. ఎట్టి తోడ్పాటు లేదు దీనికి. లేనప్పుడు, ఇది ఉద్యమంగా గుర్తింపబడి ఇంత ఆందోళన జరుగుతున్నప్పుడు దీనిని అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది అనేది ప్రధానంగా ఎదురు అవుతోంది. నామట్టుకు నా అభిప్రాయం ఏమంటే రాజకీయపక్షాలుగా మిగతా ప్రతిపక్షాల విషయం అట్లాపెట్టి అధికారంలో ఉన్న కాంగ్రెసు పక్షంతో సహా—విశేషంగా కాంగ్రెసుకు ఎక్కువ బాధ్యత ఉన్నదికాబట్టి—విధులనుంచి రాజకీయ పార్టీల వైఫల్యంకూడా రుజువు అవుతున్నదా అనేదికూడ గమనించక తప్పదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యీ సమాజంయొక్క డెస్టినీకి గమనాన్ని నడిపే బాధ్యత రాజకీయ పార్టీలపైన ఉన్నదా లేకపోతే రాజకీయ పార్టీలను మినహాయించి విద్యార్థులపైనగాని, సర్వీసెస్ ఆర్గనైజేషన్సుపైనగాని, ఇతర సోషల్ ఆర్గనైజేషన్సుపైనగాని, అట్టి ఆర్గనైజేషన్సులో వుండేవారిపైన ఉన్నదా అనేది ప్రధాన సమస్య. నాకు సంబంధించినంతవరకూ ఒక స్పష్టమైన అభిప్రాయంలో ఉన్నాను. ఈ దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థలో యీ గతిని నిర్ణయించవలసిన బాధ్యత ఎప్పుడైనాసరే రాజకీయ పక్షాలపైపు ఉండవలసిందే కాని. ఒకవేళ యింకొక మార్గంలో పోయినప్పుడు దానిని సరిదిద్దుకోక పోయినట్లయితే అది ప్రజాస్వామిక వ్యవస్థకే ముప్పు. అది యీనాడు దాదాపు వాటిల్లింది, ముందు దీని మనుగడకూడ మృగ్యమైపోతుందని బాధతో నేను యీ అభిప్రాయం వ్యక్తపరుస్తున్నాను. దేశం మొత్తంలో వుండే రాజకీయపక్షాలు, ముఖ్యంగా ఆంధ్రదేశంలో వుండే రాజకీయ పక్షాలన్నీకూడా యీ సమస్యపట్ల వారి వారి దృక్పథంతో మౌలికంగా అందరం కలిసి ప్రజలను ఎడ్యుకేటు చేయాలి. డెమొక్రసీలో వివిధవర్గాల అవలంబించవలసిన బాధ్యతల గురించి ఒక స్పష్టమైన కార్యక్రమాన్ని తీసుకోవలసిన అవసరం ఉందని నా అభిప్రాయం. తెలంగాణా సమస్యలపట్ల మాట్లాడేవారు తెలంగాణాలో యీ 12 సం. ల నుంచి కూడా మాటికి మారుపాళ్ళు ఏమీ జరగలేదని చెప్పేవారు వున్నారు. సర్వ సాధారణంగా ఏర్పడిన అభిప్రాయం ఏమింటే—మాటికి మారుపాళ్ళు ఏమీ జరగలేదు అని, ఆ ప్రాంతాన్ని బొత్తిగానే నిర్లక్ష్యం చేశారు అని. ఆంధ్ర దేశంలో అన్ని ప్రాంతాలలో వెనుకబడిన ప్రాంతాలపట్ల ఏదైతే నిర్లక్ష్యం చూపబడిందని పక్షాలందరూ వారి వారి ప్రసంగాలలో వెలిబుచ్చుతున్నారో అట్లాగే

తెలంగాణాలో కూడా అటువంటి నిర్లక్ష్యమే చూపబడిందని మనం స్వీకరించడంలో మనం తెలుగుజాతికి, ఆంధ్రదేశానికి న్యాయం చేసినవారమవుతామని నేను భావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలంగాణా రక్షణలు అంటూ ఒక ఒప్పందం ఉన్నప్పుడు దానికి అనుసరణీయంగా నిర్వహింపబడిన కార్యక్రమాలు అసలు బొత్తిగా నిర్వహింపబడలేదు అనడంలో పస లేదని మనవిచేస్తున్నాను. వాటిపట్ల శ్రద్ధచూపి ప్రతి సంవత్సరం ఒక రెవ్యూ పెట్టుకొని ఏ మేరకు ఖచ్చితంగా అమలు జరిగింది, ఎంత జరగలేదు, జరగకపోతే వెంటనే అమలుజరిపే కార్యక్రమానికి శ్రద్ధ చూపబడలేదు అనేమట్టుకు సత్యం. ఇదే విషయం ప్రభుత్వం ఒప్పుకుంటే ప్రభుత్వమే ఒప్పుకుందికదా, ప్రభుత్వంవారే ఒప్పుకున్నారు కాబట్టి యీ తప్పుఅంతా యీ అభాండమంతా నూటికి నూరుపాళ్లూ ప్రభుత్వంమీద వేస్తే సరిపోతుందని అనుకోవడం సరికాదని మనవి చేస్తున్నాను. ఏ బాధ్యతాయుతమైన ప్రభుత్వం అయినా ప్రజా ప్రతినిధులు ఆందోళన చేసిగాని, శాసనసభల ద్వారా గాని ప్రధానమైన సమస్యలగురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు వారు ఎక్కడ లోపం జరిగిందో దానిని గ్రహించి సరిచేసుకొని, పరిష్కారం చేయడానికి పూనుకోనడం అసలు ఉద్దేశం. ఈనాడు మన ప్రభుత్వం అదే చేసిందని నా విశ్వాసం. రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు తెలంగాణా సర్‌ప్లసులు గురించి కొన్ని లెక్కలు తేల్చారు. అది సెక్యూరిటీలతో కలిపి 42 కోట్లు వరకు వచ్చింది. దానిని మూడవ ప్రణాళికలో ఖర్చు చేస్తామని అన్నారు. దానిని ఖర్చు పెట్టే కార్యక్రమం కూడా తీసుకోబడింది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి బుద్ధిపూర్వకంగా నూటికి నూరు పాళ్ళు ప్రభుత్వంలో ఉన్న వారు కావాలని తెలంగాణా ప్రాంతానికి అన్యాయం చేస్తారని ఎవరైనా చెబితే అటువంటి వారి వాదనలు అంగీకరించడానికి నేను సిద్ధంగా లేను. కొన్ని అవసరాల్ని బట్టి చేసినవి. కొన్ని ఆయా శాఖలలో అధికారం కలిగిన వారు పక్షపాతబుద్ధితో వ్యవహరించిన కారణంగా పబ్లిక్ ఎంప్లాయిమెంటు ఆక్టును ఉల్లంఘించి చేసిన చర్యలున్నాయి. ఒకటిన్నర సంవత్సరాలుగా ఈ సమస్యలన్నీ రీజనియల్ కమిటీ పెద్దలు ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్లడం, ఈ సమస్యల పట్ల బ్రహ్మానందరెడ్డిగారు సానుభూతితో చూచి అటువంటి అనుమానాలు లేకుండా చేయవలసిన అవసరం ఉందని దీనిని ఎట్లాగైనా పరిష్కారం చేయాలని పట్టుదలతో పదేపదే మమ్మల్ని కలుసుకోవడం, మేము చెప్పడం జరిగింది. ముల్కీ ఖాళీలలో పని చేస్తున్న నాన్ ముల్కీలను మూడు మాసాలలో పంపి వేయాలని నిర్ణయం చేయడం జరిగింది. సేఫ్‌గార్డుల విషయంలో మరొక ఐదుసంవత్సరాలు పొడిగిస్తేనే రక్షణ ఉంటుందని రీజనియల్ కమిటీ అభిప్రాయం వ్యక్తీకరించిన మీదట ఆ విధంగా పొడిగించాలనే రిప్రజెంటేషను ఇండియా గవర్నమెంటుకు చేశారు. మూడవ ప్రణాళిక అంతంవరకు లెక్కలు తేలినవి. 30 కోట్లు 54 లక్షలు ఉన్నాయని వారు అంగీకరించడం కూడా జరిగింది. గవర్నరు ప్రసంగంలో కూడా చెప్పడం జరిగింది. ఇంకా పరిష్కారం కావలసిన సమస్యలపట్ల చర్చలు జరుగుతున్నాయి. నవంబరు నెలను నుంచి పరిష్కార మార్గాలు కనుక్కోవడం జరుగుతోంది. ఆందోళన ఏదైతే ప్రారంభమైనదో అది న్యాయంగా ప్రారంభం కావలసిన అవసరం లేకుండా,

ప్రభుత్వం కార్యక్రమాలు తీసుకుంటూనే ఉంది. ఆందోళన ఉద్దేశం ఏదైతే ఉందో దానిని ప్రభుత్వం గుర్తించింది. ఆ సెన్స్ ఆఫ్ అర్జన్సీ ప్రభుత్వం గుర్తించింది. అందరూ కూర్చుని జనవరి 19వ తారీఖున ఒక అగ్రిమెంటు ఎంటర్ ఐనారు. తరువాత దానికి అనుగుణంగా ప్రభుత్వం ఫిబ్రవరి 28 వ తారీఖు లోగానే ఈ వ్యవహారాలన్ని జరిగిపోవాలని చెప్పే మాట సెన్సు ఆఫ్ అర్జన్సీ రుజువు చేస్తున్నదే కాని ప్రభుత్వం నిర్లక్ష్యం కాని వాయిదా వేయాలని కాని వేరే విధంగా వ్యక్తపరుస్తుందని నేను భావించడంలేదు. లెక్కలకు సంబంధించినంతవరకు లలిత్ గారిని 28వ తారీఖులోపునే ఇవ్వాలని చెప్పిన మీదట లెక్కలు తేల్చడానికి అనువుగా కొంత సమయం అడిగారు. సర్వీసెస్ కు సంబంధించి వివిధ శాఖల అధిపతులతో చర్చలు జరిపి ప్రభుత్వం మొన్ననే ఒక నిర్ణయం తీసుకున్నారు. ఎస్. ఆర్. సి. ఆక్టుకు అనుగుణంగా అధికారయుతమైన వాడికి అప్పగిస్తే బాగుంటుందని ప్రభుత్వం ఒక అభిప్రాయం తీసుకుని అది కూడా తమరు పరిష్కారం చేయాలని ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యక్తం చేసినది. ఇది కూడా సెన్సు ఆఫ్ అర్జన్సీని గుర్తించి చేసినదే. ఇటువంటి పరిస్థితులలో వీటి పట్ల అనుమానాలు పెట్టుకోడం, చెడిపోయిన వాతావరణంలో అనుమానాలు వ్యాపింపచేయడంవల్ల మనం తెలుగు జాతికి న్యాయం చేసిన వారం అవుతామా అని అడుగుతున్నాను. ఈ లోపాలన్నిటికి అధికారంలో ఉంది కాబట్టి ప్రభుత్వానిదే బాధ్యత అంటే నేను కాదనను. కాంగ్రెసు ప్రభుత్వానిది బాధ్యత ఉంది. కాని ఈనాడు గడచిన లోపాలు దృష్టిలోనికి తెచ్చినప్పుడు వాటిని సత్వరం పరిష్కారం చేయడానికి ప్రభుత్వం పూనుకున్నప్పుడు ప్రభుత్వం చేసే కృషిని అడుగడుగునా నిముష నిముషాన శంకించడం కంటే ఈ అనుమానాలు పోగొట్టే పరిస్థితులకు అనువుగా వాతావరణం ఏర్పడేట్లు చూడవలసిన బాధ్యత శాసనసభ్యులందరిపైన ఉంది. మొత్తం ఈ ఆందోళనను అంతను మనం పరికించి చూస్తే దీనిని బట్టి మన సమాజము, రాజకీయ పార్టీలు, ప్రభుత్వం ప్రధానంగా గుర్తించవలసిన విషయాలు, నేర్చుకోవలసిన విషయాలు కళ్లకు కట్టినట్లు కనబడతాయి. ఒకటి, అధికారం నిర్వహించే పార్టీ కట్టుదిట్టంగా క్రమశిక్షణాయుతంగా నిర్వహించవలసిన అవసరాన్ని గుర్తింపచేస్తున్నది. వివిధ రాజకీయ పార్టీలు కూడా ఈ అవసరాన్ని గుర్తించవలసిన పరిస్థితి ఉంది దుంగ వేసుకుని ఏరు దాటుదామనే పద్ధతిలో కాకుండా సమాజంలోని అన్ని రకాల అసమానతలు తగ్గించడానికి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి బక్క వారికి మేలు చేయడానికి సోషలిస్టు ఆర్థిక వ్యవస్థను పునాదిగా చేసుకుని స్పష్టమైన ఆర్థిక విధానాలు రూపొందించి ఈ సమస్యల పరిష్కారం తేల్చుకోవాలి తప్ప మరొక మార్గం లేదు. ఈ ఉద్యోగాల విషయంలో అసంతృప్తి పోయినంత మాత్రంచేత ప్రజలలో ఉండే అసంతృప్తి పోతుందని నేను అనుకోను దీనికి మూలం సోషలిస్టు సమాజ స్థాపనకు అనువైన ఆర్థిక విధానం ఆధారంగా చేసుకుని మన కార్యక్రమాలు రూపొందించుకోవాలి. పేదవానికి ధనవంతునికి మధ్య ఉండే అంతరం పెరిగిపోతోంది. దానిని తగ్గించాలి వారిరువురిని దగ్గరకు తీసుకురావాలి. అందుకు కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవసరం ఉంది. తెలుగు జాతి మధ్య అనుమానా

లకు కారణమైన ఈ ఆందోళన, పర్యవసానం సర్వీసెస్ మూలంగా వచ్చిందని అనుకున్నప్పుడు మరీ దుఃఖకారణం అవుతుంది. ప్రభుత్వ యంత్రాంగం ఒక డిసిప్లిన్డు మెషినరీ మాదిరి ఉండేట్లు స్టాండర్డులు రూపొందించుకోవడంలో గతంలో ఏమి చేసినా ఇప్పుడు తీవ్రంగా ఆలోచించి సరియైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ప్రసంగాన్ని ముగించబోయేముందు మరొక విషయాన్ని చెప్పదలచుకున్నాను. ఈనాడు తెలుగు జాతి మొత్తానికి తీవ్రమైన ఆందోళనకరమైన సమస్యలు పరిష్కారం చేసే యత్నంలో ఉన్నాము. తెలుగు జాతి భవిష్యత్తును దృక్పథంలో పెట్టుకున్నప్పుడు ఎవరు ఏ విధంగా అభిప్రాయాలు ప్రకటించినా ఆంధ్రదేశం సమగ్రతను కాపాడాలి. తెలుగు ప్రజలందరు అన్నదమ్ములవలె మెలగవలె. సామరస్యం పెరగవలె. వెనుకబడిన ప్రాంతాలు బాగుపడవలె. మరొక అభిప్రాయంతో కాంగ్రెసు పార్టీలో ఎవరో ఏదో చేస్తున్నారని అనడం సరియైనది కాదు. సమాజంలో అసంతృప్తి అనేది కాంగ్రెసు పార్టీలోను, మిగతా పార్టీలలో మాత్రమే ఉండదు. జనం అంతలోను ఉంటుంది. గత మూడు సంవత్సరాలుగా పెట్టుబడి మృగ్యమైనందువల్ల నిరుద్యోగసమస్య, మిగతా రకాలైన అసంతృప్తుల పర్యవసానమే ఇదంతా. ఈ సమస్యలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూచి ఇది మంచి, ఇది మంచిగా లేదు అని న్యాయంగా బాధ్యత తీసుకుని చెప్పే తాకత్ సమాజంలో లోపించిన పరిస్థితి చూస్తున్నాము. ఇది ముదరక ముందే పరిష్కారం కనుక్కోవలసిన అవసరం ఉంది. బ్రహ్మానందరెడ్డి గారు కాని మరొకరు కాని కాంగ్రెసు పార్టీకి శాశ్వతంగా ఉంచాలని అభిప్రాయం ఉన్నా అది కుదిరేదికాదు కాని అవకాశం ఉన్నప్పుడు చరిత్రలో కాంగ్రెసు పార్టీ హయాంలో స్పష్టమైన పునాదులు వేయగలిగారని ఖ్యాతి కలిగి ఆంధ్రదేశానికే కాకుండా మొత్తంభారత దేశానికి ఆదర్శప్రాయంగా ఉండేట్లు చూడవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :— అధ్యక్షా, నేడు ఒక తీవ్రమైన ఆందోళనకర పరిస్థితులలో చర్చలు జరుగుతున్నవని ఏమకు తెలుసును. ముఖ్యంగా ఈ చర్చలు జరుగుతున్నప్పుడు దీనికి కారణాలు, ఈ ఉద్యమ స్వరూపం ఏమిటని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మొదలు ఈ ఉద్యమ స్వరూపాన్ని కొద్దిగా నేను మనవిచేయదలచుకున్నాను. ఇది స్పాంటేనియస్ ఎమోషన్స్ ఆఫ్ పీపుల్ అని అందరూ గ్రహించుకోవాలి. అయితే యిన్ని రోజులుగా ఈ ఉద్యమం ఏవిధముగా నడుస్తున్నదని కాస్త మనం అర్థంచేసుకోవలసిన పరిస్థితి ఉంది. సుమారు రెండు మాసాల నుంచి నిర్దిష్టంగా చాలా డిటర్మినేషన్‌తో ఉద్యమం నడుస్తున్నది. ఈ ఉద్యమం యొక్క పట్టుదల ఎంత ఉందో అర్థంచేకోవలసిన అవసరం ఉంది. మనం చాలా ఉద్యమాలు చూశాము. తాత్కాలికమైన ఉద్రేకాలతో స్థానికమైన సమస్యల గురించి అప్పుడప్పుడు వచ్చిన ఉద్యమం రెండు మూడు రోజులలో నీరు కారిపోవడం చూశాము. కాని ఈ ఉద్యమం రెండు మాసాలు జరిగినా ప్రభుత్వం పట్టుదలతో ఈ ఉద్యమాన్ని తగ్గించడానికి డైవర్టుచేయడానికి ఎంతప్రయత్నం చేసినప్పటికి తగ్గలేదంటే ఎంత బలమైనదో అర్థంచేసుకోవాలి.

శ్రీ సి. వి. కె. రావు :— ఈ ఉద్యమం అంటే వివరిస్తారా ?

శ్రీ జి. పురుషోత్తమరావు :— ఈ ఉద్యమం స్వరూపం ఏమిటో సి. వి. కె. రావుగారు అడిగారు. నేను మనవిచేస్తాను. రాజకీయపార్టీలు దీని వెనుక ఏమీ లేదు. తెలంగాణా వరకు కొన్ని పరిమితమైన మాటలు చెప్పిన తరువాత వివరాలలోకి పోతాను. రాజకీయపార్టీలు దీని వెనుక ఏమీ లేవు. కాంగ్రెసు పార్టీ దీని వెనుక ఉంది. డిస్‌గ్రంటిల్డ్ సోల్జర్సు ఉన్నారు అని చెప్పడం ప్రజల ఎదుట గొప్పలు చెప్పుకోవడమే అవుతుంది గాని దీనికి నైతికంగా గాని ఆర్థికంగా గాని ఒక నయా పైసా యివ్వలేదని అర్థం చేసుకోవలసినదిగా కోరుతున్నాను. అయితే యిన్ని రోజులుగా ఈ ఉద్యమం జరగడానికి గల కారణాలను ఆలోచించు చున్నప్పుడు రాజకీయపార్టీలు దీని వెనుక లేకుండా ఏదో ఒక ప్రాంతానికి ఉద్యమాన్ని కైవస్టు చేయడానికి గాని ఉద్యమం తగ్గించడానికి గాని సమైక్యతకు భంగం కలుగుతున్నదని చెప్పినప్పుడు గాని రాజకీయపార్టీల నైతిక విలువల గురించి వారియందు ప్రజలకు విశ్వాసం ఎందుకు కోల్పోయింది ఆ పరిస్థితులను అర్థం చేసుకోడానికి చాలా ప్రయత్నం చేయాలి. ఈ విషయాన్ని అర్థంచేసుకోడానికి ప్రయత్నించినప్పుడు రాజకీయ, ఆర్థిక సామాజిక పరిస్థితులలో ఉద్యమ స్వరూపాన్ని ప్రజల అభిప్రాయాన్ని ఆలోచనను అర్థంచేసుకోవలసిన అవసరం ఉంది. రాజకీయపార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన పరిస్థితులను కాంగ్రెసు పార్టీలో ప్రారంభంచేసి పొలిటికల్ ఎనాలిసిస్ మనవి చేయదలచు కున్నాను. అధ్యక్షా, మనం 12 సంవత్సరాల పాలనలో కాంగ్రెసుపార్టీ ఒక ముఖ్యమైన, కీలకమైన పార్టీగా ఈ రాష్ట్రంలో ఉన్న మాట మనం గుర్తించిన విషయమే. అంతే కాకుండా ప్రభుత్వ యంత్రాన్ని నడుపుతున్న పార్టీ కాంగ్రెసు పార్టీ కాబట్టి కాంగ్రెసుపార్టీని పరిశీలన చేస్తున్నప్పుడు ప్రభుత్వ యంత్రాంగం గురించి కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఒక రాజకీయ మేధావి ఏమన్నాడంటే "Bureacracy must not be the mistress of the Government or State. It must be subordinate to the State policy Unfortunately what we are seeing to day is, it is mischievous mistress of the State" అధ్యక్షా, నేను యింతాకే మనవి చేశాను. ప్రభుత్వం నడుపుతున్నటువంటి పాలకుల యొక్క పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఆలోచించవలసిన అవసరం ఉంది. 12 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో ప్రభుత్వ యంత్రాంగాన్ని స్వప్రయోజనాలకు తమ వ్యక్తిగత అవసరాలకొరకు రాజకీయ పదవులకు ప్రాకులాడేకొరకు అధికారాన్ని అధికారులను సంపూర్ణంగా వినియోగించుకున్న విషయం ఆర్థికంగా అడుగడుగునా కనిపిస్తున్నది. అయితే అధికారులు కేవలం ముఖ్యమంత్రి, మంత్రులు నాలుగు మొహర్బానీ మాటలు చెప్పి ఏమి చేసినా చెల్లుతుందనే భావం గ్రామంలో చూస్తున్న పరిస్థితివలన అర్థం అవుతున్నది. అధ్యక్షా, నేను మొదలు మనవిచేశాను అంతవరకు రాజకీయంగా పరిశీలించినప్పుడు 12 సంవత్సరాల రాజకీయ చరిత్ర ఆలోచించినప్పుడు కాంగ్రెసుపార్టీలో రాజకీయనాయకత్వం లేదు, లేకపోతే నీకెందుకని అడగవచ్చు. అడుగడుగునా ప్రమాణం పైన ప్రజల బ్రతుకు తెరువు పైన పారి

యింటర్ప్రియరెన్సు పడుతున్నది. వారి నాయకుల పాలటిక్సు ఎంతవరకు పోయిందంటే ప్రతిపక్షాన్ని కరెప్ట్ చేసేవరకు ప్రభుత్వ పాలకులు సాహసించ గలుగుతున్నారని నేను వాస్తవంగా బాధపడుతూ హృదయపూర్వకంగా విశ్వసిస్తూ చెపుతున్నాను. నేను వివరాలలోకి పోదలచుకోలేను. నేను మొదలే మనవిచేశాను. తెలంగాణాలో జరుగుతున్న అలజడిగురించి మాట్లాడదలచు కున్నాను. 1956 ఆంధ్రప్రాంతంలో తెలంగాణా ప్రాంతం కలవాలనుకున్నప్పుడు సిద్ధాంతాలు ఎన్ని ఏ విధముగా చిత్రీకరించదలచుకున్నా తెలంగాణా ప్రాంతం వెనుకబడి ఉంది ఆంధ్ర ప్రాంతంలో కలసినట్లయితే ఆ ప్రాంతానికి అన్యాయం జరుగుతుంది. అభివృద్ధి జరగదు అని ఆనాటి ప్రజల యొక్క అభిప్రాయం అది. కొంతమంది అభిప్రాయం చెప్పకపోవచ్చు. ఆనాడు ఉద్యమం జరిగిన మాట నిజం. ఆ ఉద్యమానికి ఏ పేరు పెట్టినప్పటికి వారు చెప్పిన కారణాలు మాత్రం నిజం ఈ నాటి పరిస్థితులు నిరూపించినవి. ఆర్థిక సమస్యలు వచ్చినప్పుడు విభిన్న రంగాలలో ఉన్న ప్రజలు ఈ సమస్యపైన యిన్ఫ్లుయన్సు అవుతున్నారని ఆలోచించాలి. ఇది కేవలం సర్వీసెస్ .......

శ్రీ కె. బుచ్చిరాయుడు :—ఒక ప్రాంతం మరొక ప్రాంతంలో కలిసినప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధికి నష్టం అవుతుందని ప్రపంచంలో అన్ని దేశాల చరిత్రనుంచి పురుషోత్తమరావుగారు క్లారిఫై చేయగలరా?

శ్రీ టి. పురుషోత్తమరావు :— మిత్రులు బుచ్చిరాయుడుగారు చెప్పిన ఆలోచనలో చెప్పాలంటే మౌలికమైన చర్చలలోకి పోవాలంటే ఎక్కువ కాలం పడుతుంది. తెలంగాణా సమస్యవరకే పరిమితమై సీరిస్ ఆఫ్ ఫ్యాక్ట్సు చెబుతున్నాను. కొంతమంది ఆంధ్రలో కలిస్తే న్యాయం అవుతుందని చెప్పారు. అయితే ఆర్థిక సమస్య గురించి విభిన్న రాజకీయాల యిన్ఫ్లుయన్సు పడుతున్నప్పుడు ఉద్యోగస్తులగురించి సర్వీసెస్ గురించి ఈ రెండు విషయాల గురించిన మాట అయితే యింత తీవ్రమయిన ఆందోళన ప్రజలలో రాకపోయేది. ముఖ్యంగా రైతులలో కూడా కల్లోలం కలిగింది. ఈ పరిస్థితి గురించి 1955లో ఫజుల్ ఆలీ కమీషన్ రిపోర్టులో ఆంధ్రలో తెలంగాణా కలియడం గురించి తెలంగాణా ప్రజల అభిప్రాయం గురించి వారు వ్రాసిన అంశం చదివి వినిపిస్తాను.

Fazil Ali Commission report' 1955:

"The real fear of the people of the Telangana is that if they join Andhra they will be unequally placed in relation to the people of the Andhra and in the partnership the major partner will derive all the advantages immediately, while Telangana itself may be converted into a colony of the enterprising coastal Andhras"

ఇది ఆ నాడు ప్రజలలోవున్న భావన. వాస్తవముగా చరిత్రలో ఈనాడు జరిగింది. ఈ కారణాలను పురస్కరించుకొని ఈ భయాలను తీర్చగలుగుతాము. భయపడవలసిన అవసరము లేదు. సమైక్యముగా బ్రతుకుదామని చెప్పారు. దీనికొరకు తెలంగాణా రక్షణలకోసం Gentlmen's agreement జరిగింది. దాని ప్రకారము sale of lands రీజినల్ కమిటీ పరిమితిలో పెట్టారు. కాని జరిగింది ఏమిటి? ఈ విధంగా ప్రజల హృదయాలలో తీవ్రమైన భావన వచ్చినది. మంచి

పరిస్థితులలో వున్నవారితో పెట్టుకోలేక ఇబ్బంది పడుతూవుంటే ఏ సిద్ధాంతాలు ఆపాదిస్తే, అవి ఖచ్చితముగా చెప్పలేకున్నాను. Services surpluses గురించి ఆలోచించండి. 19 వ తేదీన మేము అందరము ముఖ్యమంత్రిగారివద్ద కూర్చున్నప్పుడు Services, Surplus మాత్రమే కాదు. మిగతా సమస్యలున్నవని తెలుసు. ప్రజలలో వున్న భావన పోవాలి అంటే, ప్రభుత్వంమీద విశ్వాసము కలగాలి అంటే ఈ shock treatment పోవాలని మనవి చేస్తున్నాను. ఈ పరిస్థితులలో బాధ్యత ప్రభుత్వానిదే అయినా, మా పార్టీ ఎన్ని నిందలు మోపబడినా బాధ్యతను అంగీకరించుకొని రెండు అంశాలను పరిష్కారం కొరకు ఒప్పుకోవడం జరిగింది. ఫలిత మేమయినది? ఆడిటర్ జనరల్‌ని చూపించినా, కోర్టు అని చెప్పినా కడుపులో కాలేవారికి మంటవలె feelings వున్నవి. 19th accord ని ప్రజలు తిరస్కరించారని ఇప్పుడు వారు చెప్పారు. దానిమీద పలువురు పలురకాలుగా చెబుతున్నారు. తిరస్కరించటంటే ఏమి జరిగినదో సూటిగా చెప్పండి. రాజకీయాలలో వున్నప్పుడు, సిద్ధాంతాల ప్రభావముమీద వున్నప్పుడు మనము తప్పకుండా ఆ line లో ఆలోచించడము మొదట ప్రారంభమవుతుంది. మౌలిక సమస్యలను పరిశీలించడానికి కూర్చుంటే వాస్తవాలను గుర్తించకుండా పరిష్కరించలేమని మనవిచేస్తున్నాను. Services గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. తెలంగాణా ప్రాంతములోవున్న ఖాళీలలో తెలంగాణేతరులను పెట్టకూడదు. తెలంగాణా N.G.O.s పెద్ద పుస్తకాన్ని print చేశారు. ఎన్ని కారణాలు చెప్పినా ఇక్కడ ఉద్యోగాలలో తెలంగాణేతరులను నియమిస్తూపోతే ఏవిధంగా సంతృప్తి కలుగుతుంది? వరంగల్లులో వున్నవారికి హైదరాబాదులో ఉద్యోగము దొరికితే ఏమి అనిపిస్తుంది? తెలంగాణాలోని 9 జిల్లా బస్సు డిపోలలోను Conductors, Drivers, Cleaners ఈ ప్రాంతము వారికి ఇవ్వకుండా, ఏదో కారణాలు చెప్పి ఏ శ్రీకాకుళమో, విశాఖపట్టణము జిల్లావారికో ఇస్తూ— సమైక్యత అని చెప్పుకుంటే చెప్పుకోవచ్చు—వ్యవహారముచేస్తే అది నిజమైన ఆర్థిక సమస్యకాదా! శ్రీకాకుళం డిపోలో కృష్ణాజిల్లా వారికి ఉద్యోగమిస్తే ఈ సమస్య రాదా? ప్రభుత్వములోవున్న పెద్దలు ఆలోచించాలి. ఈ వేళ ప్రత్యేక తెలంగాణా పేరిట convention జరుగుతున్నది. ఆర్థిక, రాజకీయ, సామాజికమైన ప్రభావాలు పడుతున్నవి. Business community పైన పడుతున్నవి. ఒక జిల్లానుంచి Executive Engineer వస్తే అతని వెనుక ఎంతమంది కంట్రాక్టర్లు వస్తున్నారో చూడండి. వారు అంకెలగారడీ ఏ విధంగా చేస్తున్నారో చూడండి. 5, 10 రూ॥ లు పెట్టుబడి పెట్టుకోలేక అప్పులపాలవుతున్నవారిమీద దీని ప్రభావము పడదా! D.S.O. లుగా వచ్చినవారిని చూడండి.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— అధ్యక్షా....

**Mr. Deputy Speaker** :—When you get your turn, you can have your say.

**Dr. T. V. S. Chalapathi Rao** :—Only when the issue is alive, I must say. There is no use of clarifying afterwards, Please permit me to have my say. He is saying that some Executive Engineer is bringing contractors. He says that each Engineer from the Andhra

area is bringing contractors. May I ask in Andhra Districts how many District Collectors are from Telangana region, how many Sub-Judges are from Telangana region? Is the question to be examined from that angle? That is not the correct approach: that is my submission. Out of the 20 District Collectors, 15 Collectors are from Telangana region. Out of 15 Special Secretaries, more than half a dozen are from Telangana region. Why should he overlook that factor and focus attention on a wrong thing?

Mr. Deputy Speaker ;—Would you like to refute each and every statement he has made?

Dr. T. V. S. Chalapathi Rao :—Both sides of the medal must be presented. Presenting only one side of the medal is not a solution to the present impasse.

Mr. Deputy Speaker :—Dr. Rao, you should not give such an opportunity for these feeliges. I would not accept that.

శ్రీ జి. అచ్చన్న :—డాక్టరు చలపతిరావుగారు చెప్పినది వారి పార్టీ నాయకులైన బ్రహ్మానందరెడ్డిగారిని ఒప్పించి ఎంక్వయిరీ పెట్టించమనండి.

శ్రీ టి. పురుషోత్తమరావు:—డాక్టర్ చలపతిరావుగారుచెప్పిన ఎంక్వయిరీకి నాకు అభ్యంతరములేదు. నలుగురు ఉద్యోగులు ఇక్కడివారు ఎక్కువ ఉన్నారా? అక్కడివారు ఎక్కువ వున్నారా అని అడగలేదు. ఒక executive engineer ఒక ప్రాంతము నుంచి వచ్చినపుడు కొంతమంది కంట్రాక్టర్లను తీసుకువచ్చి స్థానికముగా వుండేవారు బ్రతకలేని పరిస్థితి తీసుకొనివస్తే ఏ మిటి పరిస్థితి అని అడుగుతున్నాను. D.S.O కొంతమంది మిల్లర్లను పోటీతీసుకుని వస్తే ఈనాడు వరంగల్లులో 27మిల్లులు బందు అయిన సంగతి చెబుతున్నాను. ఎంక్వైరీ పెట్టండి నేను నిలబడతాను. దానిమీద వచ్చిన శిక్షను అనుభవిస్తాను. ఇదే విధంగా ప్రగతిరంగం లోను జరుగుతున్నది.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—ఒక రాష్ట్రములో వున్న పౌరుడు ఇంకొక ప్రాంతములో బ్రతకడానికి వీలు లేనపుడు విశాలాంధ్ర, తెలుగుప్రజలను అని చెప్పుకొనడము ఎందుకు?

శ్రీ టి. పురుషోత్తమరావు :—సమాజములో వున్న feeling ని ఏవిధంగా పరిశీలించాలి? పెద్దలు నిన్న ఉపన్యాసాలు చాల గంభీరముగా చెప్పారు,

(Mr. Speaker in the Chair)

బాధపడుతూ చెప్పారు. హైదరాబాదులో వున్న ఫ్యూడల్ కమ్యూనిటి పీడించిన పరిస్థితులు చక్కగా వర్ణించారు వాస్తవము. కాదనను. వర్గరాహిత్యములో విశ్వాసమువున్న పెద్దలు మనవి చేశారు. దేశస్వాతంత్ర్యము వచ్చినప్పటినుంచి సోషలిస్టిక్ పాటరన్ ఆఫ్ సొసైటి పేరుమీద కొత్త classes సృష్టించబడినవి. Class of power, class of leadership, class of capitalists. ఇక్కడ బాధపడుతూ చెబుతున్నాను. Class of Officers. ఈ class ఈనాడు ప్రజలను rule చేస్తున్నది. ఈ class ప్రజలను exploit చేస్తున్నది దీనిలో feudal class వచ్చి చేరివుండవచ్చు. Labour class పేరుమీద వచ్చి చేరి వుండవచ్చు. Leadership పేరుమీద వచ్చి చేరి ఉండవచ్చు. ఈ classes ని

ఏ విధంగా తప్పిస్తారో ఆలోచించండి. దీని ఏదో చిన్న ఉద్యమముగా తీసుకుని పత్రికలవల్ల, ఏదో divert చేయడమువల్ల తగ్గదు. ముల్కీ సమస్య తెలంగాణాలో తెలంగాణేతరులకు ఉద్యోగాలు ఇవ్వకూడదు అన్నప్పుడు non-mulkis కి ఏ విధంగా ఉద్యోగాలు ఇవ్వడానికి ఆలోచిస్తున్నారు. దీనిపై ఏ విధంగా చర్య తీసుకొంటారో నిర్దిష్టముగా చెప్పాలి. వరంగల్లులో కాకాని వెంకటరత్నంగారి మేనల్లుడో ఎవరో బంధువు ఒకరు Vehicle Inspector గా non-mulki పేరుతో వున్నారు. ఎంక్వయిరీ చేయించండి. ఇది చెప్పే విషయం నా సమాచారాల ద్వారా వచ్చిన information ని బట్టి చెబుతున్నాను. కాకపోతే కాదని చెప్పండి. రాజకీయముగా, ఆర్థికంగా, సామాజికముగా ఇన్ని విధాల సమాజముమీద influence పడుతున్నప్పుడు ప్రత్యేక తెలంగాణా అనగాలో, ఏమి అనగాలో ముఖ్యమంత్రిగారు సమాధానము చెప్పాలి. ఏ విధంగా పరిష్కారము చేస్తారో సూటిగా సమాధానము చెప్పాలి. ఒక్క services లో ఇట్లా చేస్తాము, అట్లా చేస్తాము అని త్రిప్పడంవల్ల ఇంకా పరిస్థితులు చెడిపోతాయని మనవి చేస్తున్నాను.

(శ్రీ) కాకాని వెంకటరత్నం (గన్నవరం) :—మాకు మేనల్లుడు లేరండి. వారెట్లా అర్థంచేసుకున్నారో.

మిస్టర్ స్పీకర్ :—పురుషోత్తమరావుగారూ అటువంటివారు చాలామంది ఉండవచ్చు. కాకాని వెంకటరత్నంగారి అల్లుడో కాదో వేరే విషయం. సొసయిటీలో ఎవరో ఒకరు సర్టిఫికేటు తీసుకోవచ్చును. మెడికల్ కాలేజీ ఎడ్మిషన్నుకు ఏదో మెడ్యుల్డు కాస్టు అని సీటు తీసుకున్నట్లుగా అలాంటి కేసు లుంటాయి. ఏమి చేస్తాము.

(శ్రీ) జి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ముఖ్యంగా భారత దేశంలో మన రాష్ట్ర పరిస్థితి ఆలోచిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రతి విషయంలో అగ్రగామిగా ముందుకు వస్తున్నది. భారత దేశ ఆర్థిక సిద్ధాంతాలలో అయితేనేమి, ఇతర వ్యవహారాల సందర్భంలో అయితేనేమి మన బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆంధ్ర రాష్ట్రానికి ఒక విశిష్టమయిన స్థానం ఏర్పడింది. అయితే దురదృష్టవశాత్తు ఈ రెండు మూడు మాసాలుగా అవాంఛనీయశక్తుల ప్రభావంవల్లనయితేనేమి, ఇంట్రెస్టెడ్ పార్టీల ప్రభావం వల్లనయితేనేమి తెలుగు మాట్లాడే ప్రజలమధ్య ఒక విధమయిన అగాధం ఏర్పడింది. ఇది తెలుగుజాతికి ఒక మచ్చ అని మనం అనుకోవాలి. అయితే యీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడానికి కారణాలు మనం అర్థంచేసుకోవాలి. 1913 లో (శ్రీ) అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతన మద్రాసు రాష్ట్రంలో ఉన్నా, ఒరిస్సా రాష్ట్రంలో ఉన్నా తెలుగు భాష మాట్లాడే వారందరికీ ఒక రాష్ట్రం కావాలని బయలుదేరింది. పెద్దలయొక్క త్యాగాలవల్ల 1956 లో తెలుగు ప్రజానీకం అంతా ఒక రాష్ట్రం క్రిందకు వచ్చింది. అయితే అప్పటి వాస్తవిక పరిస్థితులు అర్థంచేసుకోవాలి. దురదృష్ట వశాత్తు సర్కారు జిల్లాలని, రాయలసీమ జిల్లాలని, తెలంగాణా జిల్లాలని మూడు ప్రాంతాలుగా ఏర్పడ్డాయి. అప్పటి

ఆర్థిక పరిస్థితి ఆలోచిస్తే అదృష్టమో, దురదృష్టమో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన అభివృద్ధో ఏమోగాని సర్కారు జిల్లాలు ముందుకే ఉన్నాయి. అక్కడక్కడా వెనుకబడిన ప్రాంతాలుకూడా ఉన్నాయనుకోండి. దానికంటె రాయలసీమ ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. రాయలసీమ ప్రాంతం క్షామంతో ఉన్నది. దానికంటె వెనుకబడిన ప్రాంతాలు తెలంగాణా ప్రాంతాలు. యీ మూడు ప్రాంతాలలో విభిన్నమయిన ఆర్థిక పరిస్థితి ఉంది. వాటిని ఆలోచించుకుని మనం సమగ్రమయిన ఆంధ్రప్రదేశ్ ఏర్పడాలంటే కొంతమంది వ్యక్తులు ఆనాడు ప్రత్యేక తెలంగాణా కావాలి, ఆంధ్రరాష్ట్రంలో ప్రజానీకం చదువుకున్నారు. విజ్ఞాన సాంస్కృతిక రంగాలలో బాగా ముందుకు పోతున్నారు. వారితో మనం కలిస్తే మనకు అవకాశాలు కల్గవు అనే అభిప్రాయం ఆనాడు కలిగింది. వారికి కొన్ని హామీలు కూడా ఇచ్చారని మనవిచేస్తున్నాను. ఆ హామీలు ఈ రోజు క్రొత్తగా సృష్టించినవికావు. 1956 జంటిల్‌మన్ ఎగ్రిమెంటు ప్రకారం జనవరి 19 వ తేదీ అగ్రిమెంటు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ జనవరి 19 వ తేదీ అగ్రిమెంటు రాకముందు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణా ప్రాంతంలో 1-2 సంవత్సరాలనుంచి నిరుద్యోగ సమస్య ఎక్కువయింది. కళాశాలలు ఎక్కువయినవి. మధ్యతరగతి వారు కాలేజీలలో చేరి చదువుకున్నారు. కాని ఉద్యోగాలు లేవు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత మనకు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్సు నడపడానికి ట్రయిన్డు హాండ్సు లేరు. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడేసరికి ఇచ్చట పంతులు ఉద్యోగానికి ట్రయినింగు క్వాలిఫికేషను అక్కర లేదు. యఫ్.ఎ. కి ఉద్యోగమే, ఎం.ఎ. కి ఉద్యోగమే, యస్.యస్.యల్.సి. కి ఉద్యోగమే. ట్రయినింగు యిన్‌స్టిట్యూట్సు లేనందువల్ల బి.ఎ పాసయినవానికి డైరక్టుగా డిప్యూటీ తహసీలుదారు ఇచ్చారు. యస్.యస్.యల్.సి. పాసయితే పంతులుపుద్యోగం. హైకోర్టులో ఉద్యోగం ఇచ్చినారు. ఇపుడు హైకోర్టులో ఉద్యోగం కావాలంటే బి.ఎ. కావాలి. సెక్రటేరియట్‌లో ఉద్యోగం కావాలంటే బి.ఎ. కావాలి. ఇటువంటి పరిస్థితులు 1956 ముందు తెలంగాణాలో లేవు. ఇపుడు మనం సిస్టమేటిక్‌గా సర్వీస్ రూల్స్ ప్రిస్క్రయిబ్ చేసుకున్నాము. ట్రయిన్డు కాండిడేట్సు ఉంటేనే ఉద్యోగం, ట్రయినింగు అయినవారు లేకపోతే ఉద్యోగం లేదనివాదం మనం పెట్టాము. అందువలన వారికి కొంతవరకు అసంతృప్తి కలిగింది. ఏమయ్యా. ఆంధ్రప్రదేశ్ ముందు మాకు ఇవి లేవు, ఈ కొత్త సిద్ధాంతం మాకు పెట్టారని.

రెండవ విషయం-సర్‌ప్లస్ ఫండ్సు అంటున్నారు. మా ప్రాంతాలలో నీటికికూడా నోచుకోని ప్రాంతాలున్నాయి. ఫామిన్‌కు గురయిన రాయలసీమ ప్రాంతాలున్నాయి. తెలంగాణా ప్రాంతంలో వెనుకబడిన ప్రాంతాలు రా మెటీరియల్సు లేక భూములు సక్రమమయినవి కాక వెనుకబడినవి కావని మనవి చేస్తున్నాను. వారికి డెవలప్‌మెంటు కాలేదు. ఆ డెవలప్‌మెంటుకోసం ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన పది సంవత్సరాలనుంచి జరిగిన కృషి చూస్తే బ్రహ్మాండమయిన కృషి జరిగిందనడంలో సందేహం లేదు.

ఇంకొక విషయం... ఏదో తెలంగాణా మంత్రులంతా అసమర్థులని, వారేమీ చేయలేకపోతున్నారని అంటున్నారు. దానితో నేను ఏకీభవించడం లేదు. ఎందుకంటె జనవరి 19 వ తేది ఎగ్రిమెంటులో నాన్-ముల్కీలను బయటకు పంపించాలన్నారు. ఆ జి. వో 1968 ఏప్రియల్ 28 వ తేదిన ఇష్యూ చేశారని నేను మనవిచేస్తున్నాను. నవంబరు సెషనులో ముఖ్యమంత్రిగారు యీ అసెంబ్లీలో 20 కోట్ల రూపాయలు కావాలని కమిట్ అయినారు. ఒప్పుకున్నారు కాబట్టి నాన్-ముల్కీలను బయటకు పంపించాలి. యీ సర్‌ప్లస్ ఫండ్సు అన్నీ వచ్చే అయిదు సంవత్సరాలలో తెలంగాణా ప్రాంతాలకు ఖర్చు చేయాలనేది ముఖ్యమయిన పద్ధతి అని 1968 వ సంవత్సరం ఏప్రిల్ లోనే ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే ఒక టయిము లిమిట్ ఫిక్స్ చేశారు. 1968 ఏప్రియులులో జి. వో. ఇచ్చినా కూడా. అవి కోర్టు స్టే వల్లనయితేనేమి, అడ్మినిస్ట్రేషను డిఫికల్టీసువల్లనయితేనేమి ఇంప్లిమెంటు చేయలేదు. కాని ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందంటే నేను ఏకీభవించడంలేదు, అటు రాయలసీమలోను, ఇటు సర్కారుల లోను తెలంగాణా ప్రాంతంలోకూడ ఉన్న వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలనేది అఖిలపక్ష తీర్మానంలో ఉన్న ముఖ్య ఉద్దేశము. అసలు ఈ ట్రబులు రావడానికి కారణాలు కొత్తగూడెం థర్మల్ ప్రాజక్టులో వచ్చిన ఉద్యమమని మనవి చేస్తున్నాను. అయితే తెలంగాణా యన్. జి. వో స్టేటుమెంటులో మనం చూస్తే యల్. డి. సి. ఉద్యోగాలలో నాన్-ముల్కీలలో ఉన్నది ఒక్కడే ఒక్కడు. దానిని గోరంతలు కొండంతలు చేసి స్వార్థ ప్రయోజనాలకు ఈ ఉద్యమం లేవదీశారు కాని మన అన్ని పార్టీలవారు యన్. జి. వో. లు చెప్పేది నమ్మి ప్రచారం చేసి తెలుగు జాతిమీద అగాధం ఏర్పరచడం చాలా అన్యాయమని నేను మనవి చేస్తున్నాను. నిన్న కోటయ్యగారు చెప్పారు—2008 నుంది ఉద్యోగస్థులు ఉన్నారని శ్రీ పి.వి. రాజుగారు అసెంబ్లీలో commit అయ్యారు. 4000 మంది ఉద్యోగస్థులు అని చెప్పారు. ఎక్కడ ఉన్నవి యీ లెక్కలు? నేను direct గా ప్రశ్న వేస్తున్నాను—సర్‌ప్లసెస్ గురించి ఉన్నది. 100 కోట్లు అంటారు. తెలంగాణావారు pimphlet ప్రకటించారు — తెలంగాణాలో హాస్పిటల్సు లేవని. పడకలు లేవని. ఎలక్ట్రిసిటీ లేదని ప్రకటించారు. ఇది ప్రజలను మభ్యపెట్టడానికి interested parties పని చేస్తున్నవని మనవిచేస్తున్నాను. అయితే ప్రత్యేక తెలంగాణా మాకు అక్కరలేదని చెప్పేదానిలో రాజకీయ పక్షాల్లో విభిన్న దృక్పథం ఉన్నా—అన్ని రాజకీయ పక్షాలుకూడ తెలుగు మాట్లాడే ప్రజానీకం ఒకే రాష్ట్రం క్రింద ఉండాలనే కోరిక వ్యక్తం చేసేటప్పుడు. సిన్సియర్‌గా. ప్రయత్నం చేసేటప్పుడు సంతోషించవలసిన విషయమే. ఇటువంటి దృక్పథంతో పార్టీ కార్యకర్తలు, నాయకులు హృదయపూర్వకంగా తెలుగుజాతి సమైక్యత కోసం పనిచేస్తారని మనవిచేస్తున్నాను. ఆంధ్రులకు రక్షణ యివ్వమని అనేదానితో నేను ఏకీభవించుటలేను. తెలంగాణా ఉద్యమంవల్ల ఆంధ్రుల రక్షణలు కోల్పోతున్నామనే వాదముతో నేను ఏకీభవించుటలేదు. నేను గుంటూరుజిల్లా ప్రతినిధిగా మాట్లాడుతున్నాను. తెలంగాణా రక్షణలు కావాలన్నారు, యిచ్చాము. నిన్న లచ్చన్నగారు సూచన

చేశారు—శ్రీబాగ్ ఒడంబడికవల్ల రాయలసీమ నుంచి ముఖ్యమంత్రి వస్తే ఏదో నరిపోయింది కాబట్టి తెలంగాణా వారికి ముఖ్య మంత్రి పదవి యిస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు—దానితో నేను ఏకీభవించుట లేదు. 1937 లో శ్రీబాగ్ ఒడంబడిక జరిగింది. 1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. ఏర్పడినప్పుడు రాయలసీమ ప్రజానీకం ఎప్పుడూ వారికి రక్షణలు కావాలని కోరలేదు. 52 లో వాంఛూ కమిషన్ వచ్చినప్పుడు కూడ వారు కోరలేదు. అప్పుడు సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రి కాదు. కనుక శ్రీబాగ్ ఒడంబడికకు, తెలంగాణా ఒప్పందానికి సామ్యంచూపి తెలంగాణా వారికి ముఖ్యమంత్రి యివ్వాలనే భావనతో నేను ఏకీభవించుటలేదు. అది మంచిపద్ధతి కాదు అని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెసు గత 12 ఏండ్ల పరిపాలనలో తెలంగాణా ప్రజానీకాన్ని దోచుకుంది అంటున్నారు. కాని పుస్తకాలు తెలుపుతున్నవి. ఇక్కడ హాస్పిటల్సు లేవు, ఎలెక్ట్రిసిటీ లేదు, ఆనాడు నేను కుర్రవాడిని. సంజీవరెడ్డిగారు హెల్త్ మినిష్టరుగా ఉండి స్టేటు మెంటుకూడా యిచ్చారు - యీ ప్రాంతంలో ఎక్కడకు పోయినా ఒక్క పడకకూడ కనబడుటలేదు, డాక్టర్లు కనబడుటలేదు, ఎలెక్ట్రిసిటీలేదు, అని, తరువాత మొదలయింది. Lapses జరగలేదు. సర్‌ప్లస్ ఫండ్సు గురించి మనవి చేస్తున్నాను. ఈ సర్‌ప్లస్ ఫండ్స్ రావడానికి కార్యక్రమం ఎలా తయారుచేస్తున్నారు? ఏ డిపార్టుమెంటులో ఏ సంవత్సరం సరెండర్ చేయబడింది అమౌంట్? దేనికి ఖర్చుపెట్టారు? ఇది శాసనసభ్యులందరు తెలుకొనియుంటే మంచిది. ఆంధ్ర ప్రాంత ప్రతినిధులు అనుకొనియుంటే అప్పుడు తెలంగాణా రక్షణలు extend చేయడానికి యిష్టపడే వారు కాదు. మేముకూడ హృదయపూర్వకంగా ఆలోచిస్తున్నాము. అన్యాయం జరిగితే prove చేయండి. We will fight for your rights, and we are not worried about your safeguards—అని చెప్పుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, ఈ సమస్య విషయంలో మనం ఆవేదనతో మాట్లాడితే ఉపయోగంలేదు. కొన్ని వాస్తవిక విషయాలు మరచిపోవుటకు వీలులేదు. Andhra Pradesh is one and indivisible అనేది మాత్రం ఎవరూ కాదనలేరు. Once Andhra Pradesh is always Andhra Pradesh. కాబట్టి యీ సూత్రానికి ఏవి భిన్నంగా ఉంటాయో అవి అన్నీ తప్పు దోవపట్టించే విషయాలు అవుతాయి కాబట్టి అవి సమన్వయం చేయవలసిన బాధ్యత మనందరిమీద ఉన్నది. ఈ సందర్భంలో గమనించవలసినది-సర్వీసెస్ అండ్ సర్‌ప్లస్ ఫండ్సు. ఈ నిధులు దుర్వినియోగం చేశారని, ఈ ప్రాంతానికి ఉపయోగించలేదనే నినాదాలు పేపర్సులో చూస్తున్నాము. ఇటీవల చర్చలలో పాల్గొన్నవారు—ఆంధ్ర ప్రదేశ్‌వారు ఎంపైర్ స్థాపిస్తున్నారని, భూములు కొంటున్నారని, యిబ్బందులు కలుగుతున్నాయని – మనముందు ఉంచారు. సూటిగా ముఖ్యమంత్రిగారిని అడగదలచుకొన్నాను. వారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. తెలంగాణా ఫండ్సు ఆంధ్రకు ఖర్చుపెట్టవలసినదని ఆంధ్ర ప్రజలు కోరినారా? కోరితే ఎప్పుడు కోరినారూ ఏ సందర్భంలో

ఆంధ్రకు యివి కేటాయించారు ? కేటాయించినట్లయితే ఏ సందర్భాలలో యివి సద్వినియోగం చేశారు ? అనేది యీ శాసన సభముందు ఉంచితే, అందరికీఉన్న సందేహాలు తీరిపోతాయి. ఈ రోజు తెలంగాణా ప్రజలు అనుకునేది. ఆ డబ్బు ఆంధ్ర ప్రజానీకానికి ఉపయోగించారని, అది వారికి లేకుండపోయినదని అనుకొంటున్నారు. గత సంవత్సరములలో బడ్జెట్సు నేను చూశాను. ఎక్కడాకూడ ఆంధ్ర ప్రాంతానికి సెపరేట్‌గా ఏదీ ఉపయోగించ లేదు. ఏ ఏ ప్రాజెక్టుసకు ఉపయోగించారనేది చూస్తే బహుశా ఆంధ్ర ప్రాంతానికికూడ ఉపయోగించలేదు అంటే-తెలంగాణా ప్రజలు శాస్త సంతృప్తి పడతారు. ఆ డబ్బు ఎవరికీ ఉపయోగపడలేదనే దృష్టితో నేను కోరిన విధంగా వివరాలు యివ్వడానికి ప్రయత్నం చేస్తే చాలా బాగుంటుంది. నెల్లూరు గుంటూరు జిల్లాలలో చూస్తే నాగార్జునసాగర్ పథకాలకు డబ్బు పెట్టారేమో గాని. మిగతా చిన్నచిన్న వనరులకు డబ్బు కేటాయించి ప్రత్యేకించింది కనబడుట లేదు. S.R.C. recommendations లో తెలంగాణాకు సంబంధించి కొంత డబ్బు కేటాయించినప్పుడు మనం ఆంధ్ర ప్రదేశ్ బడ్జెటులో యీ డబ్బు కేటాయింపు చూపిస్తూవచ్చి—దానిలో యింత సద్వినియోగం అయిందనిగాని, యింత మిగిలిందనిగాని బడ్జెటులో చూపించుటలేదు. S.R.C. recommendations లో తెలంగాణాకు నిర్ణయించిన quota ఏ విధంగా తరలించారు ? ఏ ఏ సందర్భాలలో జరిగింది ? అనేదికూడ ఆలోచించేటటువంటి పద్ధతిలో బడ్జెటు యింతవరకు రూపొందించబడలేదు. అందువల్ల యీ ఆందోళన ఏర్పడింది. బడ్జెట్సులో యీ విషయమై సంపూర్ణంగా, సమగ్రంగా తెలంగాణాకు మిగలు నిధులు ఏ విధంగాను ఉపయోగించకుండపోయినందుకుగల కారణాలు చూపించ లేదు. "The Ministers have diverted funds. They did it for some political advantage. If the Ministers diverted funds, it is for their political advantage. For the mistakes committed by Ministers, people had to suffer now. నిన్న వరంగల్‌నుంచి ఒక మిత్రుడువస్తే అతనితో మాట్లాడుతూంటే ఒక చిన్నమాట అన్నాడు. 'మీ మధ్య మా మధ్య యీ సమస్యలు పరిష్కారం అయ్యే సూచనలు కనబడుటలేదు, ఏమిచేయాలి ?' అన్నాడు. ఇది ఎందుకు ఉదహరిస్తున్నానంటే హృదయాలు ఎంత దూరం బద్దలు కొట్టారో అనే విషయం అర్థం చేసుకొనుటకు చెబుతున్నాను. దీనికి కారణభూతులు ఒక్కరే. పరిపాలనా యంత్రాంగాన్ని నడిపేవారు వారి వారి political advantages కోసం దీనిని ఉపయోగించుకొన్నందువల్ల యీ పరిస్థితి ఏర్పడింది. To put it in short, Congress Ministers trying to pacify people is paradoxical. ముఖ్యమంత్రిగారిని ఒక్కమాట అడగదలచుకొన్నాను. మేము వాస్తవ విషయాలు చెప్పినప్పుడు వాటిని ఎంతసేపూ దాటవేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దాహం అయినప్పుడు నుయ్యి త్రవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారే తప్ప వాస్తవమైన పరిస్థితులు మేము చెప్పినప్పుడు ఆలోచించకుండ ఎప్పటికప్పుడు తప్పించుకొనుటకు ప్రయత్నంచేసే పద్ధతిలో నడుస్తున్నారు. ఇదివాలా విచారకరమైనవిషయము. నిన్న డిస్ట్రిక్ట్ ఆర్గనైజేషన్, డెవలప్-

మెంట్ బోర్డుగురించి మాట్లాడినపుడు-దానిని ఏదోవిధంగా దాటవేశారు నేను ఒకరితో తెలంగాణా రీజనల్ కమిటీలో ఉన్నవిషయాలు మీముందు ఉంచినపుడు మీరు ఎందుకు సభముందు ఉంచటలేదంటే—"మేము పెట్టినాము; దానిని చూసే నాధుడులేడు; మేముమాత్రం ఏమిచేస్తాము అన్నారు. అటువంటి దుస్థితి ఎందుకు ఏర్పడాలి? దానిని గురించి మనం ఆలోచించకపోతే ఇబ్బంది కలుగుతుంది. Upon all these things' there is a breaking point, which is the result of members in the Congress Party commiting blunders. They teach people not to get excited; but they take the opportunity to rectify the blunders in an advantageous way to themselves. అది నేను సూత్రప్రాయంగా మీముందు ఉంచుతున్నాను. నాకు ఒక చిన్న అనుమానం ఉన్నది. ఈ రోజు ఎంతవరకు వెళ్లిపోయిందంటే—అసలు ఆంధ్రప్రదేశ్ మంత్రులు ఉన్నారా, ఆంధ్ర, తెలంగాణా మంత్రులుఉన్నారా—అనిపిస్తున్నది. అటువంటి దుస్థితికి వచ్చేదానికి ఎక్కడ మూలసూత్రమున్నది? దీనికి కారణమేమిటి? దీనిని ఎలా రెక్టిఫై చేయాలి అన్నది మనం వాస్తవిక దృక్పథంతో గమనించాలి. రీజినల్ కమిటీ రిపోర్టు టేబిల్ముందుంచి—దానిని గురించి ఆలోచించమని చెప్పినపుడు చెవిని పట్టించుకోకుండా పెడచెవిని పెట్టారని అన్నారు. ఈ రోజు కూడ రీజినల్ కమిటీలో "కాన్ఫిడెన్షియల్" అన్నపదంతో ప్రొసీడింగ్స్ జరుగుతున్నవి. మేము ప్రజలదగ్గరకు వెళ్ళినపుడు మమ్మల్ని అడిగినారు. మాకు ఈవిషయాలన్నీ తెలియవుఅనిచెప్పినాము. ఈసందర్భంలో ఒక పేసేజ్ చదవక తప్పదు I am reading from 'Facts About Telangana' issued by the Jana sambanda Shaka, Government of Andhra Preadesh:

"... Andhra Pradesh Regional Committee consists of all the members of the Assembly representing the constituencies in the region. All the Ministers of the Telangana area are also its members. All matters relating to Public Health. Sanitation, Primary, and Secondary Education, Cottage and Small Scale Industries, admissions to the Educational Institutions, sale of agricultral lands and Development and Economic planning are with in the purview of the Committee. The Governor of Andhra Preadesh has been named as the arbitrator in case of any dispute on the scope on the Committee. నేను ఒకరిని తప్పుపట్టటం కోసం చదవటంలేదు. I must say, whowever it may be, it is utmost criminal neglect that resulted in this agitation for disintegration. When there is an arbitrator like Governor, when there is a Government within a Government, why and how this Government failed to [function and the Government itself could not conceive all these things. అంటే ఒకటే అర్థం అవుతుంది. మన ప్రభుత్వానికి రిప్రజెంటేషన్స్ యీ సభాసమావేశంలో జరిగేవన్నీకూడ ఏమీలాభం లేకుండా ఉన్నవి; ఈ మేన్ హేండిలింగ్. రైటింగ్, సమాజంలో మనుష్యులలో ఉన్న బలహీనతలన్నీ పత్రప్రాయంగా బయటకువస్తే తప్ప ప్రభుత్వానికి అర్థం కానటువంటి పరిస్థితులు వస్తున్నవేమోనని అనిపిస్తున్నది. ఈ దృష్టితో చూచినప్పుడు రీజినల్ కమిటీలో జరిగేటటువంటివి—కాన్ఫిడెన్షియల్ అని కాకుండా, ఇక మీదట ఒక సెక్రటరీని దానికోసంనిర్ణయించి, ప్రెస్కుకూడ దానినిఇవ్వండి. ప్రెస్కు ఇచ్చినపుడు ప్రజలకుకూడ రీజనల్ కమిటీలో ఏమి జరుగుతున్నదో, వాస్తవిక విష

యాలు ఏమిటో తెలుస్తుంది. ఆ విషయాలు తప్పో, ఒప్పో ప్రజలకు తెలుస్తాయి తెలంగాణా రీజినల్ కమిటీ అని పెట్టింది—కాన్ఫిడెన్షియల్ పర్పస్ కోసం కాదు. వాస్తవ విషయాలు తెలంగాణా ప్రజలకు అర్థం అయ్యేటట్లుగా, అవగాహన అయ్యేటట్లుగా చేయటానికే దానిని పెట్టింది. ప్రజలకు సేఫ్ గార్డ్స్— Which is confidential' I am asking ? What is confidential ? Safeguards-not for MLAS. of Telangana, not for Regional Committee. The safeguards have to be provided only for the people of Telangana వారికి అర్థం కాకుండా-కాన్ఫిడెన్షియల్ అంటే-అది ప్రివిలేజా ?— As between the Advocate and his client ? ముఖ్యమంత్రిగారు దీనిని తప్పకుండా అనుసరిస్తారని అనుకొంటున్నాను. రీజినల్ కమిటీ విషయాలు ప్రెస్‌లో వచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను. ఇంకో విషయం ఆలోచించండి. ఉద్యోగాలు వచ్చాయి. సూపర్ న్యూమరరీ పోస్టులు పెట్టాలి అన్నారు ఈ సూపర్ న్యూమరరీ పోస్టులు పెట్టేదానికి వీలులేదని సుప్రీమ్‌కోర్టు స్టే యిచ్చారు. దాని విషయం ఆలోచిస్తే బహుశా ఆంధ్రరాష్ట్రం ఒక్కటే ప్రత్యేకస్థాయిలో ఉన్నదేమో ననిపిస్తున్నది. ఒరిస్సా, మద్రాసు మిగతా రాష్ట్రాలలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూషన్స్, పబ్లిక్ సెక్టార్‌లో పెట్టినపుడు ఉద్యోగాలలో వారికి కావలసిన కోటాను కేటాయిస్తే తప్ప వారు పర్మిషన్ ఇవ్వటంలేదు. కాని ఇక్కడ-మనది విశాలహృదయం అనే దృక్పథంతో ఉన్నందువల్ల అక్కడ ఉద్యోగాలు ఆంధ్రులకు తప్ప మిగతా వారికి పోతున్నాయి. నేను ఇక్కడ ఆంధ్ర అన్న పదాన్ని రిస్ట్రిక్టెడ్‌గా ఉపయోగించటం లేదు. వాటిలో ఉద్యోగాలన్నీ ఇక్కడి వారికి ఇవ్వాలి. ఇపుడు సుప్రీంకోర్టు వారు స్టే ఇచ్చారు. ఈ రోజు సెంట్రల్ రైల్వేస్‌లో, పబ్లిక్ సెక్టార్‌లో ఆంధ్రులకే ఉద్యోగాలు ఇవ్వాలని మనం ఎందువల్ల వారిని అడగకూడదు ? ఇక మీదట రిక్రూట్‌మెంట్స్ మా యొక్క అనుమతితో మావాళ్లకే ఉద్యోగాలు వచ్చేటట్లు ఉండాలని మనం సెంట్రల్ గవర్నమెంట్‌ను ఎందుకు అడగకూడదు ? ఇపుడు సెంట్రల్ గవర్నమెంట్‌కు కూడ బాధ్యత ఎక్కువ ఉంది. రీజినల్ కమిటీలో ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినదే కాదు; సెంట్రల్ గవర్నమెంట్‌కు కూడ బాధ్యత ఉంది. ఈ రోజు జరిగిన గలాటాలో కూడ సెంట్రల్ గవర్నమెంట్ భాగస్వామి. కాబట్టి సెంట్రల్ గవర్నమెంట్‌ను మనం గట్టిగా అడగాలి ఈ రోజు సుప్రీమ్ కోర్టు తీర్పువల్ల కెయాస్ ఏర్పడింది. సూపర్ న్యూమరరీ పోస్టులు చేయటానికి లేదు. ఉద్యోగాలను బదలీ చేయటానికి వీలులేదు. ఇపుడు తెలంగాణా వారు అంటున్నారు—మసిపూసిన మారేడుకాయలాగా ఊరికే చెబుతూ ఉంటారు, అన్నీ మీరే తయారుచేస్తూ ఉంటారు; తెలంగాణాలోకి వచ్చి మీరే గలాటా చేయిస్తారు; ఆంధ్రలో కూడ మీరే గలాటా చేయిస్తారు, అన్నీ మీరే చేయిస్తారు అని చెప్పి—ఒక అపనమ్మక ధోరణిలో పడ్డారు. When there is distrust, naturally it is impossible to patch it up. మామూలుగా భార్యభర్తలమధ్య ఎప్పుడైనా తగాదా వచ్చినపుడు మేము వకీలుగా ఎన్నివిధాల ప్రయత్నం చేసినా వారిని ఏమీ చేయలేకుండా పోతున్నాము. అటువంటప్పుడు ప్రజలమధ్య ఇటువంటి భావం ఏర్పడినపుడు హృదయం బద్ధలైనపుడు ఏలా మార్చగలరు ? ఎట్లా చేస్తారు ? ఇపుడు తరలించకతప్పదు. ఇటీవల ఒకరు అన్నారు.

—ముఖ్యమంత్రిగారే యీ స్టే కూడ తెప్పించారేమో; ఊరికే చెబుతున్నారేమో—అని. ప్రజలలో అటువంటి అభిప్రాయం ఉన్నప్పుడు దీనిని ఎలా మారుస్తారు? వారు వెలిబుచ్చిన అభిప్రాయం మీ ముందర ఉంచవలసిన బాధ్యత నాకు ఉన్నదికాబట్టి నేను చెబుతున్నాను. ఈ రోజున ఇక్కడ ఉన్న పబ్లిక్ సెక్టార్‌లోగాని, సెంట్రల్ రైల్వేలో కాని మీరు మిగతా వారికి ఉద్యోగాలు ఇప్పించే పద్ధతులు ఆలోచిస్తారా? ఆలోచించరా? సర్వీసెస్ అసోసియేషన్స్—పూర్వీకంలో వారి వారి స్థాయిలు నిలబెట్టుకొనుటకు తెలంగాణా ఎన్. జి. ఓస్ అసోసియేషన్ అని, ఆంధ్ర ప్రదేశ్ అసోసియేషన్ అని స్టార్ట్ చేశారు. ఈ రెండు ఎన్. జి.ఓస్ అసోసియేషన్స్ ఉన్నప్పుడు ఒకటిగా ఎందుకుచేయకూడదు? దీనికి కారణభూతులు ఎవరు? My only request is, don't meddle these things with politics. It will lead to chaos. Hereafter, let us take note of it and see that there is a united front of all these things. ఈ రోజున ఎవరైనాగాని, ఇక్కడ కూర్చున్న అధినేతలు వారిని ఆపగలుగుతారా అంటే ఆపలేరు. I am mentioning about administration Is it running with full vitality and vigour or is it having dead lines? నా అభిప్రాయం ఏమిటంటే, తెలంగాణాలో ఉండే ప్రజలను ఆంధ్రప్రాంతానికి బదలీచేయటం, ఆంధ్రప్రాంతం ప్రజలను తెలంగాణాకు బదలీచేయటము అవసరము, నాకు ఇటీవల కొందరు చెప్పిన విషయాలనుబట్టి వరంగల్‌లో ఒక చిన్న దుర్ఘటన జరిగింది. అది ఎంతవరకు నిజమో, కాదో ముఖ్యమంత్రిగారు చెప్పాలి. అక్కడ జరిగిన కాండలో, అత్యాచారాల్లో పోలీసువారు చూస్తూఉన్నారని. 12 గంటలవరకు అక్కడనుండి ఇక్కడకు ప్రభుత్వాన్ని అడిగితే దానికి సమాధానం మీరు చెప్పలేదని, క్రిమినల్ నెగ్‌లెక్ట్‌వల్ల ఇంత దూరం జరిగిందని అక్కడి ప్రజానీకం చాలమంది అనుకొంటున్నారు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :— ఆ మాట మీతో ఎవరు అన్నారు?

శ్రీ ఎ. మాధవరావు :— నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ చెబుతున్నాను. తప్పుఉంటే మీరు చెప్పవచ్చును. నిన్న వావిలాల గోపాలకృష్ణయ్యగారు, నేను, మిగతావారు కూర్చునిఉండగా వారు వచ్చి చెప్పారు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :— ఎవరో ఒకరు వచ్చి చెప్పిన విషయాన్ని "ప్రజానీకం, ప్రజానీకం" అని చెప్పటంలో అర్థం ఏమిటి?

శ్రీ ఎ. మాధవరావు — కపోతే కొంతమంది అభిప్రాయం ఆ విధంగా ఉన్నదని చెబుతున్నాను. ఆ అలసత్వం ఏర్పడినపుడు నేను సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం ఎందువల్ల దీనికి ఇంత అలసత్వం చూపించాలి? ఎవరైనా ఏదన్నా అనుకొంటారనా? ఇంత ఘాటిగా, నిర్దాక్షిణ్యంగా జరిగినవాటిని ఆపచకుండా పోయిన దానికి కారణం ఏమిటి? నేను ప్రత్యేకించి ఒక రాష్ట్రం గురించి కాదు చెబుతున్నది. Delay is the root cause of much of the mal-administration. Cut out some of the tours of the Ministers and let them dispose of papers in time, keeping in view the difficulties of the

people, particularly difficulties of the people now-a-days. ప్రత్యేకించి ఒక రాష్ట్రం గురించికాదు. I am mentioning about the administration of the Government .. Whether it is running with full Vitality and vigour or is it having dead lines? ఆ దృష్టితో ఆలోచించినట్లయితే — నా అభిప్రాయం — తెలంగాణా వాళ్ళను ఆంధ్రకు పంపించాలి. మూడు సంవత్సరాలు ఎందుకు పెట్టారు? ఒక region లో ఉన్నట్లయితే వాళ్ళకు వాళ్ళకు ఉన్న అవినాభావ సంబంధాలు ఎక్కువ అవుతున్నాయనే దృష్టితో బ్రిటిష్‌వారు పెట్టిన దానిని మనం ఈ రోజుకు ఆలోచిస్తున్నాము కదా! అటువంటప్పుడు దానిని ఎందుకు ఆలోచించలేము? ఒక sentence చదివి వినిపిస్తాను. Delay is the root cause of the most of the mal-administration, Cut out some of the tours of the Ministers and let them dispose of papers in time- keeping in view the story of the people, particularly at least now-a-days. ఈ రోజు మీరు ఊరికే సెల్ఫ్ చెబుతున్నాము అంటున్నారు. ప్రభుత్వాన్ని ఒక మాటలో చెప్పాలంటే — ఎవరికైనా పక్షవాయువు వచ్చిన తరువాత ఎలా కదలిక లేనటువంటి దృష్టితో ఉంటుందో ఆ దృష్టితోనే జరుపుతున్నది. ఈ రోజు జరిగేటటువంటి విషయాలన్నిటినీ ఆంధ్ర రాష్ట్రం మొత్తం మీద ఎంతవరకు మనం ఆలోచిస్తున్నాము. దీనిలో ముఖ్యమంత్రిగారికి కూడ కొంత బాధ ఉండవచ్చు. ఎందువల్లనంటే యిది ప్రజాస్వామ్యం కాబట్టి ఏమి మాటలు చెప్ప దలచుకొన్నా వారికి కూడ వ్యక్తిస్వాతంత్ర్యానికి లోటు ఏర్పడేదానికి ఆస్కారం ఉంటుంది. ఒక స్థాయిలో దానిని నిర్ణీతమైన దృష్టితో చూడక పోయినట్లయితే ఆంధ్రరాష్ట్రం ముక్కలు ముక్కలు అయ్యే పరిస్థితి వస్తుంది. అటువంటి దుస్థితికి తీసుకురాకుండా ఆంధ్ర రాష్ట్ర మొత్తానికి సౌలభ్యం ఏర్పడేదానికోసం ప్రయత్నం చేయవలెను. ఎప్పుడూకూడ వాస్తవిక విషయాన్ని దాటవేయకుండా వాస్తవిక దృక్పథంతో నిజమైన పరిస్థితులను చూచి ఉద్యోగాలు యిచ్చేదానికిగాని డబ్బు కేటాయించేదానిలోగాని ఒక నిర్ణీతమైన దృక్పథాన్ని ఆలోచించకపోయినట్లయితే దెబ్బతీస్తుందని మాత్రం నేను హెచ్చరించక తప్పదు.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్):—అధ్యక్షా, నిన్నటినుంచి గత కొన్ని మాసాలలో మన రాష్ట్రంలో ఏర్పడ్డ పరిస్థితి గురించి చర్చలు జరుగుతున్నాయి. అటు ప్రతిపక్షంనుంచిగాని, యిటు మా పక్షంనుంచిగాని మాట్లాడిన పెద్దలు ఏ కారణాల వల్ల, ఈ పరిస్థితి ఏర్పడ్డది అనే లోతుపాతులలోకి పోకుండా abstract గా ఎక్కువమంది మాట్లాడారు. ఇవ్వాళ మన అందరి ఉద్దేశ్యం ఆంధ్రప్రదేశ్ ఐక్యతను పరిరక్షించుకోవాలని ఉన్నది. అందులో ఏమి సందేహం లేదు. తమరికి కూడ బాగా తెలుసు. State Re-organisation సమస్య వచ్చినప్పుడు హైదరాబాదులో ముఖ్యంగా తెలంగాణాలో, ఎక్కువ సంఖ్యలో నాయకులకే గాని ప్రజలకే గాని ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని పెద్ద ఎత్తున ఉద్యమం లేవదీశారు. ఆ సందర్భంలో నేను మా Socialist Party లో విశాలాంధ్ర కావాలని గట్టిగా వాదించి నా వెనుక ఉన్న delegates యొక్క బలం వల్ల విశాలాంధ్ర తీర్మానాన్ని నెగ్గించుకోగలిగినాము. ఆ రోజు తెలంగాణ

రాష్ట్రం వయబుల్‌గా, economic గా, Sound గా ఉండలేదు అని వాదించిన వాళ్ళలో నేను ఒకడిని కాని ఈ 12 సంవత్సరాల అనుభవం తరువాత ఈ రోజు ఏమైతే భావం ఆ రోజు విశాలాంధ్ర కొరకు పోరాడిన వారందరిలో కలిగిందో అటువంటి భావమే నాలోను కలిగిందని చెప్పుటకు నేను సిగ్గుపడడం లేదు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ప్రభుత్వంలో ఉండే కాంగ్రెస్ పార్టీ పెద్దలు, ఆ ప్రాంతానికి చెందిన కాంగ్రెసు పెద్దలు వీరందరు కలిసి ఒక ఒడంబడిక చేసుకొన్నారు. తెలంగాణా వారికి ఏవైతే అపోహలు అనుమానాలు ఉన్నాయో, భయం ఆందోళన ఉన్నదో అందులో కొంత యదార్థం ఉన్నది కాబట్టి అట్టి భయాన్ని ఆందోళనను దూరంచేసే దానిని గురించి కొన్ని రక్షణలు, కొన్ని గ్యారంటీలు మనకు యివ్వాలని కాంక్షించి ఉద్దేశ్యపడి gentlemen's agreement రూపకంగా అది ముందుకు వచ్చినది. అందులో యితర అంశాలు ఎన్ని ఉన్నా గాని ప్రధానమైన అంశాలు — తెలంగాణా యొక్క ఆదాయం తెలంగాణాలోనే ఖర్చుపెట్టాలి. తెలంగాణాలో non-gazetted ఉద్యోగాలు ఎన్ని ఉన్నాయో Regional Offices లో ఉండే ఉద్యోగాలు ఎన్ని ఉన్నాయో వాటన్నిటిని తెలంగాణ ప్రాంతం వారికే యివ్వాలి. Heads of the Departments—Secretariat గాని, Assembly గాని, Governor's Establishment గాని — యిటువంటి కార్యాలయాలలో 1:2 ratio లో కనీసం one guarantee యివ్వాలని కొన్ని reservations తెలంగాణాకు యివ్వబడినాయి. ఈ రక్షణలను అమలు జరిగేటట్లు చూడడానికి అనుకోండి. లేకపోతే ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అనుకోండి. తెలంగాణ శాసన సభ్యులందరితో కూడుకొన్న Regional Committee ఏర్పడింది. గత 10 సంవత్సరాలలో 57 నుంచి 62 వరకు నేను వరుసగా Regional Committee, Development Sub-Committee సభ్యుడిగా ఉన్నాను. డా. చెన్నారెడ్డిగారు కొంత కాలం చైర్మన్‌గా ఉన్నారు. Education Sub-Committee, Local Administration sub-committee మొదలగు ఉపకమిటీలలో క్షుణ్ణంగా వివరంగా ప్రభుత్వ ప్రతినిధులతో, కార్యదర్శులతో, Head of the Departments తో అప్పుడప్పుడు మంత్రులతో సమాలోచనలు జరిపి వారు యిచ్చిన అంకెలు, వారు యిచ్చిన reports ను ఆధారం చేసుకొని వందలాది reports సమర్పించింది. ఇప్పుడే మిత్రులు మాధవరావు గారు మాట్లాడుతూ, మన Constitution ప్రకారం అనుకోండి. S. R. A ప్రకారం అనుకోండి Regional Committee యొక్క interest ను కాపాడవలసిన బాధ్యత గవర్నరుపైన ఉన్నదని వారు అన్నారు. కాని ఇన్ని వందల reports మేము యిచ్చినా ఒకనాడైనా ప్రభుత్వం దానిని నిరాకరించడం లేక గవర్నరుకు refer కావడం, గవర్నరు arbitrator గా ఎటువంటి తీర్పు ఇవ్వడం జరగలేదు. అంతమాత్రాన ప్రభుత్వం తెలంగాణా రీజినల్ కమిటీయొక్క సిఫార్సుల నన్నిటినీ ఆలోచించింది, అమలులో పెట్టిందని అనడానికి వీలులేదు. ప్రభుత్వం ఎప్పటికీ కూడ indifferent గానే యున్నది. ఎన్ని reports పోయినా గాని, చాలమంది గౌరవసభ్యులు తెలంగాణా రీజినల్ కమిటీ reports ఏమిటో తెలియదు అని అంటున్నారు. ఈ reports ఒకసారి రీజినల్ కమిటీలో adopt

అయినాక అవి మొత్తం శాసన సభ్యులకు supply చేయబడతాయి. కేవలం ప్రభుత్వానికే కాకుండా అటు పక్షాలకు చెందిన నాయకులకు కూడ కొంత బాధ్యత ఉన్నదని నేను అంటున్నాను. నిన్న ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఈ బాధ్యత అంతా ప్రభుత్వంమీదనే ఉన్నది ఎందుకంటే — 12 సంవత్సరాలనుంచి ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వమే ఉండినది అంటున్నారు.

Dr. T. V. S. Chalapathi Rao :— May I submit one point ? గవర్నరుకు ఒకసారికూడ, రీజినల్ కమిటియొక్క reports, గవర్నమెంటుకు Regional Committee కి ఉన్న differences refer చేయబడలేదు. నేను 67 నుంచి M. L. A. గా ఉన్నాను అన్నారు White Paper 1961 లో ఇచ్చారు. References have been made to the Governor and his orders were obtained and acted upon. అది 1961 లో యిచ్చిన white paper లో ప్రభుత్వం యిచ్చారు page 3 లో యిది ఉన్నది. ఈ విషయం మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ పి. నరసింగరావు :— ఏమైనా ఒకటి రెండు విషయాలలో యిస్తే యిచ్చి ఉండవచ్చును. నాకు జ్ఞాపకం లేదు. Copies అన్నీ ప్రతిపక్ష సభ్యులకు కూడ యివ్వడం జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం మీద ఎంత బాధ్యత ఉన్నదో, ప్రతిపక్షం మీదకూడ అంతే బాధ్యత ఉన్నది. ప్రభుత్వం పరిపాలనలో చేసే లోపాలను, లోటుపాటులను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి. దానిని high light చేసి, serious గా ఈ సమస్యను పరిష్కారం చేయడానికి వారుకూడ తమ బాధ్యతను సరిగా నిర్వహించలేదని అనడంలో సందేహం ఏమి లేదు. 75 % బాధ్యత యిటువైపు వారిపై ఉన్నప్పటికి, కనీసం 25 % బాధ్యత అటువైపు వారిపై కూడా వున్నదని చెప్పక తప్పదు. పన్నెండు సంవత్సరాల తరువాత యీ పరిస్థితి ఎందుకు ఏర్పడింది అంటే — ఒక indifferent attitude వల్ల; యీ problem యొక్క సీరియెస్‌నెస్‌ను అర్థంచేసుకుని, దానిని solve చేసే ప్రయత్నలోపం వల్లనే, దాని cumulative effect వల్లనే యీరోజున యీ పరిస్థితి ఏర్పడింది. ఈరోజున I. A. S. ఆఫీసర్ నుండి, ప్యూన్‌వరకూ ఆంధ్ర వేరు, తెలంగాణా వేరు అని విడివిడిగా, గుంపులు గుంపులుగా వున్నారు. ప్రజలలో ఒక విధమైన ద్వేషం. ఒక విధమైన ఉద్రేకంవచ్చి, "యీ ఆంధ్రులు వచ్చి మాకు అన్యాయం చేశారు; మాకు ఏ ఉద్యోగం లేకుండా చేశారు; వ్యవసాయ భూములు లేకుండా చేస్తున్నారు; వీరే అన్ని రంగాలలోను ఆక్రమించుకుంటున్నారు" అనే భావం ఏర్పడింది. ఇది ఒక క్యూములేటివ్ ఎఫెక్ట్. గత 12 సంవత్సరాలనుంచి ఈ రాష్ట్రంలో తెలంగాణాకు ఏమైతే అన్యాయాలు జరుగుతున్నాయో, వాటికి సంబంధించి సరియైన చర్యలు తీసుకోకపోవడం వలన యీనాడు యీ పరిస్థితి ఏర్పడింది. అందువలన, యీ పన్నెండు సంవత్సరాల నుంచి జరిగిన వాటన్నింటి లోతుకుపోయి, ఏ ఏ సమస్య ఏ విధంగా పరిష్కరింప బడింది, ఏ ఏ రంగంలో ఏ విధమైన అన్యాయం జరిగింది; అనేది ఆలోచించి వాటిని దూరం చేయడానికి మనం సీరియస్‌గా ప్రయత్నించక పోతే యీ సమస్యను పరిష్కరించిన వారం కాము. నిన్న కొంత మంది సభ్యులు అన్నారు యివి మనం పరిష్కరించలేకపోయినాం కాబట్టి ప్రజలు వీధుల్లోకి వచ్చినారు' అని— అయితే ప్రజలపై కంట్రోలు కేవలం కాంగ్రెసు

వారికే పోయింది, మిగతావారికి వున్నదని అనుకోవడం కూడా పొరపాటే. ఏ పార్టీకీ యీ నాడు ప్రజలపై కంట్రోలు వున్నట్లుగాలేదు. కొందరు మిత్రులు దీనికంతా కాంగ్రెసువారే బాధ్యులు అని అంతా కాంగ్రెసుపైకే విసిరేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆ బాధ్యత తమపై కూడా వున్నదని వారు మరచి పోకూడదు. ఈ set up పై విశ్వాసం లేకుండా పోయింది కాబట్టి, ప్రజలే యీ సమస్యను తమచేతుల్లోకి తీసుకున్నారూ అంటే—దీనికి అంతా కాంగ్రెసు వారే బాధ్యులు అనడం అర్థంలేదు. ఇది క్యూములేటివ్ ఎఫెక్టు వలనవచ్చింది. దీని ప్రభావం అందరిపైన వున్నది కాబట్టి అంతా sympathy express చేస్తు న్నారు. ఇవాళ గ్రామాలలోనికి పోయిచూస్తే—కాంగ్రెసుగాని, కమ్యూనిస్టు గాని, జనసంఘ్‌గాని, ఎవరయినా సరే—కార్యకర్తలు అక్కడ సమానంగా వున్నారు. ఎవరు ముందుకువచ్చి ఉద్యమం చేద్దామా అని అక్కడపోటీ పడు తున్నారు. ఆ reality మరిచిపోయి ఒకరిపై ఒకరు మట్టి పోసుకునే ప్రయత్నం చెయ్యడం మంచిదికాదు. వాస్తవాన్ని తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి మార్గం వెదకాలి. ఎక్కడ అన్యాయాలూ, అక్రమాలూ జరిగాయో తెలుసు కుని, వాటిని ఏవిధంగా దూరం చేయాలి అని ఆలోచించాలగాని, ఒకరిపై ఒకరు దుమ్ముపోసుకోవడం వలన భావసమైక్యత సిద్ధిస్తుందను కోవడం సరికాదని మనవి చేస్తున్నాను. జనవరి 23 న వరంగల్లులో దోపిడిలు, అన్యాయాలూ జరిగినవి. ఆ next day న రీజనల్ కమిటీ చైర్మన్, రామచంద్రారెడ్డిగారు, నేను అక్కడికి వెళ్ళడం జరిగింది. వెంటనే విద్యార్థులను, మిగతా పౌరులను సమావేశపరచి మేము కన్‌విన్స్ చేయడానికి ప్రయత్నం చేశాము. ఈ safguards. సీరియస్‌గా, normal గా implement చేయిస్తాం, 1959th accord is the best, in the interest of Telangana—అంతకంటే మంచిది యింకొకటి లేదని, దానివల్ల లాభం వస్తుందని చెప్పాము. దానికివారు—"భాష ఒకటైనంత మాత్రాన భావాలు ఒకటికావు అన్నారు" వారి భావాలలోను, మన భావాలలోను తేడావున్నది. అని ఉపన్యాసం యివ్వడం మొదలు పెట్టారు. భావసమైక్యత అనేది—equal footing లో అవుతుందేగాని, ఒకరు conqueror గా వచ్చినట్లుగాను ఇంకొకరు conquered గాను అనుకుంటే మాత్రంకాదు. దురదృష్టవశాత్తు ఆ భావం తెలంగాణాలో ఏర్పడింది. ఫార్మర్ హైదరాబాదు స్టేటులో కూడా ఆంధ్ర దేశానికి చెందిన ఇంజనీర్సు, డాక్టర్సు మొదలైనవారు చాలామంది వున్నారు. ఎక్కువ సంఖ్య వారిదే వున్నది. వారంతా యిక్కడి ప్రజలలో లీనమైపోయి నారు, వారిలో సుపీరియారిటీ కాంప్లెక్సు లేనందువల్ల, వారికి వ్యతిరేకమైన ఉద్యమంరాలేదు. వారు మాలో కలిసిపోయినారు. ఇక్కడ ఒక ఆంధ్రులే గాకుండా, యితర ప్రాంతాలకు చెందిన వారుకూడా చాలా మంది వున్నారు. కొందరు—అప్పుడప్పుడు మా మిత్రులతో మాట్లాడినప్పుడు అంటూవుంటారు— "మీకు, యిక్కడ గుజరాతీలు వుండవచ్చు; మార్వాడీలు వుండవచ్చు; ఇతరులు వుండవచ్చు, ఆంధ్రులు మాత్రం వుండకూడదా? అని. వారంతా మాతో కలిసి పోయినారు; తెలంగాణాలో లీనమైపోయినారు; ఆ భావానికి వారు అవకాశం యివ్వలేదు. ఆ దృక్పథం అవలంబించాలని మాత్రం నేను సవినయంగా మనవి

చేస్తున్నాను. Intergration of services విషయం, చాలా ముఖ్యమైన విషయం. 12 సంవత్సరాలైనా నేటి వరకూ intergration of services జరగలేదు. యిక్కడ సీనియర్ పోస్టులో గాని, నాన్ - గెజిటెడ్ పోస్టులో గాని, చాలా అక్రమాలు, అన్యాయాలు జరిగాయని చెప్పడంలో సందేహంలేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్టేట్స్ రీఆర్గనైజేషన్ ఆక్టు క్రింద ఒకటి, రెండు basic principles పెట్టడం జరిగింది. ఆ principlesను యూనిఫారంగా అన్ని డిపార్టుమెంట్సుకు వర్తింపజేస్తే యీ పరిస్థితి వచ్చేది కాదు. ఎక్కడెక్కడ advantage గా వుంటే అక్కడ ఆంధ్రా ఎంప్లాయీస్‌కు అనుగుణంగా twist చేసి, interpret చేసి ఆ విధంగా చేయడం జరిగింది. మచ్చుకు నేనొకటి చెబుతాను కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు తీసుకుందాము— ఆంధ్రలో కో-ఆపరేటివ్ సబ్-రిజిస్ట్రార్స్ వున్నారు. ఇక్కడ లేరు. సీనియర్ యినస్పెక్టర్సు వున్నారు. కో-ఆపరేటివ్ సబ్-రిజిస్ట్రార్ pay scale— రూ. 150 నుండి 200 రూ. ల వరకు. ఇక్కడ సీనియర్ యినస్పెక్టర్ స్కేల్—రూ. 150 నుండి 225 వరకు. ఫార్మర్ మద్రాసు రాష్ట్రానికి చెందిన కొందరు మైసూరు రాష్ట్రానికి పోవడం జరిగింది. ఫార్మర్ హైదరాబాద్ రాష్ట్రానికి చెందినవారు కూడా మైసూరు రాష్ట్రానికి పోవడం జరిగింది. అయితే ఫార్మర్ కర్నాటక ఏరియా సీనియర్ యినస్పెక్టర్స్‌ను, ఫార్మర్ ఆంధ్ర— మద్రాసు—రాష్ట్రాల యొక్క కో-ఆపరేటివ్ సబ్-రిజిస్ట్రార్స్‌ను అక్కడ equate చేశారు. కాని, వారు యిక్కడ మాత్రం—"Sub-Registrars of the Co-operative Department have been equated with the Assistant Registrars who are gazetted officers.' ఈ విధంగా ఒక అన్యాయం మాత్రం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విధంగా ఒక్కొక్క డిపార్టుమెంటును తీసుకుని, లోతుపాతులకుపోతే, ఏ విధంగా twist చేశారో, Various levels యిది ఏ విధంగా జరిగిందో తెలుస్తుంది. దానికి ఒకరు బాధ్యులు అనుకోవడం పొరపాటు Services integrate కాకపోవడంవల్ల various levels లో యీ విధంగా జరిగిన మాట వాస్తవం. ఇటువైపు మిత్రులు మాట్లాడుతూ— 'తెలంగాణాలో candidates లేరు కాబట్టి temporary గా వారిని తీసుకు రావలసివచ్చింది' అన్నారు. ఈ మాట పదే పదే చెప్పడం జరుగుతున్నది. తెలంగాణాలో qualified graduate గాని, qualified H. S C. Candidate గాని కావాలనే condition లేదు. Unqualified వారే వేల సంఖ్యలో యిక్కడ ఉపాధ్యాయులుగా వున్నారు. ఈ రూలును యీ ప్రాంతానికి extend చేయవద్దని తెలంగాణా రీజనల్ కమిటీ—ఎడ్యుకేషన్ సబ్-కమిటీ వారు ఎన్నో రిపోర్టుల్లో తెలియజేయడం జరిగింది. Untrained graduates ను యిక్కడ appoint చేయిండని చెప్పడం జరిగింది. ట్రెయినింగ్ కాలేజెస్ యిక్కడ ఎక్కువ పెట్టండని చెప్పడం జరిగింది. కాని, అదేమీ జరగలేదు.

ఇకపోతే, సర్‌ప్లస్ గురించి చెప్పవలసిన అవసరమున్నది. నేను broad గా కొన్ని విషయాలు మాత్రం చెబుతాను. ప్రతి సక్సెసివ్ ఫైనాన్స్ మినిస్టర్. గోపాలరెడ్డిగారినుండి నేటి వరకూ, ప్రతిసారీ బడ్జెటులో తెలంగాణా

సర్‌ప్లస్ సెస్ విషయం వచ్చినప్పుడు—ప్రతి plan లోనూ చివరి మూడు సంవత్సరాలలో ఖర్చు పెడతామని వరుసగా అందరూ చెప్పడం జరిగింది. కానీ, ఆచరణలో మాత్రం ఏమీ జరగలేదు. ఈ ఎస్యూరెన్సెస్ మ్యూజియం పీసెస్‌గా వుండిపోయాయి. దాని రియాక్షన్ ఎట్లా వుంటుందో తమరే గ్రహించవలసినదిగా కోరుతున్నాను. మొదటి రెండు ప్రణాళికల కాలములో మొత్తం 553 కోట్లు ఖర్చు పెట్టారు. అందులో 188.60 కోట్లు మాత్రం plan schemes, మిగతా అంతా non-plan schemes క్రింద. 503 కోట్లు ఖర్చు పెట్టారు ఆంధ్రలో అందులో 185.06 మాత్రం plan; మిగతాఅంతా non-plan schemes క్రింద. 3 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో 1004 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అందులో 552 కోట్లు మాత్రం plan expenditure. Outside the plan, ఖర్చు పెట్టమని, సర్‌ప్లస్ సెస్ నుండి ఖర్చు పెట్టమని, ఎప్పుడవసరమైతే అప్పుడు రీజినల్ కమిటీ రెవ్యూ చేస్తూ అడుగుతూనే వున్నది. సర్‌ప్లస్ సెస్ నుండి ఖర్చు పెట్టడానికి వీలులేదు—స్టేట్ రిసోర్సెస్ తక్కువ వున్నవి కాబట్టి మాచింగ్ గ్రాంట్ సెంటర్ నుండి రావాలి; అందువల్ల యీ రిసోర్సెస్ అన్నీ వుపయోగించి plan schemes తీసుకోవాలని అన్నారు. ఇక్కడ యిన్ని కోట్లు సర్‌ప్లస్ సెస్ పూనుకుని కూడా, ఏమీ ఖర్చు పెట్టకుండా వున్నప్పుడు తెలంగాణాకు న్యాయం జరిగిందని అనుకోవాలా? అని అడుగుతున్నాను. కొందరు మిత్రులు అన్నారు—స్కూల్సు వచ్చాయి; ఎలక్ట్రిసిటీ వచ్చింది; డెవలప్‌మెంటు జరిగింది' అని మా ఆదాయాన్ని పురస్కరించుకుని, మా ఏరియాను పురస్కరించుకుని, మా వెనుకబడిన తనాన్ని పురస్కరించుకుని ఎంతయితే అభివృద్ధి కావాలో ఆమేరకు అభివృద్ధి కాలేదంటున్నాను తప్ప అసలు కాలేదని కాదు. ఆ విధంగా percentages calculate చేసి చూస్తే—యీ percentages misleading గా వుంటాయి. మనం ఎట్లా present చేయదలచుకుంటే అట్లా present చేయవచ్చు. కాబట్టి, కాలేదని ఎవ్వరూ అనడం లేదు. కాని, న్యాయంగా మాకు రావలసిన డబ్బు రాలేదు. సర్వీసెస్‌లో పాటించబడవలసిన సూత్రాలు పాటించబడలేదు—వీటి అన్నిటి క్యూములేటివ్ ఎఫెక్టే యీ అసంతృప్తికి కారణం అని చెబుతున్నాను. ప్రధానంగా యిందుకు మామీదకూడ బాధ్యతవుంది. తెలంగాణా లెజిస్లేటర్సు పొలిటికల్ లెవెలులో ఎన్నడూ ఎస్సర్ట్ చేసుకోలేదు. పొలిటికల్ లెవెలులో ఎస్సర్ట్ చేసుకుంటే యీ పరిస్థితి వచ్చేది కాదు. ప్రజాస్వామ్యములో లాబీయింగు అనేది చాలా ఇంపార్టెంటు ఫంక్షను ఏ ప్రాంతం ఎం. ఎల్. ఏ. లు ఎఫెక్టివ్‌గా లాబీయింగు చేసుకోగలిగితే వారు తమ హక్కులను పొందగలుగుతారు. ఫార్మర్ హైదరాబాదు స్టేటులో ది హైదరాబాద్ అగ్రికల్చరల్ ఆండ్ టెనెన్సీ యాక్టు మొత్తం భారత దేశంలోనే చాలా ప్రోగ్రెసీవ్ యాక్టు అన్నారు. దానిని ఆంధ్ర ప్రాంతానికి ఎక్స్‌టెండు చేయడానికి సక్సెసివ్‌గా ముగ్గురు రెవిన్యూ మినిస్టర్సు ఫెయిల్ అయిపోయారు మా పార్టీలో మేమే సక్సెస్‌ఫుల్‌గా కాబొటేజ్ చేయగలగాము. అంటే ఆ ప్రాంతంవారు ఎంత ఎఫెక్టివ్‌గా లాబీయింగు చేసి ప్రోగ్రెసీవ్ మెజరునుకూడా ఎక్స్‌టెండ్ చేశారో తెలుస్తుంది.

అదేవిధంగా మేము మా హక్కులను రక్షించుకోనలేకపోయామనడంలో సందేహం లేదు. తెలంగాణా మంత్రులు ఇప్పుడున్న మంత్రులు కానీ, ఆనాటినుంచీవున్న మంత్రులు కాని పొలిటికల్‌గా ఎస్సర్ట్ చేసుకోవడం లేదనడంలో సందేహం లేదు. టోటల్‌గా ఎప్పటికప్పుడు ఎస్సర్ట్ చేసుకుంటే యీనాడు యీ పరిస్థితి వచ్చేది కాదు. ఈనాడు యీ పరిస్థితులకు మేముకూడ బాధ్యులము. ఈవేళ పొరపాటు జరిగింది, తప్పిదము అయింది అని ఒప్పుకుంటే ఏమీ ప్రమాదాలు రావు. ఈ పొరపాటును ఓన్ చేస్తేనే మనమీద సస్పిషన్ దూరం అవుతుంది, ప్రజలు మనలను సంకోచించకుండా వుంటారు, చిత్తశుద్ధితో యిప్పటికైనా రియలైజ్ చేసినారు అనుకుంటారు. మనం పోజిటీవ్‌గా ఏదైనా చేయాలి. నెగటీవ్ అప్రోచ్ తీసుకోవడం చాలా పొరపాటు. నెగటీవ్‌గా ఇప్పుడు యీాయనది తప్పు, ఆయనది తప్పు, అనడం వల్ల యీ సమస్య పరిష్కారం కాదు. పోజిటీవ్‌గా, యిది చేయదలచుకున్నాము, యీ సాధక బాధకాలు వున్నాయి, యీ విధంగా ముందుకుపోతున్నాము అని చెప్పవలసిన అవసరం యీ సభకు వున్నదని మనవిచేస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, రెండు నెలలకు పైగా ఇక్కడ గొడవలు సాగుతున్నాయి. ఈ గొడవలు సాగడానికి కారణం, దానికి బాధ్యులు కాంగ్రెసు మంత్రులు, కాంగ్రెసు ఎం.ఎల్.ఏలు, కాంగ్రెసువారు అని నేను వారిపైన నేరం మోపుతున్నాను. రెండు నెలలనుంచి జరుగుతున్న యీ గొడవల గురించి ముఖ్యమంత్రిగాని, ఇతర మంత్రులుగాని — వారికి అసలు యీ గొడవలను అణచాలని ఎవ్వరికీ లేదు. నేడు పిల్లలను ఉద్రేకంలోకి తెచ్చారు. అసలు స్టూడెంట్సు యీ యిస్యూ తీసుకోడానికి కారణం ఏమిటి? లింగ్విస్టిక్ బేసిస్‌పైన 1956 లో ఆంధ్ర, తెలంగాణాలు కలవాలన్నప్పుడు ఒక అగ్రిమెంటుకు రావడం జరిగింది. అప్పుడు తెలంగాణాలో అందరికీ ఆంధ్రలో కలవాలని లేదు. మంత్రులలోకూడ కొంతమంది సెపరేట్ తెలంగాణాయే వుండాలని, కొంతమంది విశాలాంధ్ర కావాలని అన్నవారు వున్నారు. అప్పుడు నెహ్రూగారు, లాల్‌బహదూర్ శాస్త్రిగారు మీరంతా ఒకభాషవారు, ఒక ఒప్పందానికి రావాలి, ఒక రాష్ట్రంగా కావాలి అన్నారు. ఈ నాడు ఆ ఒప్పందంమీదనే యీ గొడవలు జరుగుతున్నాయి. దానిని జంటిల్‌మన్స్ అగ్రిమెంటు అన్నారు. అందులో మొదట ఆంధ్రనుంచి ముఖ్యమంత్రి అయితే, తెలంగాణానుంచి డెప్యూటీ ముఖ్యమంత్రి వుండాలని, తెలంగాణా ఆదాయం తెలంగాణాలోనే ఖర్చుచేయాలని, 2:1 రేషియో ప్రకారం ఆంధ్ర తెలంగాణా వారలకు నౌకరీలు యివ్వాలని వున్నాయి. ఆ జంటిల్‌మన్స్ అగ్రిమెంటులో వున్నది ఒక్కటి అయినా అమలులోకి వచ్చిందా? ఒక్క ఐటం అయినా వచ్చిందా? ఇక్కడ మొదట సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారు, ఆ తరువాత రెండవ ముఖ్యమంత్రి సంజీవయ్యగారు. ఆయన టైములో రంగారెడ్డిగారికి డెప్యూటీ ముఖ్యమంత్రి పదవి యిచ్చారు. ఆ తరువాత మూడవ ముఖ్యమంత్రికూడా ఆంధ్రవారే. ఆ ఒప్పందం చేసిన తరువాత ఆ ఒప్పందం ప్రకారం ఎందుకునడవలేదు? ఈనాడు మనలో యీ భేదాలు రావడానికి కారణం ఏమిటి? బ్రహ్మానందరెడ్డిగారు యీ

పద్ధతిని ఎందుకు తొలగించారు? ఇప్పుడు మీకు 9 మంది మంత్రులను ఇచ్చాము అంటున్నారు, యీ మంత్రులు మాకు ఎందుకు? వీరిలో ఒక్కరుకూడ పనికి వచ్చే మినిష్టరులేరని నేను చెబుతున్నాను. ఈ మంత్రులుకూడ మాకు అక్కర లేదు. ఈ నాడు ఇన్ని గొడవలు జరుగుతున్నా, పిల్లలను తుపాకి గుళ్ళతో కాల్చిపారేస్తున్నా ఒక్క మినిష్టరుకూడ వచ్చి అడగలేదు. అటువంటప్పుడు మాకు యీ మంత్రులు ఎందుకు? కాంగ్రెసుపార్టీ మీటింగు జరిగినప్పుడైనా యీ మంత్రులుగాని, కాంగ్రెసు సభ్యులుగాని ఇట్లా అన్యాయం జరుగుతోంది, తెలంగాణా వారికి పనులు— సర్వీసెస్‌లో ఉద్యోగాలివ్వడం లేదు, ఉన్నవారికి సినియారిటీ దెబ్బ తింటోంది, ఆఫీసరులకు దెబ్బ వస్తోంది. ఎక్కడచూచినా అన్యాయాలు, అల్లకల్లోలాలు జరుగుతున్నాయి అని తెలిసివుండికూడా యీ మంత్రులు తమ రొట్టెముక్కలకు ఆశపడా మాట్లాడక ఊరకుంటున్నారు? లక్షలాది ప్రజలు మమ్ములను ఎన్నుకున్నారు. వారికి నచ్చచెప్పాలనే అభిప్రాయం వారికి వున్నదా?

శ్రీ సి. వి. కె. రావు :— మినిష్టర్సు తప్పకుండా వచ్చేవారు దండలు వేస్తే. కాని రాళ్లు వేస్తే ఎవరు వస్తారు పాపం?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— చెప్పడానికి వేరే ఏమీ లేనట్లు ఎంత సేపూ యీ మినిష్టర్సునూ, కాంగ్రెసును తిట్టితే ఏమి వస్తుంది? ఆమె మంత్రులను, లెజిస్లేటర్సును అనవసరంగా ఎందుకు క్రిటిసైజ్ చేస్తున్నట్లు? If there are any points let her tell them. Why should she criticise the hon. Ministers and congress members?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— నేను ఎందుకు అడగవలసి వచ్చిందంటే- యీ ఒప్పందంకూడ కాంగ్రెసువారిలో వచ్చింది కాబట్టి. కాంగ్రెసు మంత్రులు, కాంగ్రెసు ఎం.ఎల్.ఏ లలో వచ్చింది కాబట్టి నేను యీనాడు వారిపైన నేరం మోపుతున్నాను. ఈ నాడు పిల్లలను, స్టూడెంట్సును ఎక్స్‌ప్లాయిట్ చేసేది వారు. ఒకవైపు బ్రహ్మానందరెడ్డి స్టూడెంట్సు. వేరేవైపు వేరే స్టూడెంట్సు. మాకు వ్యతిరేకంగావున్న స్టూడెంట్సును ఎక్కువ సంఖ్యలో పట్టుకొని జైళ్ళలో పెట్టండి అని పోలీసులకు చెబుతారువారు. పిల్లలు, పిల్లలమధ్య అన్యాయాలు చేసి మంత్రులు తమ పదవులలో వుంటున్నారు రిజైన్ చేయకుండా? ఒక్కరు కాదు అపొజిషను అంతా అడుగుతోంది రిజైన్ చేయమని, స్టూడెంట్సు అడుగుతున్నారు, అయినా మొఖాలు పెట్టుకొని అసెంబ్లీలో కూర్చుంటున్నారంటే నిజంగా సిగ్గుచేటు? ఇప్పుడు సెక్రటేరియటులో 60మంది ఆఫీసరులు వుంటే అందులో ఎంతమంది తెలంగాణా ఆఫీసరులు వున్నారు? కీ పోస్టులు ఎవరి చేతులలో వున్నాయి? చీఫ్ సెక్రటరీ ఎం. టి. రాజు. ఇదివరకున్న ఇద్దరూకూడ మూడుకోట్లరూపాయలు ప్రభుత్వానికి ముంచిపోయిన నంబియారు వున్నాడు. ఆయన సంజీవరెడ్డికి అనుచరుడు, అంతకుముందు వున్నవారు యింక ఎవరికో చుట్టమో, బంధువో లేక తెలిసినవారో....

Sri Konda Lakshman Bupuji :— The Chief Secretary is not here to defend himself. She cannot make statements about persons who are not here to defend themselves.

Smt J. Eshwari Bai :— I am very sorry to say. I am simply giving the facts, I am not attacking.

Mr. Deputy Speaker :—It is always better to avoid personal references.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— మన మంత్రులకు గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడిమి చూచుకోవడం అలవాటు.

Sri K. Vijaya Bhaskara Reddy :— She had made very serious allegations. She cannot make irresponsible statements.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— తెలంగాణాలో బావులు, చెరువులు, నదులు యిచ్చివుండగా—పోచంపాడు ప్రాజెక్టుకు బూర్గుల రామకృష్ణారావుగారు వున్నప్పుడు 120 కోట్ల రూపాయలు వేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 40 కోట్లే పెట్టారు. 40 కోట్లు పెట్టినా యీ 13 సం. లలో 11 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. దీని ప్రకారం అంచనావేస్తే 40 కోట్లు ఖర్చు పెట్టడానికి ఇంకా 29 ఏండ్లుపోవాలి. అప్పటికి ఈ ప్రభుత్వం వుంటుందో, ఊడుతుందోకూడా తెలియదు. పోచంపాడు ప్రాజెక్టు క్రింద ఆరు జిల్లాలు బాగుపడేవి. దానిని కూడా తీసుకోకుండా నెగ్లక్టుచేసారు. నిజాంసాగరు క్రింద నీళ్లు రావకంవల్ల చెరుకు పండించుకోకపోవడంవల్ల చక్కెర ఫ్యాక్టరీలు మూసివేసారు. ఎంతోమంది కార్మికులకు 'పని దొరక్క బ్రతకడం కష్టంగా ఉంది.' ఐదు వేలు నాన్ ముల్కీలకు ఉద్యోగాలు ఇచ్చారన్నారు. వారందరికి సర్టిఫికేట్లు ఎట్లా వచ్చాయి? వారికి సంవత్సరానికి 144 లక్షలు ఖర్చు అవుతోంది. ఇన్ని సంవత్సరాలుగా 14.40 కోట్లు ఖర్చు ఐనదన్న మాట. 74 కోట్లు మాకు రావలసి ఉంది. హైదరాబాదు బడ్జెటు టాడీ బడ్జెటు. సర్‌ప్లస్ బడ్జెటు. ఆ సర్‌ప్లసంతా ఎక్కడికి పోయింది. ముఖ్యమంత్రిగారు 80 కోట్లు ఇవ్వడానికి తయారుగా ఉన్నానని ఎన్.జి.వో.ల మీటింగ్‌లో చెప్పారు. 72 కోట్లు మాకు రావలసి ఉందని మేము అంటున్నాము. ఈ డబ్బు అంతా ఏమి చేసారని అడుగుతున్నాను. 19 వ తేదీనాటి ఆల్ పార్టీ మీటింగ్ That is a hasty meeting. అది ఎందుకు పెట్టారంటే నేను ఒక్కణ్ణి తిట్లు తిట్టడం ఎందుకు, ప్రతిపక్షం వారిని కూడా తిట్టాలని సంతకాలు తీసుకున్నారు. 23 వ తారీఖు లోపల అన్నీ సెటిల్ చేస్తాం అన్నారు. ఏమి సెటిల్ చేసారని అడుగుతున్నాను. ఎంతమంది నాన్ ముల్కీలను పంపించారు? క్రొత్త పోస్టులను ఏ విధంగా క్రియేట్ చేస్తారు? అక్షయ పాత్ర పుచ్చుకుని కేంద్ర ప్రభుత్వం వద్ద భిక్షం ఎత్తుకుంటున్నాము. ఓవర్ డ్రాఫ్టులు అడుగుతున్నాము. క్రొత్త పోస్టులకయ్యే నాలుగు కోట్లు ఎక్కడనుంచి పెడతారు? ఇక్కడ రిజిష్టర్డ్ గ్రాడ్యుయేట్లు 8 వేల మంది ఉన్నారు. వారికి 12 సంవత్సరాలుగా సీనియార్టీ పోయింది వారికి పని దొరుకలేదు. వీటన్నింటివల్ల తెలంగాణా దెబ్బతిన్నది. కాబినెట్

సమావేశాలలో మంత్రులందరూ ఈ అన్యాయాలకు ఏమి చేయాలో ఒక్కసారైనా ఆలోచించారా? ముఖ్యమంత్రిగారు విజయవాడలో జనవరి 14 న ఒక మీటింగు పెట్టారు. అందులో ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మాట్లాడలేదు. విద్యార్థులతో, ఆంధ్ర ఛాంపియన్ మాదిరి మాట్లాడారు. Champion of Andhra not of Andhra Pradesh.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు:— 14 న కాదు, 24 న.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఐదు సంవత్సరాలు తరువాత ముల్కీ ఉండదని ఆయన చెప్పారు. 13 సంవత్సరాలుగా చేతకాని పని మూడు సంవత్సరాలలో చేస్తారని నమ్మకం ఏమిటని అడుగుతున్నాను. ఒక్క జిల్లా కూడా డెవలప్‌మెంటు కాలేదు. కాంగ్రెసు వారు మాట్లాడరు. పాము చావదు కర్రె విరుగదు అన్నట్లు మాట్లాడుతారు. వారి మనస్సులో ఉన్న మాటలు బైటకు చెప్పరు. ఇక్కడ మంత్రుల మొగం చూచి మాట్లాడాలి. మాకు అది అవసరం లేదు. తెలంగాణా వారికి న్యాయం జరగాలి. తెలంగాణా డబ్బు తెలంగాణాలో ఖర్చు చేయాలని మేము అడిగేది. పల్లెలలో బాధలు ఇంతా అంతా కాదు. బావులు లేవు. నీళ్లు లేవు. ప్రాజెక్టులు లేవు. నాలుగు వేల మనుష్యులను కూడా తీసివేయకుండా తెలంగాణావారికి అన్యాయం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారి ఉపన్యాసంపై రక్తపాతం జనది. అక్కడ ఇక్కడ కాలేజి స్టూడెంట్సును తుపాకులతో కాల్చివేసారు. సంగారెడ్డిలో కాని గజ్వేలులో కాని ఈ విధంగా తుపాకులతో కాల్చినప్పుడు ఒకరూ ఎందుకు బైటకు రాలేదని అడుగుతున్నాను. తెలంగాణా ఉద్యమం లీడర్‌లెస్ మువ్‌మెంటు. పిల్లలకు భయపడి మిలటరీని పిలిపించినారు. దక్కన్ క్రానికలులో వరుసగా రెండు రోజులు హెడ్ లైన్సు వచ్చాయి. మొదటి రోజున పాకిస్తానులో కాల్పులు. రెండవ రోజున ఆంధ్రప్రదేశ్‌లో మిలటరీని పిలిపించారు. తమకు కంట్రోలు చేయడం చేతకానప్పుడే మిలటరీని పిలిపించడం జరుగుతూంటుంది. పిల్లలతో ఏమి చేయాలో చేతకాక మిలటరీని పిలిపించారన్నమాట. పిల్లలకు నచ్చచెప్పలేక వారిని చంపడానికి ఈ కుట్ర పన్నారన్న మాట. మీరు తీసుకున్న డెసిషన్‌పై కోర్టుకు పోయారు. అక్కడ వ్యతిరేకం జనది. ఇప్పుడు ఏమి కావాలి? ఒక్క పని జరగడానికి లేదు. కోర్టులలో తేలేటప్పటికి రెండు మూడు సంవత్సరాలైనా కావచ్చు. శాసన సభ కాలం పూర్తి కావచ్చు. అప్పటికి ముల్కీ గడువు పూర్తి అవుతుంది. ఇక్కడి వారి స్థితి ఇంకా అధ్వాన్నమై పోతుంది. హరిజన ఆఫీసర్ల విషయంలో నేను ఒక్క ఉదాహరణ చెబుతాను. జి. సత్యనారాయణరావు అనే ఆయన కమర్షియల్ టాక్సు ఆఫీసరుగా అప్పాయింట్ జనాడు. ఈ నాడు కూడా కమర్షియల్ టాక్సు ఆఫీసరుగానే ఉన్నాడు. ఆయన చేతిక్రింద ఎల్.డి.సిలుగా ఉన్న వారు ఈ రోజున డిప్యూటీ కమిషనర్లు జనారు. ఆ విధంగా ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. నల్లగొండలో ఫారెస్టర్లను వేసారు. ఒక్క నెల పని చేసేటప్పటికి సర్వీసు టెర్మినేట్ చేసారు. అందులో షెడ్యూల్డ్ కులాలవారున్నారు. ఎంతవరకు ప్రజలు ఊరుకుంటారని అడుగుతున్నాను. రాయలసీమ కాన్ఫరెన్సులో

పాల్గొన్న మంత్రి తిమ్మారెడ్డిగారు సపరేట్ తెలంగాణా కావాలనే వారు ట్రెయిటర్సు అన్నారు. ఆ వివాదం ఎందుకు వచ్చింది? 12 సంవత్సరాలైనా పాకిస్తానులోను హిందూస్తానంలోను ఉన్నట్లు ఉన్నామా? ఈ పరిస్థితులకు కారణం ప్రభుత్వం, మంత్రులు కాక మరెవ్వరని అడుగు తున్నాను. బాధ్యతగల అగ్రికల్చరు మినిష్టరు శ్రీ తిమ్మారెడ్డిగారు తెలంగాణావారిని ట్రెయిటర్స్ అని ఏ విధముగా అంటారు? అట్లా అనడానికి ఆయనకు ఏమి ధైర్యం?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—స్పీకరుగారు చెప్పారుగదా. ఏదయినా ఉంటే మోషన్ యిమ్మన్నారు కదా.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇస్తాను. నేను యింకా ఎక్కువ చెప్పాలంటే చాలా ఉన్నాయి, కాని టైము చాలదు. It is all right. I will give that motion. I am demanding their resignations. మినిష్టర్సులో చైతన్యం రావాలి. ప్రస్తుత పరిస్థితికి కాంగ్రెసువారే కారకులు. మనందరం కలిసిమెలసి ఉండాలంటే కాంగ్రెసు మినిష్టర్సు రిజైన్ చేయాలి అని మనవి చేస్తూ ముగిస్తున్నాను.

డాక్టర్ టి.వి.యస్. చలపతిరావు :—నో కాన్ఫిడెన్స్ మోషను ప్రతిపాదించడానికి తగినంత స్ట్రెంగ్త్ లేకపోయినా ఈ విధంగా డిమాండు చేయడంలో అర్థం ఏముంది అధ్యక్షా.

శ్రీ టి.సి. వెంకన్న (ఉరవకొండ) :—అధ్యక్షా, రెండు దినాలనుంచి జరుగుతున్న చర్చలు చూస్తున్నప్పుడు జరిగిన విషయాలు తెలుస్తున్నవి. దేశం మొత్తంమీద తెలుసును. రాష్ట్రం మొత్తంమీద తెలుసును. దీనిని పరిష్కారం ఎలా చేస్తారని ప్రజానీకం చూస్తున్నది. దానికి పరిష్కారమార్గం ఆలోచన చేయకుండా ఏదో బ్రహ్మాండమయిన తప్పులు జరిగాయని ప్రపంచం మునిగిపోతున్నదని తెలంగాణా ఏమయిపోతుందని బ్రహ్మాండమయిన ఉద్యమం చెలరేగినట్లు చిత్రాలు కనిపిస్తున్నాయి. ఒకరిపైన ఒకరు ఆపాదించుకుని విమర్శించుకుంటున్నారు. దేశంలో రాష్ట్రంలో ఏర్పడిన అపోహాలను కల్పించేటటువంటి వాతావరణాన్ని ఎలా పోగొట్టుకోవాలి? మనం ఎలా ముందుకు నడవాలి, అల్లరులను ఎలా పోగొట్టాలి, ఏ విధముగా పోగొట్టాలి అనే ఆలోచనకు సంబంధించిన ప్రతిపాదన చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. విశాలాంధ్ర కాంగ్రెసువారి సొత్తుకాదు, స్వతంత్రపార్టీవారి సొత్తుకాదు. దేశంలో ఉండే రాజకీయ పార్టీలు అన్నీ కలిసి విశాలాంధ్ర కావాలని సాధించినవి.ఎన్నో ప్రాణాలు పోగొట్టుకున్నారు. త్యాగాలు చేశారు. కష్టాలకు గురి అయినారు. ఆ విధముగా సంపాదించినవారికి తెలుస్తుంది దానిలో ఉన్న కష్టం. ఇప్పుడు కొందరు విశాలాంధ్రను ముక్కలు ముక్కలుగా చేయడానికి చేస్తున్న ప్రయత్నం మంచిదికాదు. రాష్ట్రంలో ఉండే ప్రజలందరు ఐకమత్యంగా ఉండాలని మనవి చేస్తున్నాను. ఈ దినం ఆందోళనకు కారకులు ఎంత జనాభా ఉన్నారు? ఇది ప్రజా ఉద్యమం అంటున్నారు. ఇది ప్రజా ఉద్యమం కాదని నేను అంటున్నాను.

ప్రజల కష్టాలను గమనించకుండా ప్రజలు తినడానికి తిండిలేకుండా బట్టలేకుండా ఉండే జనాభా ఎంత ఉంది, ఎంత పర్సెంటేజ్ ఉందని అడుగుతున్నాను. ఎవరో కొంతమంది వారి స్వార్థం కొరకు చేస్తున్నారు. నేను అసెంబ్లీ ఏర్పడినప్పటి నుంచి చూస్తున్నాను. నేను శాసన సభ్యుడుగా ఉన్ననాటినుంచి చూస్తున్నాను. తెలంగాణా సౌకర్యాలగురించి వ్యతిరేకంగా మాట్లాడిన పాపాన ఎవరూపోలేదు. తెలంగాణా హక్కుల గురించి జంటిల్మెన్ అగ్రిమెంట్ గురించి సపోర్టు చేస్తూనే అందరూ మాట్లాడుతున్నారు. అయితే కాంగ్రెసు ప్రభుత్వం వచ్చినప్పటినుంచి బొత్తిగా డెవలప్‌మెంటు జరగలేదంటే నేను అంగీకరించను. డెవలప్మెంట్ జరిగింది. ఎంతవరకు జరిగింది. అందరికి జరిగింది. ఎక్కడలోపం ఉంది అని ఆలోచించుకోవాలి. ఎక్కడ లోపం ఉందంటే స్టేటుకు స్టేటుకు మధ్య ఇంబ్యాలెన్స్ పోగొట్టడానికి ప్రయత్నం సెంట్రల్ గవర్నమెంటులో లేదు. డిస్ట్రిక్టుకి, డిస్ట్రిక్టుకి మధ్య యింబ్యాలెన్స్ పోగొట్టే ప్రయత్నం స్టేటు గవర్నమెంటులో లేదు. దీనిని గురించి పోగొట్టడానికి ప్రణాళికలు తయారు చేస్తే, పంచవర్ష ప్రణాళికల గురించి మహాలనోబిస్ కమిటీవారు ఏమి వ్రాశారంటే The rich hvae become richer; poor have become poorer. అటువంటి విషయాలు వ్రాసినప్పటికి ప్రజా ఉద్యమం రాలేదు. అసలు తెలంగాణా వారికి ఉద్యోగాలు లేకుండా చేశారా? ఉద్యోగాలు యిస్తూ వచ్చారు. ఏదో కొంచెం తప్పులు ఉన్నాయంటే ఆ తప్పులు నిజం అయితే వాటిని ప్రభుత్వం యింటెన్షనల్‌గా చేస్తుంటే రీజియనల్ కమిటీవారు ఏమి చేశారు? ఆ దినం నుంచి ఈ దినంవరకు ఏమిచేశారు? రీజియనల్ కమిటీలో ఉండే సభ్యులు రిజైన్ చేసి బయటకు రావాలని చెబుతున్నాను. 1962 లో యిండిపెండెంటు శాసనసభ్యునిగా వచ్చినప్పటినుంచి వింటున్నాను. కాని 1968 నవంబరులో మాత్రం విమర్శలు విన్నాను. ఏదో జరిగిపోయింది. లాప్సెస్ జరిగాయంటే ఆ తప్పు ఒకరిదికాదు. అందరిమీదా ఉన్నది. ప్రభుత్వంపైన తప్పువేసి మెంబర్సు తప్పులేదని ఎస్కేప్ కావడానికి వీలులేదు. ప్రభుత్వంపైన ఉంది, రీజియనల్ కమిటీపైన వుంది, శాసనసభ్యులపైన వుంది. ఈ రకమైన విమర్శలు 1968 నవంబరులో వినిపించాయి కాని, అంతకుముందు వినిపించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణావారికి ఉద్యోగాలగురించి ఎక్సెస్‌గా ఉన్న డబ్బుగురించి మాత్రమే విమర్శలు వినబడుతున్నాయి. దీనికి పరిష్కారమార్గం ఆలోచించాలి. ఈ విషయాలను పార్టీ దృష్టితో ఆలోచించకూడదు. జాతీయ సమస్యగా భావించి పెద్దలంతా కూర్చుని పరిష్కార మార్గం ఆలోచించి సెటల్‌చేయవలసిన అవసరం ఉంది. ఇబ్బందులు వస్తాయి. కోర్టుకు పోతారు. దానికి ఎవరిని ఏమి చేయమంటారు? పరిష్కారమార్గం కనుక్కోవాలి. కోర్టుతీర్పును అధిగమించి వ్యతిరేకంగా కాకుండా ఎలా పరిష్కారం చేయాలి? ఆ విధముగా ఆలోచించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఒక తప్పుగా ఒకరిపైన వేయడానికి ప్రయత్నం చేయకూడదు. దానికిది టైము గాదు. రాయలసీమ మహాసభ గురించి ప్రస్తావించారు. అక్కడ ఏమి జరిగిందో అది మీకు తెలియదు. ఏదో టైము వచ్చింది కదా రగడచేయాలనే అభిప్రాయంతో

జరిగినది కాదు. ఆ విధముగా అనుకోవడమే పొరపాటని మనవి చేస్తున్నాను. రాయలసీమ ప్రజల హక్కులు మాత్రమే కాకుండా వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఆంధ్రులు గాని, తెలంగాణావారు గాని రాయలసీమ వారిని ప్రక్కకు పొమ్మనమని అన్నా ప్రక్కకుపోము అని మనవి చేస్తున్నాను. అనుమానము పూసినా Soap తో శుభ్రము చేసుకొని మేము వెళ్లే స్థితిలో లేము అని చెప్పడానికి సిద్ధముగా వున్నాము. సన్యాసి సన్యాసి రాచుకొంటే బూడిద రాలుతుంది అన్నట్లు ఆంధ్రప్రదేశ్ ఒక్క సర్కారు జిల్లాలవారిది కాదు. దేశములోని ఆస్థి అందరికి సంబంధించినది. Development activities జరుగుతున్నవి. సర్కారు ప్రాంతములో అభివృద్ధి జరిగితే ఆ ఆదాయము తీసుకువచ్చి ఖర్చు చేసుకొనే అధికారము చట్టమువలన మనకు వుంది. ఉపన్యాసాలు చేయడము కాదు. ఎవరికి కావలసినట్లువారు మాట్లాడుతున్నారని అనుకొంటారు. తుఫానువచ్చి కొట్టుకొని పోతూవుంటే సామాను చూసుకోవాలని అనుకొంటూ వుంటే సామాను ఎత్తుకొని పోవడానికి ఇంకొకరు చూస్తూ వుంటారు అందువల్ల ఈ పరిస్థితి నుంచి బయట పడేదానికి ప్రయత్నము చేయాలి. జిల్లాకు, జిల్లాకు వున్న imbalance ని తొలగించడానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) - مسٹر اسپیکر سر - اب تک جو مباحث ہوئے ہیں اوس سے مین جو اندازہ قائم کرسکا ہوں وہ یہ ہے کہ کافی سے زیادہ تلخ چیزین ہوئی ہیں - جہاں تک تلنگانہ کا تعلق ہے اسکو حکومت نے بھی محسوس کیا اور دوسرے تمام لوگوں نے بھی کہ تلنگانہ کے ساتھ ناانصافی کیگئی - لیکن اس تعلق سے جسطریقہ سے مباحث ہورہے ہیں - میں سمجھتا ہوں کہ اس سے اور زیادہ تلخی پیدا ہوگی - جو غلطی حکومت سے ہوئی اور تلنگانہ کے تعلق سے جو ناانصافی ہوئی اسکو ختم کرنے کے لئے مین سمجھتا ہوں کہ اگر آندھرا کے لوگ بھی تسلیم کریں کہ واقعی تلنگانہ کے ساتھ ناانصافی ہوئی اور جو رقم تلنگانہ کی آندھرا میں خرچ ہوئی اسکو تلنگانہ میں خرچ کیا جائے تو مین سمجھتا ہوں کہ خوشگوار ماحول میں مسئلہ حل ہوسکتا ہے - لیکن اگر ہم جذبات کی رو مین بہہ جائیں گے تو عوام کے جذبات اس تعلق سے اور ابھرینگے - یہاں بہت سی ناانصافیاں ہوئی ہیں - مثال کے طور پر حیدرآباد کے اندر جو دودھ آتا ہے - وہ باہر سے آتا ہے - ۵۴ ہزار لیٹر دودھ جسکی قیمت تقریباً ستر ہزار روپیہ ہوتی ہے -

خود ہمارے وزیر اطلاعات نے جو تلنگانہ کے تعلق سے فیاکٹس پیش کئے ہیں وہ یہ کہ بہت سے مطالبات کو قبول کرلیا گیا ہے - آر - سی - کے - لیکن سوال یہ پیدا ہوتا ہے کہ جن چیزوں کو قبول نہیں کیا گیا اسکو کابینہ کے پاس رجوع کیا گیا اس تعلق سے کچھ بھی نہیں ہے -

شہر حیدرآباد کے بعد آپ خود محسوس کرینگے کہ اسمبلی کے اندر بھی یہ مسئلہ ہے۔ ہم دیکھتے ہیں کہ اور بڑے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ اسمبلی کے اندر بھی آندھرا اور تلنگانہ کا مسئلہ کھڑا ہوا ہے۔ یہاں مسلسل ناانصافی کیجارہی ہے۔ سات اسسٹینٹ سکریٹریز کی جائیدادیں تھیں جن میں سے پانچ پر آندھرا کے آدمیوں کو ترقی دیگئی حالانکہ موزوں لوگ موجود ہیں۔ ایل - ایل - ایمس موجود ہیں لیکن اسکے باوجود انکے ساتھ انصاف نہیں کیا جاتا ہے۔ ایسی ہی مسلسل ناانصافی دیگر محکموں میں ہورہی ہے۔ سرکاری ملازمین کے تعلق سے انکے جائز مطالبہ کو قبول کرنا چاہئے ۔

خود حیدرآباد کے اندر جو چیزیں رونما ہورہی ہیں انہیں فوج اور پولیس کے ذریعہ سے ختم کیا جائے تو یہ غلطی ہے۔ آج زمانہ اتنا بدل چکا ہے کہ فوج اور پولیس سے قابو نہیں پایاجاسکتا جب تک کہ جن لوگوں کے ساتھ ناانصافیاں ہوئی ہیں انہیں دور نہ کیا جائے ۔ آج عوام خود ہم سے یہ سوال کرتے ہیں کہ حیدرآباد میں آندھرا کالونی - وجئے نگر کالونی - صنعت نگر کالونی اور نئی نئی کالونیز بنیں - وہاں پر نل - لائٹ اور ڈرینج کی تمام سہولتیں حتی کہ سمنٹ روڈ تک موجود ہے۔ لیکن اسکے بازو جو لوگ سو سو برس سے رہتے ہیں وہاں انکے باپ دادا رہتے تھے۔ وہاں نہ لائٹ ہے نہ نل ہے۔ کوئی انتظام نہیں ہے۔ یہ بنیادی فرق ہے۔ جسکی وجہ سے عوام میں موجودہ جذبات ابھر رہے ہیں ۔ کہ وہاں کے لوگوں کے لئے سب کچھ ہے اور یہاں کے لوگوں کیلئے کچھ نہیں۔ آج حیدرآباد میں پانی کی قلت ہے - پرانے شہر میں ایک ایک گھنٹہ بجلی فیل ہوتی ہے - جس سے انکا کاروبار متاثر ہوتا ہے۔ اور جو آندھرا کالونیز ہیں کیا وہاں بھی بجلی فیل ہوتی ہے - یہ ایک فرق موجود ہے۔ ہم چاہتے ہیں کہ یہ تمام فرق ختم کئے جائیں - لیکن یہ چیز نہیں ہوتی - اس کا نتیجہ یہ ہورہا ہے۔ کہ جذبات شدید ہورہے ہیں - طلباء نے اس مہم کا آغاز کیا منسٹرس نے نہیں - آج بھی وہ ختم نہیں ہوئی ہے۔ برابر ہڑتال جاری ہے۔ اور آج تک کسی نہ کسی شکل میں ایجیٹیشن جاری ہے۔ جب ہم یہ تسلیم کرتے ہیں کہ ناانصافیاں ہوئی ہیں - اور ان کو ختم کرنا ہے تو ہمیں انکو ختم کرنے کے لئے باقاعدہ طور پر جد و جہد کرنا ضروری ہے۔ پریشان حال لوگوں کے لئے ہمیں کچھ نہ کچھ کرنا ضروری ہے۔ ملازمین کے لئے - تعلیم یافتہ بیروزگاروں کے لئے - میڈیکل اور انجینیرنگ کالجس کے طلباء ہڑتال کئے ہیں کیونکہ مستقبل محفوظ نہیں ہے جسکی وجہ سے کسی نہ کسی طرح آج بھی ایجٹیشن چلرہا ہے۔ اسلئے ہمیں ان ناانصافیوں کو ختم کرنیکی کوشش کرنا چاہئے - سرکاری جتنے بھی اہم پوسٹ ہیں ان پر آندھرا کے لوگ ہیں۔ فاضلات کا حساب اکونٹنٹ جنرل دیگا تو آپ اسپر بحث کرینگے لیکن فی الحال جتنے اہم پوسٹ ہیں وہ تلنگانہ کے لوگوں کو دیکر حکومت

یہ بنا سکتی ہے کہ ہم یہ کررہے ہیں۔ ورنہ سیف گارڈز کے نام پر کبتک آپ اس چیز کو زندہ رکھینگے۔ آج سلدا کی کے رجحانات پیدا ہورہے ہیں۔ یہ کتنے افسوس کی بات ہے کہ آج ہمارے ہندوستان کے اندر کہیں شیوسینا کے نام پر کہیں کسی نام پر اور کہیں کسی اور نام پر تحریکیں چلرہی ہیں۔ ہمیں یہ غور کرنا پڑیگا کہ آخر یہ تمام چیزیں کیوں ہورہی ہیں۔ ان کی بنیادی وجہ کیا ہے۔ آج یہ زمانہ نہیں ہے کہ عوام کے حقوق کو دیچل کر کوئی ایک شخص اپنے ہاتھ مضبوط کرلے۔ تلنگانہ تحفظات اور دیگر مسائل ہیں تو اس میں اردو کا مسئلہ بھی ہے۔ سیف گارڈز میں اردو کے تعلق سے کیا ہے۔ مجھے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ کسی نے بھی اردو کے تعلق سے کچھ نہیں کہا۔ کسی نے یہ نہیں کہا کہ یہاں پر اقلتیں بھی رہتی ہیں یہ آواز کسی طرف سے نہیں آئی اور پھر جو لوگ جد و جہد کرتے ہیں تو اسپر دوسرا رنگ چڑھانے کی کوشش کیجاتی ہے۔ میں چاہونگا کہ اقلیتوں اور تلنگانہ تحفظات کے تعلق سے پورا پورا انصاف کیا جائے۔

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపురం) :— అధ్యక్షా, చాలా క్లోజుగా యీ డిబేటు అంతా విన్నాను. ఈ పరిస్థితులకు కారణం ఏమనేదానికి దాదాపు ఇక్కడున్న సభ్యులంతా తమ తమ అభిప్రాయాలు చెలిబుచ్చారు. నాకు ఈ పరిస్థితులకు కారణం ఏమనేదానికో ఒక భిన్నమయిన అభిప్రాయం ఉంది. దాని మీద ఆధారపడే బహుశా యీ పరిస్థితులను చక్కదిద్దడానికి ఒక మార్గం అన్వేషించాలనుంటుంది. ఈ పరిస్థితులకు ప్రధాన కారణం రీజనల్ డిస్పారిటీస్ అనండి లేకపోతే క్లాస్ డిస్పారిటీస్ అనండి లేక ప్రొవిన్షియల్ డిస్పారిటీస్ అనండి ఏదయినా సరే ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన ఆర్థిక, రాజకీయ, సాంఘిక ప్రణాళికల పర్యవసానమని మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ ప్రణాళికల పర్యవసానంవల్ల వచ్చిన వాటిని తొలగించాలంటే మొత్తం మొత్తంగా ప్రభుత్వం తన పరిపాలనా విధానాన్ని, ప్రణాళికా విధానాన్ని మార్చుకుంటే తప్ప తాత్కాలికమయిన ఏ కొద్ది మార్పులు చేసినా ఈ సమస్యను పరిష్కరించుకోగలుగుతామని నేను అనుకోను. నరసింహారావుగారు చెప్పారు. Lobbying is the most important factor in a democracy. అవును. ఈ డిమాక్రసీలో లాబీ ఇంపార్టెంటు ఫ్యాక్టరే, నోరున్నవాడో, డబ్బున్నవాడో, పలుకుబడి ఉన్నవాడో లాబీ చేయగలుగుతాడు తప్ప అవి లేనివాడు లాబీ చేయలేడు. నన్నడిగితే That is one of the symptoms of a crisis of democracy in which we are existing to-day. ఇది లాబీ డిమాక్రసీ తప్ప ఇది ప్రజల యొక్క సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని పరిశీలించి సమస్యలను పరిపూర్తి చేసే డిమాక్రసీ కాదు. ఆ కారణం చేతనే మనం యీ ఒక్క సమస్యేమిటి, దేశం మొత్తం మీద రాను రాను యీ సమస్యలు పెరిగి పోతున్నాయి తప్ప ఈ సమస్యలవల్ల ప్రజలలో ఏదో ఒక రూపంలో కోపోద్రిక్తులయిన ప్రజలు వీధులలోకి వస్తున్నారు తప్ప దానిని అటువంటి శక్తి స్థోమత ఆర్థిక స్థోమతనండి, రాజకీయస్థోమతనండి, ప్రభుత్వ యంత్రాంగ

స్టోనుతనండి రాను రాను తగ్గిపోతూందనే వాస్తవాన్ని మనం గమనించాలి. రీజనల్ డిస్పారిటీల గురించి ఇంతగా మాట్లాడేవారు ఒక విషయాన్ని ఎప్పుడయినా ఆలోచించారా అని అడుగుతున్నాను. ఏదో దినం సర్వీసెస్ వల్లో, ఇతర కారణాలవల్లనో తాత్కాలికంగా వచ్చిన ఈ ఇబ్బందులు మనం తాత్కాలికంగానే చూస్తున్నాము. నేను ఒక విషయం అడుగుతాను. మన భారత దేశంలో సామ్రాజ్యవాదానికి అనుకూలమయిన ఆర్థిక విధానం అమలు పరచుతున్నాం కాబట్టి తెలంగాణాలో మనం ఏ పరిశ్రమయితే పెట్టాలని 1956 నుంచి కోరుతూ వచ్చామో ఆపరిశ్రమ సామ్రాజ్య వాదుల వత్తిడివల్ల, సామ్రాజ్య వాదుల అవసరాలవల్ల సామ్రాజ్యవాదుల కోరికలవల్ల, వారి లాభ తృష్ణవల్ల మనం ఇక్కడ పెట్టలేక పోయామనే విషయం ప్రభుత్వం అంగీకరిస్తుందా అని అడుగుతున్నాను. 1956 వ సం.లో కొత్తగూడెంలో ఫెర్టిలైజర్ ఫాక్టరీ పెట్టడం న్యాయమని ఫెర్టిలైజర్ ఎంక్వయిరీ కమిటీలో సూచించారు. ఆ కొత్తగూడెం తరువాత మరొక అనువయిన చోటు విజయవాడ అన్నారు కాని ఏ నాడు విశాఖపట్టణం పేరు చెప్పలేదు. మరి విశాఖపట్టణానికి ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ వచ్చేసింది. రెండవ ఫ్యాక్టరీకి లైసెన్సు ఇచ్చారు. దేనికిచ్చారు? భారతదేశం యొక్క అవసరాన్నిబట్టి ఇచ్చారా, లేక భారతదేశంలో ఉన్న ముడి సరుకులను మనం సంపూర్తిగా వినియోగించుకోగల అవకాశం విశాఖపట్టణంలో ఉంది. కొత్తగూడెంలో లేదని ఇచ్చారా? మరి కొత్తగూడెంలో ఉన్న ముడి సరుకులను మనం విశాఖపట్టణం తీసుకు వెళ్ళగలమా? అమెరికావారికి అవసరమయిన అమోనియాను, అమెరికావారికి అవసరమయిన నాఫ్తాను వినియోగించుకోడానికి గాను ఆ విశాఖపట్టణానికి ఫెర్టిలైజరు ఫ్యాక్టరీకి లైసెన్సు ఇస్తే ఇక్కడున్నటువంటి ఆంధ్ర దేశభక్తులు ఆ నాడు మొత్తం ఆంధ్రదేశానికి జరుగుతున్నటువంటి యీ దుర్మార్గాన్ని బట్టబయలు చేయడానికి సంకోచించారు. బట్టబయలు చేసినవారు నిరుపయోగమయిపోయారు ఆ కొత్తగూడెంలోనే ఫెర్టిలయిజరు ఫ్యాక్టరీ ఉండి ఉంటే రా మటీరియలు ద్వారా మనం యీ జనానికి ఇవ్వగలిగినటువంటి ఎంప్లాయిమెంటు పెరిగి ఉండేదా కాదా... కొత్తగూడెంలోనే మనం యీ ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ పెట్టి ఉంటే యీ నాడు మూలపడిన నిరుద్యోగాలకు కారణమయిన ఆ బొగ్గుగనుల మూతకు మనం ఆటంకం కలిగించి ఉండేవారమా కాదా? యీ సంగతి ఎవరికీ పట్టదు. రీజనల్ డిస్పారిటీ పేరుతో యీ నాడు జాతిమధ్య అనైక్యత ఉద్భవించింది ఈ రాజకీయాలను చూస్తుంటే నాకు ఒక్కొక్కసారి ఈ దేశంలో సామ్రాజ్యవాద వ్యతిరేక తత్వం ఎపుడయితే సర్వనాశనమయిపోయిందో అప్పుడు విషపూరితమయిన యీ దుష్ఫలితాలకు కారణం అవుతున్నది. కాబట్టి యీ దేశానికి మరొకసారి సామ్రాజ్యవాద వ్యతిరేక విప్లవం సంభవిస్తే తప్ప లేకపోతే యీ దేశం డిసింటిగ్రేషనుకు దారి తీస్తుందికాని ఇంటిగ్రేషనుకు మాత్రం దారి తీయదు. ఎంతయినా మాట్లాడతారు సమైక్యత గురించి. ప్రపంచంలో భావ సమైక్యతగాని, దేశ సమైక్యతగాని, ఆర్థిక సమైక్యతగాని, రాజకీయ పునాదులమీద ఆధారపడిన దేశ భావ సమైక్యత కుదురుతుంది తప్ప ఆపునాదుల మీదున్న భావ సమైక్యత వేరు. దేశ

సమయిక్యత వేరు యీ నాడు భారతదేశానికి స్వాతంత్ర్య పోరాటంలో సిద్ధాంతాన్ని వహించే పెద్దవారు యీ దేశానికి దేశ సమయిక్యత, భావ సమయిక్యత చేకూర్చలేరు. నాకిచ్చినదే కొద్ది టైము. రెండవది — నరసింహారావుగారు మాట్లాడుతూ తెలంగాణాలో ఒక భూసంస్కరణల చట్టాన్ని తెచ్చాను. ఆ చట్టాన్ని మీరు మీ దేశంలోను అమలు చేసుకోలేరు, మా దేశంలోను అమలు చేసుకోనివ్వ మనే విషయం చెప్పారు. ఆ చట్టం రావడానికి ప్రధాన కారణం వీరోచిత పోరాటం. ఆ తెలంగాణా ప్రజలు ఆ నాడు పోరాటం చేసినందువల్ల విధిలేక తాత్కాలికంగా తప్పించుకోవడానికి ఆ చట్టం తెచ్చారు. "తప్పించుకు తిరిగే వాడు ధన్యుడు సుమతీ" అన్నారు అప్పుడు వచ్చిన సమస్య నుంచి పెడ మార్గం పెట్టడానికి తాత్కాలికంగా తప్పించుకొనుటకు చేసిన చట్టం తప్ప అది అమలు జరపడానికి చేసిన చట్టంకాదు. ఇక్కడున్న జమీందారులందరూ ఆ నాడు తమ భూములు పోతాయనే భయంలో దొరికిన వాళ్ళందరికి భూములు అమ్మి వేశారు. నిజంగా ఆ భూసంస్కరణ చట్టాన్ని అమలు చేసియుంటే భూములను పంచియుంటే, యీ నాడు పరిస్థితులు యిల్లా వుండేవి కావు. ఈ జాతి స్వాతంత్ర్యం, జాతి సమైక్యత, జాతి అభివృద్ధి ప్రజల యిష్టానిష్టాల మీద ఆధారపడిలేదు. బ్రహ్మానందరెడ్డిగారున్నారు — వారు రేపు ఏమి అభివృద్ధి కార్యక్రమాలు పెట్టుతారో — ఆ బడ్జెటు నేను చూడలేదు — వీరు వంద కోట్ల రూపాయలు ఢిల్లీ వారికి యివ్వాలి. ఢిల్లీ వారు వేల కోట్ల రూపాయలు ఆ ఆ పై వారికి యివ్వాలి. It is the greatest drain on our economic resources that is taking place more than ever, more than even those days when we became independent 1940 కన్న, 1939 కన్న యీ నాడు the greatest drain of our resources is taking place to outside this country. దీనిని stop చేయకుండ యీ దేశంలో ఏమి అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతాయి? అది అసాధ్యం. కనుక — it looks as though everyone of us are talking through hats, please excuse me for this symbolic expression ఈ ప్రజల తిరుగుబాటు ఎందుకువస్తోంది? నాలుగేండ్ల క్రితం ఎందుకు రాలేదు? ఈదినం ఎందుకు వచ్చింది అంటే — crisis develop అయితే గదా? కేన్సర్ వ్యాధి ముదిరిన కొద్దీ రోగికి బాధ ఎక్కువ అవుతుంది; అతడి తన్నుకులాట ఎక్కువగు తుంది ఆదేవిధంగా నేటి సమాజంలో crisis ఆదశకు వచ్చింది, దీనికి ప్రధాన కారణం — 1947 నుంచి యీనాటివరకు pro-imperialist pro landlord policies and programmes అమలు జరిపి యున్నారు. కాబట్టి — the crisis is going to intensify, there is no doubt about it nobody can stop it. As I culd see, quite a number of you may not agree with it, what I could see is the only way out for this country to solve these problems of regionol disparities, growing class disparities, growing unemployment and growing economic crisis and more and more dependence and probably slavery to the imperialist monopolies can end and then only it can progress forward and that can end only through an extremely popular peoples revolution. ఈదినం వచ్చిన యీ తిరుగుబాటు — is it an expression of discontent? yes. But, is it being led in proper direction? 'No,' That is exactly the

point that is now maki g the people think properly. ఈనాడు వచ్చిన యీ ఉద్యమం, యీనాడు అనుసరిస్తున్న ఈ విధానాలు పర్యవసానం ప్రజలను ఆలోచింపచేయడానికి కారణభూతం అవుతోంది. They are thinking about it, might be tem poraril somebody might twist the whole movement in a wrong direction and take it in a wrong way. It won't be for long. ఎందుకంటే crisis intensify అయిన కొద్దీ జనంలో దీనిలోనుంచి తప్పించుకునేది ఎట్లాఅనే ఆలోచన ప్రారంభం అవుతుంది. This is the period of intensification of risis. ఈ పరిస్థితి అర్థంచేసుకొంటే తప్ప మనం యీమార్గం నుంచి బయటపడ లేము. 19 వ తేదీ అగ్రిమెంటు అమలుజరిపితే బయట పడతామనేది కాదు. కేన్సర్ రోగికి తలనొప్పివస్తే అమృతాంజనం వ్రాస్తే కొద్దినొప్పి తగ్గవచ్చును గాని అసలు నొప్పి తగ్గదు. ఈ సమస్యనంతటినీ జాగ్రత్తగా అర్థంచేసుకోవాలి. మన మొత్తం పాలసీలు ఎక్కడికి లీడ్ చేస్తున్నాయో చూస్తే దేశం మొత్తంమీద కనబడుతున్నదేమిటి?—మహారాష్ట్రంలో శివసేన, ఇక్కడ తెలంగాణా సమస్య, అక్కడ బెంగాల్ బీహార్, ఇటు మైసూర మహారాష్ట్ర సరిహద్దుల తగాదాలు చూస్తున్నాము. ఇది అంతా national scale మొత్తం total it of the effect of the rule of 20 years on wr ng lines which has led the country into dependence on somebodyelse and we have no independence in economic policies or in political lines. చూస్తే యీ crisis యొక్క intesification మాత్రమే. ఈ పరిస్థితులలో ప్రభుత్వానికి నేను ఏమి సలహాయివ్వగలను? Constructive suggestion యివ్వమంటే—the only constructive suggestion over all గా యీ ప్రభుత్వ పాలసీలు అన్నిటినీ topsy-turvy చేసి బయటపడటమే మార్గంతప్ప యింకొకటి లేదు. కాని అదినీ అమలు జరుపుతారని నేను నమ్మను; constructive criticism కావలెంటారు. Constructive criticism యివ్వడానికి అసాధారణ పరిస్థితులలో ఎట్లాయివ్వను? 10 వేల మందికి ఉద్యోగాలు యివ్వమంటే ఎట్లాసాధ్యం అవుతుంది? దివాలాతీసిన ప్రభుత్వంలో ఎట్లాయిస్తాము? పోచంపాడుప్రాజెక్టు వెంటనే కట్టమని చెబితే అది బ్రహ్మాండమైనటువంటి నిర్మాణాత్మకమైనటువంటి సలహాయే కాని దానికి 50 కోట్ల రూపాయలు చూస్తారా, ఎవరైనా అప్పుయిస్తారా? అంటారు. కాబట్టి it is not that such suggestions alone are constructive. The real constructive suggestion is to topsy-turvy the whole policy of the Governement from top to bottom, range it ag inst imperi lism, range it against landlor s, then alone you will have greater resources for development. Then alone you will bring the people forward to strive for their own development. Then alone the unity of the country and the unity of the State will stand and to such a situation the present crisi is leading. I' it leads successfully, then I will be extremely happy.

శ్రీ జె. మల్లారెడ్డి (పెద్దపల్లి) :— అధ్యక్షా, ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ ఏ ఆందోళన పరిస్థితిని ఎదుర్కొంటున్నదో దానిని దృష్టిలో పెట్టుకొని అయ్యన్న గారు యిక్కడ తీసుకువచ్చిన మోషన్‌మీద మనం చర్చిస్తున్నామంటే నేను అనుకొనేది యీ 12 ఏండ్లలో కాంగ్రెసు ప్రభుత్వం చేసిన పొరపాట్లను గురించి చర్చిస్తున్నాము. అచ్యన్నగారు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారిని [illegible]

నేరారోపణ చేశారు. నాకు బాధ ఏమంటే ఆక్షేపణకాము, బాధ యీ సభలో మొదటినుంచి ఉన్నటువంటి లచ్చన్నగారు, నాగిరెడ్డిగారు గౌతు లచ్చన్న, పుచ్చలపల్లి సుందరయ్యగారు అధ్యక్షా—తమరుకూడ, మీరందరూ పెద్దమనుషులున్నప్పటికి కూడా తెలంగాణా డెవలప్ ఏదైతే జరగాలో అది జరగని కారణంగా యివాళ జరిగే ఆందోళన దాని బాధ్యత నుండి ఎవరికివారు తప్పుకునే ప్రయత్నంచేసి ఒక్క ముఖ్యమంత్రి గారిమీద పెట్టుతున్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి:—ఒక్క ముఖ్యమంత్రిగారేమిటి? మొత్తం అందరిమీద పెట్టుతున్నాను. మీతోసహా.

శ్రీ జె. మల్లారెడ్డి:—శాసన సభ్యుడుగా నాకు కూడ బాధ్యత ఉన్నది. తప్పుకోలేను. జె. వి నరసింగరావుగారికి బాగా తెలుసు. ఫజలాలీ కమిషన్‌కు పూర్వం నేనుకూడ బద్ధ తెలంగాణా వాదినే. వారికి ఉత్తరంకూడ వ్రాశాను. భావసమైక్యత, దేశసమైక్యత, భాషా ప్రయుక్త రాష్ట్రాల అవసరం. మన సంస్కృతి తెలియదనికాదు. కాని ఆనాడు తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు ఉన్న వ్యత్యాసం ఎంత ఉన్నదో నాకు బాగా తెలుసు. ఆ విషయమున్నప్పుడు అన్ని విధాల చర్చించుకొన్న వాడినికి, సమర్థించుకొన్నవాడిని. ఆ పరిస్థితులలో తెలంగాణా ప్రాంతం కొన్నాళ్లపాటు అభివృద్ధిచెందిన తరువాత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడితే బాగుంటుందని అనుకొన్నాను. ఆ ఉత్తరం జె. వి. నరసింగరావుగారు పారేశారో ఉంచారో తెలియదు. తరువాత నాయకులందరూ కలసి రాజకీయ నిర్ణయం చేయడం జరిగింది. పండిత్ నెహ్రూగారు, పెద్దలందరూ, విశాలాంధ్ర ఏర్పాటుచేశారు సంతోషం. తెలంగాణా పరిస్థితి దృష్టిలో పెట్టుకొని దాని అభివృద్ధి సాధించాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌ను ఉన్నత స్థాయికి తీసుకురావాలనే దృష్టితో వారు విశాలాంధ్ర చేశారు. ఎవరికీ చెడు ఉద్దేశ్యం ఉన్నదని నేను భావించను. మొదటినుండి తప్పు జరిగింది. ఇవాళ బ్రహ్మానందరెడ్డిగారిని అంటే లాభంలేదు. సుప్రీమ్ కోర్టు ఉన్నది. బ్రహ్మానందరెడ్డిగారు ఏమీ చేయటంలేదు అని మనం అంటే ఏమిలాభం? సర్‌ప్లసెస్ అన్నీ దాటిపోయాయి. ఇపుడు బ్రహ్మానందరెడ్డిగారు చేయలేదు అంటే లాభంలేదు. కాన్‌స్టిట్యూషన్ ఒకవైపు విశాలాంధ్ర ఒకవైపు, తెలంగాణా ఒకవైపున్నది. ఆరోజు పెద్దలు ఏదైతే తప్పుచేశారో, దానిని సరిదిద్ది, రాజ్యాంగరీత్యా ఏ ప్రతిష్ట కలిగించియుండెనో, దానిని చేసుకోకుండా, ఇవాళ మనలను మనం సమర్థించుకొనే ప్రయత్నం చేస్తున్నాము ఆ పొరపాట్లు ఉన్నప్పటికి సేఫ్‌గార్డ్స్ ఖచ్చితంగా అమలుజరపటానికి తెలంగాణా రీజినల్ కమిటీ పేరిట ఒక సంస్థను ఏర్పాటుచేసి దానిద్వారా మీరు అభివృద్ధిచెందండి అని చెప్పినప్పటికీ—తెలంగాణాకమిటి ఎన్ని సిఫార్సులు చేసినప్పటికీ తెలంగాణా మంత్రులు పట్టించుకోనందున తెలంగాణా అభివృద్ధిఅంతా కుంటుపడింది; వెనుకబడిపోయింది. తెలంగాణా మంత్రులపై బాధ్యత చాలా ఉన్నది. ఏనాడుకూడ రీజినల్ కమిటీకి వారు బాధ్యతవహించి తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టటానికి దోహదం చేయలేదని నేను మనవిచేస్తున్నాను. వారు కేబినెట్

మంత్రులంటే — వారిపై ఎంతబాధ్యత ఉన్నదో తెలుసుకోవాలి. ఇవాళ ముఖ్యమంత్రిగారు, జనసంబంధశాఖ మంత్రిగారు అసలు ఇక్కడ అభివృద్ధిజరగ లేదా అని అంటె — కాస్తోకూస్తో తెలంగాణాలో అభివృద్ధి జరిగింది; ఏమీ అభివృద్ధిజరగ లేదు; తెలంగాణా వట్టిగా నేపోయింది అని నేను అనను. కాని అభివృద్ధిఅంతా జరిగిందా ? లేక జరగబోతోందా ? అనేపరిస్థితిలో ఇప్పుడు తెలంగాణా ఉంది. తెలంగాణా స్కీములు ఇపుడిపుడే వేసి మేము ఎన్నో గ్రామాలకు ఎలక్ట్రిసిటి ఇచ్చామని అంటున్నారు. స్కూల్సు ఎక్కువపెట్టి విద్యాసౌకర్యాలు కలుగ జేశామంటున్నారు. విద్యా సౌకర్యాలు కలిగించిన బిల్డింగ్స్‌ను మీరువచ్చి తెలంగాణాలో చూడండి. అక్కడ ఉన్నవి పూరిగుడిసెలు నీడసరిగాలేవు. నీడ లేని చోట్ల, చెట్లులేనిచోట్ల హైస్కూల్సు ఉన్నవి. దానికి ప్రభుత్వం "మీరు కంట్రిబ్యూషన్ ఇచ్చికట్టుకోండి" అంటారు. రీజనల్ కమిటీ ఫండ్స్ మాకుఇవ్వండిఅంటే — విడుదలచేస్తాను, అని చెబుతూనే యీసారిలేవు కాబట్టి ఇవ్వము అంటున్నారు, ఈ కాలంలో ఎన్నిస్కూల్సు అభివృద్ధి అయినవి. పిల్లవాళ్లకు ఎంతనీడ వసతికలుగజేశాము అన్నది తెలుసుకోవాలి. ఇక్కడ నిరుద్యోగంవల్ల ఆందోళన జరుగుతున్నదని అంటున్నారు. ఆందోళన సక్రమ మైనదా, కాదా, అన్నదానినిగురించి నేను చెప్పటంలేదు. ఆందోళనను నేను సమర్థించటంలేదు. కాని ఆందోళనకు కారణాలు కొన్నిఉన్నవి. నిరుద్యోగం ఒక కారణం. తెలంగాణాలో సిటివసరులు ఎప్పటికప్పుడు అభివృద్ధి కాకపోవటం అన్నీ తటస్థవైఖరిలో ఉండిపోవటం ఒక కారణం. రోడ్స్ పూర్తికాకపోవటం మరొకకారణం. సర్వీసెస్‌లో ఇంటిగ్రేటెడ్ లిస్టు ఒకటి తయారై రూపొందించ బడినప్పటికీ దానిని అమలు జరగకపోవటం మరొక కారణం. ఇంకొకకారణం ఆంధ్ర ఆఫీసర్స్ అందరు తెలంగాణామీద బద్ధశత్రువులై ఎంతో అన్యాయం చేస్తున్నారని కొందరు అంటున్నారు. అదినేను అనటంలేదు. బయటఅనుకొనే విషయం తమకు చెబుతున్నాను. వాటిని సరిదిద్దటానికి మనం ఆలోచించాలి. అందుకు ప్రయత్నం చేయాలి. ఒకరిని ఒకరు అనుకొంటే లాభంలేదు. భావ సమైక్యత కావాలంటే, ఇవాళ విశాలాంధ్రకు బాగా ఔన్నత్యం, పెద్ద పేరు రావాలని అనుకొంటే తెలంగాణా డెవలప్‌మెంటుకు, రాయలసీమ డెవలప్ మెంటుకు, సర్కారు జిల్లాలలో ఉన్నటువంటి అప్‌లాండ్ డెవలప్‌మెంట్‌కు ప్రత్యేకమైన ప్రతిపాదనలు చేయండి. అందుకు ఆలోచన చేయండి. ఏ ప్రాజెక్టు తీసుకొన్నా, పైసలు లోపమనిచెప్పి — ఒక ప్రాజెక్టు ఐదారు పండ్లకుకూడ పూర్తి కానటువంటి వివరాలు మన బడ్జెట్‌లో చూస్తే తెలుస్తుంది. ఒకసారి మనం విశాలాంధ్రలో అభివృద్ధిచెందుతాము. మనరాష్ట్రానికి ఔన్నత్యం కలుగజేస్తాము; మనరాష్ట్రానికి ప్రభుత్వం ద్వారా పటిష్టము కలుగజేస్తామని అనుకొన్నప్పుడు — ఒక నిర్ణయానికి వచ్చినప్పుడు — తప్పులు ఎక్కడ ఉన్నవో వాటిని సరిదిద్దండి. ఇక మాటలతో సరిపోదు, మాటలు మాట్లాడితే అవతల ఆందోళన పెరుగుతున్నది. ఆందోళన తప్పుగా కూడ పోవచ్చును. అది వేరే విషయము. నేను భావిస్తేది యీ 12 ఏండ్లలోపల తెలంగాణాకు ఏ అభివృద్ధి అయితే సాధించాలవేది, మనం ఫజలాలీ కమీషన్‌కు పూర్వం ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయిన తర్వాత జరగాల్సి

కలలు కాంచినామో ఆ అభివృద్ధి మాత్రం జరగలేదు. జరిగే ప్రయత్నం కొరకు, మంత్రులు, మంత్రాంగం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని అని మనవి చేస్తున్నాను. దానికి రెండు కారణాలు ఉన్నవి. ఒకటి— సర్ప్లస్ ఏనాటి కానాడు ఖర్చు పెడితే ఇవాళ తప్పనిసరిగా మనకు అభివృద్ధి కనబడేది. సర్ప్లసెస్ గురించి ఉన్నది ఆనాడే అమలు జరిపితే యీ నాడు బ్రహ్మానందరెడ్డిగారు ఎదుర్కొంటున్న చిక్కులు—అపుడు కూడ యీ హైకోర్టు, సుప్రీమ్‌కోర్టు ఉండెవి, యీ ఇబ్బందులు కలిగేవి. కొన్ని రీజనల్ కమిటీ పొరపాట్లు వల్ల కూడ జరిగింది. రీజనల్‌కమిటీ చైర్‌మన్ ద్వారా కూడ కొన్ని పొరపాట్లు జరిగినవి. ఇక్కడ క్వాలిఫైడ్‌హేండ్స్ లేకపోవటంవల కొన్ని పొరపాట్లు జరిగినవి. అయితే వాటిని నేను పొరపాట్లు అనను. ఆ పొరపాట్లువల్ల ఇవాళ ఆంధ్ర పర్సనల్‌కు ఏదైనా అన్యాయం జరుగుతున్నదేమోగాని ఆ పొరపాట్లు అన్నీ ప్రభుత్వం చేసిన పొరపాట్లు. ఆ రోజున గ్రాడ్యుయేట్స్ అందరిని క్వాలిఫైడ్ వి.ఇ.డి.లుగా చేస్తే ఇవాళ అనవసరంగా ఆంధ్ర ప్రాంతం నుండి ఇక్కడ హైస్కూల్సుకు వారు వచ్చేవారు కాదు. ఇక్కడ ప్రజలకు, చదువుకొన్నవారికి నిరుద్యోగం ఉండేది కాదు. అది చేయాలి. కాని యీనాటికీ కూడ ప్రస్తారనే నమ్మకం లేదు. ఇంటిగ్రేషన్ కావాలి, భావసమైక్యత కావాలి, ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి తొందరగా కావాలంటే, యీ సంవత్సరమే కొన్ని పథకాలు చేయాలి; కొన్ని ఆలోచనలు చేయాలి. నిరుద్యోగ సమస్యను ముఖ్యంగా పారద్రోలాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మొట్టమొదట—నాకు యీ అవకాశం ఇచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు. ఇది ఏదో—తెలంగాణా అంతా కొండరి హక్కు క్రింద, ఆంధ్ర అంత వారి తాతతాతల నుండి వచ్చిన హక్కు క్రింద, భారతదేశమంతా పరాయి వాళ్ల క్రింద, యీ గుమాస్తాలు అంతా మన చుట్టాల క్రింద లెక్క చేసుకోవటం నిజంగా ప్రజా ఉద్యమాల దురదృష్టమని చెప్పక తప్పదు. ఈ నాడు ఇట్లాంటి పరిణామాలు రావటానికి కారకులు—నన్ను అడిగితే—కమ్యూనిస్టు పార్టీ అని అంటాను. ఎందుకంటె లెఫ్ట్ ఫోర్సెస్‌కు నాయకత్వం వహించి ఇక్కడ ఉన్నటువంటి ఫ్యూడల్ ఘనీభవించిన శక్తులు, వాళ్లను ఆనాటి కావలి కాసినటువంటి మనుష్యులను అందరిని పోడగొట్టేసి—అక్కడ నుండి విశాలాంధ్రను కలుపుకోటానికి ప్రయత్నించినటువంటి మహా ఉద్యమ ప్రభావంతో వారు పోట్లాడుకోవటంతోటి మట్టిపాలై—మేమంతా ఏకంపూర్తిగా కోల్పోవలసివచ్చింది. అనుగుణంగా ఏడుస్తున్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి :—పోట్లాడుకోవటంవల్ల కాదుగాని, ఆ ఉద్యమాన్ని విర్మించినవారం ఆ ఉద్యమాన్ని మరచిపోయాం కాబట్టి యీ దుస్థితి ఏర్పడింది [illegible] అనుకొంటూము.

శ్రీ సి. వి. కె. రావు :—ఇక్కడ ఉన్న ధనికవర్గాన్ని, ఆంధ్రలో ఉన్న [illegible] వర్గాన్ని తరిమివేయలేదు కాబట్టి యీ పరిస్థితి ఏర్పడింది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—గోపాలకృష్ణయ్యగారు చెప్పింది, నాగిరెడ్డి గారి అమెండ్‌మెంటుతో మనం ఒప్పుకొంటాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఏమి జరిగిందంటే—కాంగ్రెస్‌లో ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న భూస్వాములంతా చేరారు. తెలంగాణాలో ఉన్న భూస్వాములంతా కావలించుకొన్నారు. అంతకు ముందు ఇక్కడ నామమాత్రపు తయారుచేసినటువంటి యాక్టును ఇద్దరు కలిసి అవుపోసన పట్టారు. అందువల్ల యీ జనం అంతా దారిపట్టి ప్రభుత్వం ఎక్కడ ఉన్నదిరా—అని—ఎవడు పైరవీ చేస్తే డబ్బు ఇస్తాడురా—అని బయలుదేరబోయేటప్పటికి, అక్కడ పైరవీదారులు వచ్చేటప్పటికి, వీరి వారి పైరవీలో భాగాలు పంచుకోటానికి కాంగ్రెస్‌లో వచ్చిన తగాదాల ఫలితంగా ఇది వచ్చింది. లేకపోతే యీ దుస్థితి వచ్చేది కాదు. ఏ పార్టీ దీని వెంటలేదు. బాగానే ఉంది. ఎవడి భార్య పేరు వాడికి తెలుసు. కాని చెప్పటానికి సిగ్గు. అట్లాగే పార్టీ తరఫున లేకుగాని ఎవరికి చేతనైంది వారు "యథాశక్తి హిరణ్యం తుభ్యమం సంప్రదేనమహో" అన్నట్లు చేశారు. అగ్గిపుల్ల ఎంత గీయాలో అంతా గీశారు. ఇందులో ప్రెస్ వారుకూడ మనకు కావలసినంత సహాయం చేశారు. జర్మనీదేశంలో భవనం తగులపెట్టామనే పేరుతోటి హిట్లర్ తీసుకువచ్చిన కాగితం ఎట్లా వచ్చిందో—రాఘవరావు అనే స్టూడెంట్ పేరుతో కాగితం తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్‌ను తగులబెట్టిన ఖ్యాతి పత్రికలకు మాత్రం శాశ్వతంగా ఉంటుందని నేను చెబుతున్నాను. ఆ మనిషి ఇంతవరకు ఎక్కడాలేడు, ఆంధ్ర యూనివర్శిటీ స్టూడెంట్స్ అంతా చెప్పారు, అప్పటికే క్రైపు ఎక్కిపోయింది. అతడు స్ట్రయిక్ స్ట్రయిక్ అని క్రైపు ఎక్కించేటప్పటికి 24 వ తేదీకి అందరూ తయారైనారు. వాడు ఏడీ అంటే ఇక వాడు అక్కరలేదు. ఈ క్రైపు ఫలితంగా అక్కడ స్ట్రయిక్ తీసుకువస్తే "మేము ఇంత చేతకానివాళ్ళమా" అని ఇక్కడివిద్యార్థులు ప్రారంభించారు. ఇంతకన్నా తక్కువవాళ్ళు ఎవరు? ఈ అవకాశం దొరకనే దొరికిందిఅని అధికారం దొరకనివారు ఇపుడు ఆస్థి అయినా దొరుకుతుందేమో పదండి అని వారివెంట బయలుదేరారు. ఎవరిపని వారు చేసుకొన్నారు, ముఖ్యమంత్రిగారు తమపని చేసుకొంటే—కాంగ్రెస్‌లో పోట్లాడుకొనేవారు, మంత్రివర్గంలోకి రాక బాధపడుతున్నవారు—వారి పని వారు చేస్తే, వీరంతా నెట్టిపారేస్తే ఊళ్ళో పెత్తనం లేకపోతే, ఏదోఒకటి నెత్తిన వేసుకోకపోతే ఎట్లా అనుకొనేవారు నెత్తిన వేసుకొంటే, అక్కడ ఉన్నటువంటి జనం అంతా ఆందోళన మొదలుపెడితే—అందరూ చేసింది ఏమిటంటే—అరయుగ నీ చేతను, నా చేతను, వరమడిగిన కుంతిచేత, వాసవిచేతన్ అరయంగ కర్ణుడు వీర్లై అర్జురి చేతన్—అన్నట్లు విశాలాంధ్ర విషాదాంధ్ర అయికూర్చుంది. మనం ఎందుకు బ్రతికిఉన్నామో తెలియటంలేదు. స్వరాజ్యం వస్తుందనిచెప్పి—గాంధీగారు ఇదితే మహాదానంవస్తే, ఎన్నిసార్లు జైలుకు వెళ్ళినా ఫర్వా లేదని చెప్పి, జైళ్ళకు వెళ్ళతప్పాము. ఏదో ఒక రూపంలో స్వరాజ్యం వచ్చిందికదా అని సంతోషించాము. అప్పటికి విశాలాంధ్ర అయి ఏదో ఒకరూపంలో స్వరాజ్యం వచ్చినదిగదా అని సంతోషించాము

ఆ తరువాత ఆంధ్రరాష్ట్రం అనేటప్పటికి ఎందుకో ఒగలు ఉప్పొంగిపోయి, అవివేకమో, అజ్ఞానమో, తెలివితక్కువో వచ్చినది. పొట్టి శ్రీరాములుగారు చచ్చిపోయి ఆంధ్రరాష్ట్రం వచ్చినదిగదా అనుకున్నాము. విశాలాంధ్ర వచ్చినదిగదా అనుకొన్నాము. 2 సంవత్సరాల తరువాత బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వంక్రింద బ్రహ్మానందం అనుభవించడానికి బగులు విషాదాంధ్ర అనుభవించాల్సిన దురవస్థ వచ్చినదని ఏడుస్తూ, 6 నెలల క్రిందట ఎందుకు చచ్చిపోలేదా అని బాధ పడుతున్నామని చెప్తున్నాను. అయితే మనకు మిగిలింది ఏమి? రోజూ లంచాలు కాజేస్తున్న అధికారులు మనకు నాయకులు వాళ్ళ ఉద్యోగాలు ఏమైపోయినవో అని మనం ఏడుస్తున్నాము. వాళ్ళు మనలను ఉపయోగపరచుకొని చస్తున్నారు. దారి ఎక్కడా అగుపడడం లేదు అమాయకులు దిక్కులేక కడుపు కట్టుకొని వచ్చినవాడు ఎవడైతే ఉన్నాడో, వాడు అక్కడెక్కడో ఉద్యోగం చేస్తూఉంటే వీడిని వెళ్ళగొడతావా లేదా అని తన్నిపారేస్తుంటే వాడికి safety లేదు. హాయిగా నేను యిక్కడ 20 రూపాయలు యిస్తూఉంటే కారులలో తిరిగి భోజనంచేసి హాయిగా ఉన్నది కానేపు మాట్లాడడానికి హుషారుగా ఉన్నదని నేను ఆనందం అనుభవిస్తున్నాను. పిల్లలతో వాళ్లు ఎందుకు బ్రతికి ఉన్నామా అని ఏడుస్తూ ఉన్నారు. గ్రామసీమలలో ఉన్న teachers సంగతి ఎవరు ఆలోచించాలి? ఏమైపోయేటట్లు ఈ దేశం? ఎందుకోసం యిట్లా వచ్చినది? మనకు భవిష్యత్ ఏమైనా ఉన్నదా? ఎందుకు వచ్చినది ఈ ఫలితం? మనం తీసుకువచ్చిన ప్రాజెక్టుల డబ్బు ఎక్కడ ఉన్నది? వీరు యింతవరకు లెక్కవేస్తే ఫలితం అనుభవించింది ఆంధ్రప్రదేశ్ అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రరాష్ట్రం అంటున్నారు ఆంధ్రరాష్ట్రంలో 4 జిల్లాలు అంటున్నారు 4 జిల్లాలలో కాటన్ దొరగారి దయవల్ల ప్రాజెక్టు తయారై 15, 20 లక్షల ఎకరాల భూమిలో వాళ్ళు తెలివితక్కువగా పంట పండించుకొని బైలుదేరారు వాళ్ళు. ఇందులో తలతిరుగువాళ్లు లేకపోలేదు మేము ప్రపంచాన్నంతా ఉద్ధరించామని అహంకారంగా ఉన్నవాళ్ళు లేకపోలేదు. వచ్చిన అవస్థఅంతా అహంకారం గలవాళ్లు పైన కూర్చున్నారు అడుగుకు వచ్చినవాడు క్రింద కూర్చున్నాడు. ఆ బాధ అంతా వీడు పడుతున్నాడు. ఏడుస్తున్నాడు. ఆంధ్రరాష్ట్రం రావలసినప్పుడు విశాలాంధ్ర రావాలి అన్నారు. పెద్దలంతా సంజీవరెడ్డిగారి దగ్గరి నుంచి కల్లూరి చంద్రమౌళిగారి వరకు ఆంధ్రరాష్ట్రం ఏమిటి విశాలాంధ్ర రావాలి అన్నారు. బాగానే ఉన్నది. పెద్దమాటలే చెప్పారు. చివరికి వచ్చినది. వచ్చిన తరువాత ప్రకాశంగారు నాయకత్వం కోసం నిలబడ్డారు. వారు ముఖ్యమంత్రి అయినారు. సంజీవరెడ్డిగారు నడిపారు. అక్కడికి ఆగండోయి అని అన్నారు. అప్పటికి సగం సంతృప్తి అయినట్లు అవుతుంది. ప్రకాశంగారి మంత్రివర్గంగాని, సంజీవరెడ్డిగారి మంత్రివర్గంకాదు. విశాలాంధ్ర రావాలని ప్రయత్నించాము. క్రింద ఉన్నటువంటి జనం ఉబలాటపడుతున్నది, రైతాంగం అక్కడ ఉన్నటువంటి tenancy bill అధ్వాన్నంగా ఉన్నది. వీళ్ళ tenancy bill వస్తే లాభం వస్తుందని ఎదురుచూసాడు. ఇతను, అతను కూడ వచ్చేటట్లయితే

అక్కడ ఏదో అభివృద్ధి అయింది అంటున్నారు. ఇద్దరం కలిసి దేశంలో వ్యవసాయక పారిశ్రామికాభివృద్ధి చేస్తామని ఆశపడ్డారు. ఇద్దరం కావలించుకుందాము రా అంటే— నువ్వు ఇందుకా కావలించుకోనేది. చల్లపల్లి రాజాగారు, యిక్కడ ఉన్న వనపర్తి జమీందారుగారు కావలించుకుంటున్నారు. నోరు మూసుకోరా అని మాకు అందరికీ తెలుసు. అంతకుముందు యిక్కడ ఉన్న కోటీశ్వరులంతా నైజామ్‌కు జో నుకుమ్‌గా ఉండి రైతాంగానికి 5 రూపాయలు ధర వస్తూ ఉంటే అదికాకుండా మ్రింగుతూ వ్యాపారం చేస్తూ ఉన్న పెద్దలు అంతా, cooperative societies అని నామకంగా పెట్టి కాస్త అయినా బేరం వచ్చింది 20,30 రూపాయలు. కరీంనగర్ జిల్లాలలో ఉన్న మొక్కజొన్నలకు 80 రూపాయలు ధర వచ్చినది అంటే పైన కూర్చుని మన వ్యాపారం అంతా పోయింది కనుక ఏమిచేస్తే బాగా ఉంటుంది, ఎవరైనా అల్లరిచేయండిరా బాబు మీకు కావలసిన డబ్బు నేను యిస్తాను అని అంటున్నారు. ఇవతల ప్రజా ఉద్యమంలో చూస్తే కమ్యూనిస్టు పార్టీ 3 భాగాలు కాంగ్రెసులో 76 భాగాలు. ఊరు పేరులేని మాబోటివారమంతా ఎవరికీ లేము. నాకు ఒకమాట జ్ఞాపకం వస్తున్నదిక్కడ డా॥ బి. సుబ్రహ్మణ్యంగారు అని 1930 వ సంవత్సరంలో రాజమండ్రి యిన్నీసుపేట బజారులో 6 ఫర్లాంగుల పేట, ముస్తఫలీఖాన్ 28 మంది కాన్‌స్టేబిల్స్ చేత తన్నించి తన్నించి తలకాయ పగులగొడుతూ ఉంటె అప్పుడు case వచ్చినది. ఆ కేసులో బాలకృష్ణయ్యర్ అన్నాడు ఏమండి ముస్తఫలీఖాన్ గారు మీరు యిన్ని కేసులు పెట్టారు, బాగానే ఉన్నది. ఈ కేసులలో మొత్తం prosecution తరఫు సాక్ష్యం అంతా కలిసి ఏ ఒక్క point మీద అయినా యిద్దరు collaborate చేసే సాక్ష్యం నాకు యిస్తారా, చెప్పండి. I am going to give him the maximum punishment అన్నాడు. ఎవరు ఉన్నారు అక్కడ. ఇద్దరు అంగీకరించే ఒక్కపాయింట్ లేదు. భారతదేశంలో అంతవరకు వచ్చామన్నమాట. మన ప్రజా ఉద్యమాలు ఎంతవరకు పోయినాయి అంటే— ఎవరికివాడు self centred. ఇల్లు తగలబడుతూఉంటే ఏమి జరుగుతుందా అని చూస్తున్నాము తప్పితే— ఈ ఆంధ్రప్రదేశ్ అంతా తగలబడిపోయిన తరువాత మనం ఏమి అయిపోతాము అని ఆలోచించుకొనే టైము ఉండదు. మేము ఎవరము కూడ తెలంగాణా ఒడంబడికలను సంతకం చేసిన వాళ్ళం కాము. విశాలాంధ్ర వస్తే సంతోషిద్దాము అనుకున్నాము. కాంగ్రెసు మంత్రులు ముగ్గురు, అటు పి. సి. సి. ప్రెసిడెంటు, సెక్రటరీ, యిటు పి. సి. సి. ప్రెసిడెంటు అప్పుడు ఉన్నటువంటి మంత్రులు యిక్కడ అక్కడ కలిశారు. agreement చేసుకొన్నారు. అమలు జరపాల్సింది ఎవరు? మేమా? వారు అమలు జరపాలి. అధికారం ఎవరిది? కాంగ్రెసుది. ఏమి చేసినా ఊరుకున్నాము. పైగా యిప్పుడు తెలంగాణా మిత్రులు నన్ను అంటున్నారు. గోపాలకృష్ణయ్యకుకూడ జవాబుదారీ ఉన్నదని అయ్యా, నా జవాబుదారీ ఎంతవరకు వచ్చిందో చెబుతాను. పోచంపాడు ప్రాజెక్టు వస్తే బాగా ఉంటుందని అనంతపురం రీజనల్ కమిటీ తరఫున మీరు deputation వెడితే న్యాయం కాదంటి, అది రీజనల్ సమస్య కాదు, ఆంధ్రప్రదేశ్ మొత్తానికి అయినటువంటి

సమస్య అని ఒక కమిటీ వేసి వెడితే మీరు వెళ్ళడం అనవసరం అని అన్నారు. కాని కమిటీ వేశారు గనుక మేము వెళ్ళాము. దానిలో 12 మంది members ఉన్నారు. కాని నేను, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, నిజామాబాద్ నుంచి వచ్చిన రంగారెడ్డిగారు ముగ్గురమే అక్కడికి వెళ్ళాము. త్రివేది దగ్గర కూర్చున్నాము, 2½ గంటలసేపు మాట్లాడాము. త్రివేది నన్ను బాగా ఎఱుగును. నీవు నాగార్జునసాగర్ తరఫున పనిచేస్తున్నావుగదా అన్నారు. నాకు నాగార్జునసాగర్ ఒక కన్ను, పోచంపాడు ప్రాజెక్టు ఒక కన్ను. దానికోసం ఆందోళన చేసిన మాట నిజమే. ఇవ్వాళ దీనికోసం రీజినల్ కమిటీ వచ్చినది అన్నాడు. రీజినల్ కమిటీ సమస్యేగాని మాకుకూడ సమాన సమస్య, అది మరచిపోవద్దు. ఇది State ప్రాజెక్టే గాని రీజినల్ ప్రాజెక్టుగా తీసుకోవడంలేదు. మీరు డబ్బు యిస్తారా లేదా అని పోట్లాడి వచ్చాము. మేము రాగానే అక్కడికి మీరు ఎందుకు పోయారన్నారు? Reserves ఉన్నాయి. ఇక్కడ అసెంబ్లీలో 4, 5 సార్లు ఆ reserves సంగతి ఏమిటో చెప్పండి అని అడిగాను. హాకిల్ చేసి reserves నువ్వు అడుగుతున్నావా యిప్పుడు అన్నారు. సరే మీది గంబోలు అని నోరు మూసుకొని ఊరుకున్నాము. ఉద్యోగాల విషయం వచ్చినది. ఉద్యోగాల విషయం నన్ను వచ్చి అడిగారు ప్రతివాళ్ళు. మీరు అక్కడికి వెళ్ళడానికి హక్కు లేదు. మీరు వెడితే గవర్నమెంటు త్రాళ్ళు బిగించింది, మరచిపోవద్దు. పంచాయితీలో ఉద్యోగం యివ్వాలనేటట్లయితే employment exchange నుంచి ఉద్యోగం తెచ్చుకున్నావా లేదా అంటాడు. పొరపాటున appoint చేస్తే, యిది ఆడిటర్ కనుక్కొనేటప్పటికి employment exchange నుంచి రాలేదు కనుక తీసిపారేయమంటే మళ్ళీ వాళ్ళ కాళ్ళు పట్టుకొని 100, 200 రూపాయలు employment exchange కి యిచ్చి మళ్ళీ తీసుకోండి అనేటప్పటికి age bar అయింది, ఇంటికి వెళ్ళు అన్నాడు. అది అయిపోయిన తరువాత పంచాయితీ సమితిలో ఉద్యోగాలు తీసుకువచ్చారు. పంచాయితీ సమితిలో ఉద్యోగులకు క్రొత్త rules తయారు చేశారు. జిల్లా పరిషత్ కమిటీ ఒప్పుకుంటేనేగాని వీలులేదు అని. 6 సంవత్సరాలు, 7 సంవత్సరాలు ఉద్యోగం చేశాడు. ఆ తరువాత జిల్లా పరిషత్ వారికి జ్ఞాపకం వచ్చింది. వాళ్ళ మనుష్యులు నందరిని, ఉద్యోగం లేని వారందరినీ తీసుకువచ్చి కూర్చోపెట్టారు. ఏమి అని అంటే నీ time అయిపోయింది కనుక నీవు పనికిరావు అంటారు. నేను 8 సంవత్సరాలు ఉన్నాను. మీరు ఉద్యోగం యిచ్చిన దురదృష్టవశాత్తు ఎవరో పిల్లను పెండ్లి చేశార. మేము యిద్దరం పెళ్ళి చేసుకొన్న దురదృష్టం నలుగురు పిల్లలు పుట్టారు. వాళ్ళు మేము ఏడుస్తూ ఉన్నావు ఏమి చేయమంటారు అని వాళ్ళు అంటారు. వాళ్ళు వెళ్ళిపోవడం అనే సమస్య కాదు. వాళ్ళు వెళ్ళిపోయినప్పుడు human problem అని ఒకవైపు అంటూ ఉండిరి. వాళ్ళు వెళ్ళిపోయినా ఫరవాలేదు అంటూ ఉండిరి. ఈ గవర్నమెంటు ప్రతి సంవత్సరం 4 వేలు 8 వేల మందిని retrench చేసి పారేస్తే ఊరు పేరు లేకుండా [illegible] వచ్చినట్లు వచ్చాడు. కాని యివ్వాళ ఎందుకు జ్ఞాపకం వచ్చినది. [illegible] ఆలోచిస్తాము అంటారు. కలరాలో వచ్చినవాళ్ళు

తప్పితే ఊళ్ళో ఎంత మంది చచ్చారో నాకు తెలియదన్నట్లు. కలరా వచ్చినప్పుడు మా ఊళ్ళో 50 మంది చచ్చారు; అంతకు ముందు 30 మంది చావలా రోజూ ఎవడికి పట్టింది. ఎప్పుడైతే లెక్కలు తీసుకువచ్చారో ఆ లెక్కలన్నీ చూపించి human problem క్రింద యిద్దామా లేదా? గవర్నమెంటు fail అయింది. వాళ్ళలో వాళ్ళకు పొరపొచ్చాలు వచ్చినాయి. తగాదాలు వచ్చినాయి. ఎవరికి వాళ్ళకు ఉద్యమం బాగా ఉన్నదని పలుమారు చెప్పుకోవలసి వచ్చినది. నాయకత్వం పడిపోయిన మేమంతా ఏ ఉద్యమం తెస్తే బాగా ఉంటుందని ఆలోచిస్తున్నాము. మాకేమి దొరకలేదు. మంత్రివర్గం నిమ్మకు నీరెత్తి హాయిగా కూర్చున్నది. ఎవరు ఎట్లాపోతే ఏమి? వారి యిళ్ళు వారి వ్యవహారం బాగా ఉంటే చాలు. వీరి వెనక ఎంత బలం ఉన్నదనేది తెలియ లేదు. మా వెంట ఉన్నది మాకు తెలియడం లేదు. వారివెంట ఉన్నది వారికి తెలియదు. అందువల్ల ఉద్యోగాలు అన్నీ బాగానే ఉన్నాయి. జనం అంతా బాగానే ఉన్నారు. Planning fail అవుతున్నది. 14 సంవత్సరాలు planning నడిపాము. 4 వ plan అన్నాము. గాలికి అవుపడడం లేదు. డబ్బు అంతా అయిపోయింది. Economy ఉన్నన్నాళ్లు ఉద్యోగాలు లేవు. తెలంగాణాలో ఆ రోజులలో schools లేవు. 5 సంవత్సరాలు మీరు అమలు జరుపుతాము అన్నారు. అసలు జరుపుతామని scrupulous గా 5 సంవత్సరాలు వాళ్లకే ఉద్యోగం ఇచ్చినట్లయితే ఆ తరువాత schools అవి వచ్చేవి, పిల్లలు వచ్చేవారు. మహాసముద్రంలో అందరు కలిశారు. అందరు కలిసి emotion, emotion అంటాము, emotion ఎక్కడ ఉన్నది! అక్కడ prohibition ఉన్నది. ఇక్కడ prohibition లేదు. ఇక్కడ పన్ను వేస్తే ఎక్కువ. అక్కడ తక్కువ. త్రాగడానికి వీలు ఉంటే తెలంగాణ, త్రాగడానికి వీలు లేకపోతే ఆంధ్రదేశం. రహస్యంగా కావాలంటే మా వాళ్లకు ఎన్నో షాపులు ఉన్నాయి. ఎక్కడ బడితే అక్కడ అమ్ముకుంటున్నారు. ఏమి అంటే ఆంధ్రప్రదేశ్ అన్నారు, విశాలాంధ్ర అన్నారు. విశాలాంధ్రకు కారణమైన భాష ఎక్కడ ఉన్నది. ఇక్కడ Urdu పోతుందని వీళ్ళు అనుకుంటూ ఉంటారు. అక్కడ ఇంగ్లీషు పోతుందని వాళ్ళు అనుకుంటూ ఉంటారు. తెలుగు ఎక్కడ వచ్చిందో అర్థం కాలేదు, తెలుగు భాష నాది, నా దేశం అనే స్థితి create చేశామా? Postpone చేస్తూ వచ్చాము. Integration కంటె disintegration అవుపడుతున్నది. Economy చూద్దామా ఆర్థిక విధానం చూద్దామా, విజ్ఞాన సంపద చూద్దామా, సమాన స్థాయిలో మనుష్యులను చూద్దామా? సరి, ఎక్కడ ఉన్నారని మొత్తుకుంటే ఉండనీయండి పరవాలేదు, కొందరు ఏమి వచ్చినది అంటూవుంటారు. Integration ఎక్కడ వచ్చినది అంటే పైన అంతస్థులలో ఉన్నటువంటి భాగస్వాములు ముగ్గురు దేశాన్ని పంచుకోడానికి ఎట్లా వీలు ఉంటుందనే దానిలో వాళ్ళకు integration వచ్చినది. క్రింద కూలిజనం ఉన్నారు. పోలీసురాజ్యం విచ్ఛలవిడి అయిపోతున్నది.

ఎవడికి చెప్పుకుంటావు? Integration ఎక్కడ వచ్చినది? లంచగొండితనంలో పూర్తిగా integration వచ్చినది. పోలీసువాళ్లు తంతున్నారు. Law and order fail అయిపోయింది. Law and order fail అయింది. మనుషులను చూస్తే గౌరవం లేదు. మంత్రివర్గాన్ని చూస్తే గౌరవం లేదు. దేశభక్తి లేదు, దేశ భాషపై గౌరవం లేదు. ఏమీలేని అయోమయ పరిస్థితిలో—వాళ్ళను సినిమాలకు పంపించి, ఆ స్టంటు పిక్చర్సు చూడండి. ఆ సెక్సు పిక్చర్సు చూడండిరా అనడం జరిగింది. పొలిటికల్ ఎడ్యుకేషన్ లేదు; మోరల్ ఎడ్యుకేషన్ లేదు గాంధీగారి పేరు లేదు. సినిమాల్లో—రాళ్లు వేయడం, తన్నుకోవడం, తుపాకీలు కాల్చడం. దారిని పోతున్న ఆడవాళ్ళను లాగడం చూసి. యింక చెయ్యడానికి ఏ పనీలేక ఆవేశములు ఆ కుర్రవాడు బయట చేస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులను క్రియేట్ చేశాము. జనవరి 19 వ తారీఖున జరిగిన పరిస్థితి మీకు తెలుసు. ఊళ్ళల్లో అందరికీ ఆవేశం వచ్చింది. ఈ పరిస్థితులలో అక్కడ ఒంటరిగా ఎవరూ ఉండడానికి వీలులేదు. ఈ రెండు problems ఉన్నాయి అక్కడ. Human problem క్రింద వీరందరికీ employment చూపిస్తారా, లేక చెట్టుకింద చచ్చిపోయినట్టుగా వదిలెయ్యమంటారా? గవర్నమెంటు ఎన్నిసార్లు రిట్రెంచ్‌మెంటు జరిపింది? మహాసముద్రం లో కెంత అన్నట్లుగా ఉన్నది. 19 వ తేదీన చేసినదేమీ పొరపాటు కాదు. Employment పోతున్న వారికి, పోకుండా గ్యారంటీ చేసి, సర్వీస్ బ్రేక్ కాకుండా వారికి సూపర్ న్యూమరరీ పోస్టులు క్రియేట్ చేయమని—అయితే ఆ సమయంలో జరిగినదేమిటి? ఆ మహానుభావుడెవరో తెలియదుగాని—జర్మనీలో వారే ఇళ్ళు తగలబెట్టుకుని రష్యాపై ఎట్లా విసిరిపారేశారో అదేవిధముగా యీ రాఘవరావనే మహానుభావుడు పత్రికా ప్రకటనద్వారా పక్కమార్గాన్ని పట్టించాడు. 'వదండి, కాపిటల్ విశాఖకో, కర్నూలుకో, గుంటూరుకో తీసుకు పొండి' అని, students ను strike చెయ్యమని. ఇక్కడ students ను ఎట్లా అయితే రెచ్చగొట్టడం జరిగిందో అట్లాగే అక్కడి students కూడా రెచ్చిపోయి వారు. చెబుదామంటే—పిచ్చి పోయింది అందరికీ. ఎవరికి చెప్పినా వినేట్లుగా లేరు. మేము పిచ్చివారం అయినాం. దురదృష్టవశాత్తూ దేశానికి పిచ్చి పట్టిందని అనుకున్నాం. మధ్యలో 'సందాయి సంతాయి' అన్నట్లుగా రాజకీయ నాయకులు చేసిందేమిటి? ఎవరూ వద్దనలేదు; condemn చేసినవారు లేరు. ఇంత ప్రయత్నం చేసి, పరిస్థితుల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని మేము 19 వ తారీఖున సంతకం చేస్తే—మాతోపాటు సంతకం చేసిన తెలంగాణా సోదర మిత్రులు అంటున్నారే! [illegible] కూడా యిది పొరపాటు అవలేదే అని దిగులు కలిగింది. [illegible] కాపుగారు అనవచ్చు—ముఖ్యమంత్రిగారు సోడా త్రాగో, కాఫీ త్రాగో [illegible] 'మేము' [illegible] చేశాము అనవచ్చు—

శ్రీ సి. వి. కె. రావు :—నేను నేది ఏమిటంటే—మంచి ఉద్దేశంతో నే—

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీరు అన్నారులెండి. నేను yield కావడంలేదు—మాకుకూడా స్థయిర్యం ఉన్నది, మేమూ ప్రజలతో వున్నాము. మా వెంటా జనం వున్నారు. మా నీతి, జాతీ ఏమిటో ప్రజలకు తెలుసు. మీకొక్కరికే మొనాపొలీ కాదని జ్ఞాపకం ఉంచుకోండని మనవిజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—తిరిగి రేపు ఉదయం 8-30 గంటలకు సమావేశమవుదాం.

The House then adjourned till Half-Past Eight of the clock on Sunday, the 9th March, 1969.